



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అమరావతి fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-9-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 215, పేజీలు : 12 వెల : 8.00


విపక్ష ఐక్యతకోసం నితీశ్ యత్నాలు 9లో

జమ్ములో నేడు గులాం నబీ మొదటి సభ

# శిశు సంరక్షణకు చర్యలు

● బాలింతలు, చూలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ● పిల్లల్లో న్యూమోనియా నియంత్రణకు న్యూమోకోకల్ వ్యాక్సిన్ కచ్చితంగా అందించాలి

● క్రమపద్ధతిలో పిల్లలకు 10వ్యాక్సిన్‌లు వేయాలి: సిఎం జగన్

**విజయవాడ, సెప్టెంబరు3 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కార్యచరణను చేపట్టింది. అందులో భాగంగా నిర్దేశిత ప్రోటోకాల్‌ను అనుసరించి వారికి 10 వాక్సిన్‌లు అందించేందుకు చర్యలను తీసుకుంటుంది. ఇదే సమయంలో బాలింతలు, చూలింతల ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. కాన్పు సమయంలో గర్భిణీ స్త్రీలకు సుఖప్రసవం జరిగేందుకు అన్ని చర్యలను చేపట్టింది. చిన్న పిల్లల్లో ప్రాణాంతక వ్యాధులను ముందస్తుగానే నియంత్రించే వ్యాక్సినేషన్ ప్రక్రియను క్రమపద్ధతిలో నిర్వహించేందుకు ప్రణాళికను అమలు చేయాలని పభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి నిర్దిష్ట వయస్సు లోపు ప్రభుత్వం వైద్యఆరోగ్యశాఖ ద్వారా తొమ్మిది వ్యాక్సిన్‌లు అందించేది. ఇప్పుడు వీటితో పాటుగా పిల్లల్లో న్యూమోనియా మరణాల నివారణకు 10వ వ్యాక్సినేషన్ అందజేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యఆరోగ్య శాఖ అధికారులు ఆదేశించారు. ఈ ప్రక్రియను పూర్తి స్థాయిలో పిల్లలకు అందుబాటులోకి తీసుకుని రావాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్య ఆరోగ్యశాఖను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఆయన వైద్య, ఆరోగ్యశాఖాధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. శిశు మరణాలను నియంత్రించడంలో మన ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి కార్యక్రమంలో పారదర్శకత ఉండాలని సీఎంజగన్మోహనరెడ్డి సూచించారు. ఏయే వ్యాధులు ప్రాణాంతకమో ప్రపంచ ఆరోగ్యసంస్థ గుర్తించింది. వీటిని నియంత్రించేందుకు పిల్లలకు వ్యాక్సిన్‌లను క్రమ పద్ధతిలో అందజేస్తోంది. ఇందులో భాగంగా పిల్లల్లో న్యూమోనియా ప్రాణాంతక సమస్య మారుతున్నట్లు గుర్తించారు. అందుకే ఈ సమస్యను చిన్నతనంలోనే నియంత్రించేందుకు 10 వ్యాక్సిన్‌గా న్యూమోకోకల్ కాంజ్యుగట్‌వ్యాక్సిన్‌ను అందిస్తోంది. పిల్లల్లో ప్రాణాంతక వ్యాధుల నియంత్రణ అత్యంత కీలకంశంగా సీం జగన్ తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశనం చేసారు. ప్రభుత్వం వైద్యఆరోగ్య విషయంలో తీసుకుంటున్న ప్రతి చర్య కచ్చితంగా అమలు చేయాల్సి వుందన్నారు. ఆస్పత్రుల్లో పిల్లలకు వైద్యంతో పాటుగా వారికి అవసరమైన అన్ని మందులు ఆస్పత్రుల్లో ఉండాలన్నారు. పిల్లలు, మహిళలకు వైద్యం అందించే విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోని మందుల్లో నాణ్యత లేకపోతే ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుందన్నారు. అందువల్ల అక్కడ డ్రగ్ స్టోర్లలో కూడా తరచూ కచ్చితంగా తనిఖీలు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం వద్ద ఔషధ కంపెనీల రిజిస్ట్రేషన్ అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. క్రమం తప్పకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా చూడాలని, తద్వారా వారి ఉత్పత్తులపై ఎప్పటికప్పుడు తనిఖీలు జరుగుతాయని పేర్కొన్నారు. సమర్ధవంతమైన ఔషధ నియంత్రణ, పరిపాలన కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్ నిర్వాహణపై సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని సిఎం సూచించారు. ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బందిలేరనే మాట రాకూడదన్నారు. వైద్యసేవలు అందడంలో ప్రజలకు ఎటు



వంటి ఇబ్బందులు రాకూడదన్నారు. ఇక ఆస్పత్రుల్లో సమర్ధవంతమైన ఔషధ నియంత్రణ కోసం, పరిపాలన కోసం రెండు కొత్త వెబ్‌సైట్లును అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు. 18-44 ఏళ్లవారికి వ్యాక్సినేషన్‌ను అందించే క్రమంలో కార్యచరణ అవసరమన్నారు. ప్రజా సంబంధాలుండే ఉద్యోగులు, సిబ్బందికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధిగా ఆక్సిజన్ కాన్‌సన్‌ట్రేటర్లు అందుబాటులో ఉంచాలన్నారు. కోవిడ్‌నివారణచర్యల్లో భాగంగా కొనుగోలుచేసిన కాన్‌సన్‌ట్రేటర్లు. డీ-టైప్ ≫2



రూ. 136 కోట్లతో

## ఇంటింటికి కుళాయి

- మంత్రి ఆదిమూలపు

**ఒంగోలు, సెప్టెంబరు3, ప్రభాతవార్త ప్రతినిధి:** కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో ఏఐబీ స్కీం ద్వారా రూ.136 కోట్లతో మంజూరైన ఇంటి ఇంటికి కుళాయి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జడ్పీచైర్మన్ వెంకాయమ్మ, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌లు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది. తర్వాత మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర పైలాన్ ప్రారంభించడం జరిగింది. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ ≫2

## రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల బెడద

**సచివాలయం. సెప్టెంబరు 3. ప్రభాతవార్త:** రాష్ట్రంలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ కేసుల సంఖ్య క్రమంగా పెరగటంతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికి, ఎడతెరిపిలేని వర్షాల తరువాత రాష్ట్రంలోని అనేక లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు, మురుగునీరు నిల్వ ఉండటంతో పాటు పారిశుద్ధ్య సమస్యలు ఏర్పడి దోమల సంఖ్య క్రమంగా పెరిగి పలు జిల్లాల్లో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. అనారోగ్య పాలైన వారిలో ఎక్కువగా జ్వరం, చలి, ఒంటినొప్పులు, తలనొప్పి, జలుబు వంటి లక్షణాలు ఉంటున్నాయి. సాదారణ వైరల్ ఫీవర్ అనుకొని చాలా మంది బాధితులు మెడికల్ షాపుల నుంచి మందులు తెచ్చుకొని రెండు, మూడురోజులు వాడినకూడా వారికి జ్వరం, జలుబు, ఒంటినొప్పులు తగ్గకపోవటంతో బాధితులు ప్రభుత్వ, ప్రవేటు వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుంటున్నారు. వీరిలో చాలామందికి డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి లక్షణాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించి తగినచికిత్స అందిస్తు న్నారు. గ్రామీణ ప్రాంతాలు, మన్యం ప్రాంతాలతో పాటు ముంపు ప్రాంతాల్లో సీజనల్ వ్యాధుల ప్రాభావం కొంత ఎక్కువ ఉన్నట్లు అధికారులు గుర్తించి నివారణ చర్యలు తీసుకుంటున్నారు. రోజుకి రోజుకి పెరుగుతున్న సీజనల్ వ్యాధులను ఆరికట్టడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించినట్లు అధికారులు తెలిపారు.



శనివారం తిరువనంతపురంలో జరిగిన దక్షిణాదిరాష్ట్రాల జోనల్ కౌన్సిల్‌కు హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, తెలంగాణ గవర్నర్ తమిళిసై, తదితరులు

● ప్రత్యేక హోదా సహా

## విభజన హామీలు అమలు చేయండి

### దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్‌లో రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ, సెప్టెంబరు3, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పిండడంతో పాటుగా విభజన హామీలన్నింటిని అమలు చేయాలని దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్‌లో ఎపి ప్రభుత్వం డిమాండ్‌చేసింది. ఈ విషయంలో కేంద్రం సానుకూలరీతిలో స్పందించాలని విజ్ఞప్తి చేసింది. 8ఏళ్లుగా విభజన హామీలు అమలు విషయంలో తాత్సర్యం జరగడం వల్ల ఎపి ఆర్థికంగా నష్టాలను చవిచూస్తోందని స్పష్టం చేసింది. కేరళ రాజధాని తిరువనంతరపురంలో శనివారం దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, విద్యుత్తుశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో పలువురు అధికారులతో కూడిన ప్రతినిధి బృందం ≫2



పోలీసులు తలదించుకునే

## పరిస్థితి రాకూడదు

- పవన్ కల్యాణ్

**అమరావతి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** పోలీసులు నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, లేకపోతే తలదించుకునే పరిస్థితులు ఎదురౌతాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడ పశ్చిమ జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణలను వైఎస్సార్సీ వర్గాలు అడ్డుకున్న తీరు వారిలోని భయాన్ని తేటతెల్లం చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. విజయవాడలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్‌ను జనసేన జెండా ఆవిష్కరించకుండా అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. జగ్గయ్యపేటలో జనసేన పతాక ఆవిష్కరణ కోసం పార్టీ శ్రేణులు నిర్మించుకున్న జెండా దిమ్మెను అర్ధరాత్రి వైఎస్సార్సీ వర్గానికి చెందిన కొందరు జెసీబీతో కూల్చివేసిన ఘటనలో దోషులపై కేసు నమోదు చేయడానికి బదులు ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం సరికాదని ఆయన విచారం వ్యక్తంచేశారు. ఇది ఎంతవరకు సమంజసమో పోలీసులు ఆలోచించుకోవాలని ఆయనసూచించారు. జనసేన శ్రేణులు తల పెట్టిన ప్రతికార్యక్రమాన్ని అను ≫2

## మేల్‌ఛాట్ వస్త్రం రగడ

### రూ.50లక్షలు చెల్లించాలని టిటిడికి వినియోగదారుల కోర్టు ఆదేశం

**తిరుమల,సెప్టెంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** సేవ టిక్కెట్‌కోసం నగదు చెల్లించిన భక్తుడికి ఆ సేవలో పాల్గొనే భాగ్యం కల్పించకపోవడంతో విసిగిపోయి ఆవేదనతో వినియోగదారుల కోర్టును ఆశ్రయించడంతో కోర్టు ఏకంగా 50లక్షల రూపాయలు చెల్లించాలని టిటిడికి సంచలన ఆదేశాలిచ్చింది. ఈ తీర్పుతో టిటిడి షాక్‌కు గురైంది. వివరాల్లోకి వెళితే..



అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామికి జరిపించే సేవల్లో వారపు సేవ ప్రతి శుక్రవారం నిర్వహించే అభిషేకం, వస్త్రం సేవలకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ఈ సేవలకోసం ధనవంతుల నుంచి సామాన్యభక్తులు కూడా పడిగాపులు కాస్తుంటారు. అదృష్టంకొద్దీ ఈ సేవలో పాల్గొనే భక్తులకు జన్మజన్మల పుణ్యం కలుగుతుందనే ప్రగాఢ విశ్వాసం ఉంది. దీన్ని గుర్తించిన టిటిడి అధికారులు ఈ సేవలను ఆన్‌లైన్‌లో లక్కీడిప్ విధానంలో కేటాయిస్తుంది. ఈ సేవా టిక్కెట్లు అదృష్టంకోద్దీ బుక్‌చేసుకున్న భక్తులు దర్శనం కోసం ఎదురుచూస్తుంటారు. అయితే 2019 అక్టోబర్ నుంచి దేశవ్యాప్తంగానేగాక ప్రపంచాన్ని కరోనా వైరస్ పట్టిపీడించడంతో 2022 వరకు దాదాపు రెండు సంవత్సరాలు స్వామివారి ఆర్జిత సేవలన్నీ రద్దుచేసి, ఆలయంలో ఏకాంతంగా నిర్వహించారు. దీంతో ఆయా సేవా టిక్కెట్లు పొందిన భక్తులకు టిటిడి సేవలో పాల్గొని స్వామిదర్శనం చేయించలేకపోయింది. అయితే ఆ సేవలకు బదులు విఐపి బ్రేక్‌దర్శనాలకు అనుమతించింది. అయితే కొందరు భక్తులు సేవకు మాత్రమే హాజరుకావాలని వేచిచూస్తుంటారు. ఇలా తమిళనాడు సేలంకు చెందిన హరిభాస్కర్ భక్తుడు మేల్‌ఛాట్ వస్త్రంకోసం 2006లో టిటిడికి 12,500 రూపాయలు చెల్లించాడు. అయితే ఇప్పటివరకు ఆయనకుసేవకు సంబంధించి పాల్గొనే సమాచారంగానీ అవకాశంగానీ ఇవ్వలేదు. అప్పటినుంచి తరచూ ఆయన టిటిడిని సంప్రదిస్తూనే వస్తున్నారు. దాదాపు 16సంవత్సరాలుగా చూస్తున్నా టిటిడి నుంచి స్పందన లేకపోయింది.

కరోనా సమయంలో విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తామని టిటిడి తెలిపింది. అయితే ఇందుకు భక్తుడు హరిభాస్కర్ సుముఖత చూపలేదు. మేల్‌ఛాట్‌వస్త్రం సేవ(ప్రతి శుక్రవారం స్వామివారికి జరిపే)కావాలని పట్టుబట్టాడు. అతని విన్నపాన్ని టిటిడి పట్టించుకోకపోవడంతో భక్తుడు సేలంలోని వినియోగదారుల ఫోరం కోర్టును ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.

దీనిపై విచారణ జరిపిన వినియోగదారుల కోర్టు భాస్కర్‌కు సంవత్సరం లోపు సేవకు అనుమతించాలని లేకుంటే 50లక్షలు రూపాయలు బాధితునికి ఇవ్వాలని ఆదేశించింది. ఇప్పుడు సంచలనంగా మారిన ఈ తీర్పుతో టిటిడి సందిగ్ధంలో పడింది.


అయితే సేవకు అనుమతించడం మంచిదని టిటిడి వర్గాలు భావిస్తున్నాయి. మరీ దీనిపై టిటిడి ఎలా స్పందిస్తుందో చూడాల్సిందే. శనివారం వరకు టిటిడికి ఈ తీర్పుపై ఎలాంటి ఆదేశాలు, సమాచారం అందలేదని ఆలయ వర్గాలు చెబుతున్నాయి.

## చతికిల పడిన టిడిపి

### 20 శాతమైనా నమోదుకాని సభ్యత్వం: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఎంతగా మభ్యపెడుతున్నా సభ్యత్వ నమోదులో 20 శాతం కూడా చేరుకోలేక టిడిపి చతికిల పడిందని రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. 70 లక్షల టార్గెట్‌గా పెట్టుకొని నాలుగునెలలైనా, టిడిపి నాయకులే బల్క్‌గా దొంగ సభ్యత్వాలు నమోదు చేస్తున్నా ఉపయోగం లేదని శనివారం ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఆ పార్టీ కార్యకర్తలే టిడిపి లేదు, ఏమీ లేదంటున్నారు. అధికారంలోకి రాలేనన్న ఫ్రస్టేషన్‌తో సొంత పార్టీనేతలను కరిచేలా ఉన్నాడు. నేనులేస్తే మనిషికాను, కేసులు పెట్టండి, లేకపోతే సహించమంటూ టిడిపి నేతలపై చంద్రబాబు చిందలేస్తున్నారన్నారు. తానెపుడూ పొత్తుల గురించి మాట్లాడలేదంటూ మళ్లీ బొల్లి కబుర్లే చంద్ర బాబు చెబుతున్నారని, వన్‌సైడ్ లవ్ అంటూ విరహవేదనతో ఢిల్లీలో షేక్ హ్యాండ్ ఇవ్వగానే మిత్ర విందలా మెలికలు తిరగలేదా బాబూ? ఆయన ప్రశ్నించారు. మీది ఏ సైడ్ లవ్ అయినా 2024మాత్రం వార్ వన్‌సైడ్ అదీ వైఎస్ఆర్సీ సైడే అని ఆయన వ్యాఖ్యానించారు.

చంద్రబాబుకు రాబోయే ఎపి అసెంబ్లీ ఎన్నికలపై క్లారిటీ రావడం లేదన్నారు. పార్టీ కార్యకర్తలకు ఆయన తన ఆయోమయాన్ని పంచుతున్నారన్నారు. అంతా సవ్యంగాజరిగితే జగన్ అధికారంలో ఉండేది ఇక 18 నెలలే అని, మంగళగిరి పార్టీ సమావేశంలో చంద్రబాబు అన్నారంటే మనం ఏమనుకోవాలని? ఆయన ప్రశ్నించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో సమర్ధ పాలకపక్షం మరింత ప్రజారంజకంగా పరిపాలించాలంటే ... మంచిబాధ్యత, వివేకం గతప్రతిపక్షం కూడా ఉండాలన్నారు. ప్రసుత్తం ఉన్న జగన్ ప్రభుత్వం నిజంగా చలనశీలత, నిరంతర చైతన్యం ఉన్న పాలకపక్షమన్నారు. కానీ, 40 ఏళ్ల చరిత్ర ఉన్న టిడిపి చంద్రబాబు నాయకత్వంలో నూరు సంవత్సరాల వయస్సులో ఉండే వృద్ధాప్యాన్ని సంపాదించిందన్నారు. చినబాబు లోకేష్ 2017లో తండ్రి మంత్రివర్గంలో చేరాక టిడిపి పాలన, పార్టీ యంత్రాంగం పూర్తిగా భ్రష్టుపట్టాయని విమర్శించారు. బాధ్యతగల చురుకైన ప్రతిపక్షంగా తనపాత్రను టిడిపి సవ్యంగా పోషించలేకపోతుందన్నారు. చినబాబుకు పరిపక్వత



లేదనుకుందాం, పోనీ 72 ఏళ్ల చంద్రబాబు ఏమైనా టిడిపిని సమరశీల ప్రతిపక్షంగా ముందుకు దూకించగలుగుతున్నారాని ఆయన ప్రశ్నించారు. పార్టీ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పి పార్టీ మీటింగ్‌లో చంద్రబాబు అన్నారంటే ఆయన మైండ్‌సెట్ ఏమాత్రంమారలేదని స్పష్టమవుతుందన్నారు. 44 ఏళ్ల రాజకీయ అనుభవం పెట్టుకుని ఆయన పనికిమాలినమాటలు పార్టీ నేతలతో మాట్లాడుతున్నారంటే ఆంధ్రా జనం ఏమనుకోవాలని ఆయన అన్నారు.

కీచక సైకాలజిస్టుకు 16 రోజుల జైలు 2లో


## తహసిల్దారు కార్యాలయంలో గుండెపోటుతో రైతు మృతి

### 47 సంవత్సరాలుగా స్థలం కోసం ఒంటరి పోరాటం

### చివరికి స్థలం సాధించకుండానే మృతిచెందిన రత్నం బోయడు

**చిత్తూరు, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పెనుమూరు మండల తహసిల్దారు కార్యాలయంలో శనివారం ఓ రైతు గుండెపోటుతో మృతి చెందాడు. తనకు చెందిన స్థలం తనకు ఇప్పించాలని 47 సంవత్సరాలుగా ఒంటరి పోరాటం చేసిన పెనుమూరు మండలం రామకృష్ణాపురానికి చెందిన రత్నం బోయడు(64) చివరికి ఆ స్థలం సాధించకుండానే తహసిల్దారు కార్యాలయంలోనే గుండెపోటుతో సొమ్మసిల్లిపడి మృతి చెందాడు. తహసిల్దారు కార్యాలయంలో రైతు రత్నం బోయడు మృతి చెందిన సమాచారం తెలిసిన వెంటనే వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తహసిల్దారు కార్యాలయంను ముట్టడించారు. రైతు రత్నం బోయడుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. పెనుమూరు మండలం రామకృష్ణాపురం గ్రామంకు చెందిన రత్నం బోయడుకు గ్రామ సమీపంలో 2.52 ఎకరాలు డికెటి పట్టా వుంది. అయితే ఈ స్థలంపై కన్నేసిన కొంతమంది ఈ స్థలం రత్నం బోయడుకు దక్కనీయ కుండా రెవెన్యూ అధికారుల ద్వారా అడ్డుకొన్నారు. ఈ స్థలం కోసం 47 సంవత్సరాలుగా రత్నం బోయడు అధికారంలో వున్న పార్టీ నాయకులతో పాటు రెవెన్యూ అధికారులతో పోరాటం సాగిస్తున్నాడు. 2008 సంవత్సరంలో ఈ స్థలంలోనే రెవెన్యూ అదికారులు కొంతమందికి ఇంటి పట్టాలు ఇవ్వడంతో ప్రస్తుతం 13 మంది లబ్దిదారులు ఈ స్థలంలో ఇళ్లను నిర్మించుకొన్నారు.

ఈ 13 మంది లబ్దిదారులకు ఇచ్చిన స్థలం మినహాయించి మిగిలిన స్థలంను తనకు ఇవ్వాలని రత్నం బోయడు రెవెన్యూ అధికారులపై ఏళ్ల తరబడి పోరాటం సాగిస్తున్నాడు. ఈ వ్యవహారంపై రైతు రత్నం బోయడు కోర్టును సైతం ఆశ్రయించాడు. రెండు రోజుల క్రితం రత్నం బోయడు తన స్థలంను చదును చేయడానికి ప్రయత్నించడంతో రెవెన్యూ అధికారులు అడ్డుకొన్నారు. దీనిపై నిరసన తెలపాలని నిర్ణయించిన రత్నం బోయడు శుక్రవారం పెనుమూరు తహసిల్దారు కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష చేశాడు. శుక్రవారం సాయత్రం వరకు దీక్ష సాగించిన రత్నం బోయడు ఆపై మళ్లీ శనివారం ఉదయం తహసిల్దారు కార్యాలయంకుచేరుకొని దీక్ష ప్రారంభించాడు. ఈ సమయంలో ఆర్ఐ నారాయణ రెడ్డి రత్నం బోయడును తహసిల్దారు కార్యాలయంలోకి పిలడంతో ఆయన వెళ్లాడు. అక్కడ ≫2



## కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 60.97 కోట్లు |
| మరణాలు | 65.01 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 7211 |
| మరణాలు | 25 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 151 |
| మృతులు | 0 |




తిరువనంతపురంలో శనివారం జరిగిన దక్షిణాది జోనల్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఘనంగా సన్మానించిన దృశ్యం

# తెలంగాణలో 17న జాతీయ సమైక్యతా దినోత్సవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు3:** హైదరాబాద్ సంస్థానం... అధికారికంగా స్వతంత్ర భారత దేశంలో 1948 సెప్టెంబర్ 17వ తేదీన విలీనం అయింది. ఈ తేదీపై రాజకీయంగానూ ఎన్నో ఏళ్లనుంచి చర్చ నడుస్తోంది కూడా. తాజాగా... శనివారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. 2022 సెప్టెంబర్ 17ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం'గా పాటించాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. అంతేకాదు.... సెప్టెంబర్ 16,17,18 తేదీలల్లో మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా.... 'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల' ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి జరిగిన తెలంగాణ సమాజ పరిణామక్రమానికి 2022 సెప్టెంబర్ 17 నాటికి 75 సంవత్సరాల్లోకి అడుగిడుతున్న నేపథ్యంలో.... సెప్టెంబర్ 17ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం'గా పాటిస్తూ సెప్టెంబర్ 16,17, 18 తేదీల్లో మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా... 'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల' ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేబినెట్ సమావేశం నిర్ణయించింది. ఈ వజ్రోత్సవాల ముగింపు వేడుకలను వచ్చే ఏడాది 2023 సెప్టెంబర్ 16,17,18 తేదీల్లో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించాలని కేబినెట్ తీర్మానించింది.

**తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల ప్రారంభం**

తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల ప్రారంభంలో భాగంగా 3రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను కేబినెట్ నిర్ణయించింది. సెప్టెంబర్ 16వ తేదీన... రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో విద్యార్థులు, యువతీ యువకులు, మహిళలతో భారీ ర్యాలీలు నిర్వహించాలని తీర్మానించింది.

**సెప్టెంబర్ 17న జాతీయ జెండాను ఆవిష్కరించనున్న సిఎం కెసిఆర్**

సెప్టెంబర్ 17న సిఎం కెసిఆర్ పబ్లిక్ గార్డెన్‌లో జాతీయజెండా ఆవిష్కరణ చేసి ప్రసంగిస్తారు. అదే రోజు అన్ని జిల్లా కేంద్రాల్లో మంత్రులు, మున్సిపాలిటీ, పంచాయతీకేంద్రాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని కేబినెట్ స్పష్టంచేసింది.. అదే రోజు మధ్యాహ్నం, హైదరాబాద్‌లోని బంజారాభవన్, ఆదివాసీభవనాలను సిఎం కెసిఆర్ ప్రారంభిస్తారు. నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం మీదుగా ఇందిరా పార్కు వద్ద గల ఎన్టీఆర్ స్టేడియం వరకు గుస్సాడీ, గోండు, లంబాడి తదితర కళారూపాలతో సాంస్కృతిక ప్రదర్శనలతో భారీ ఊరేగింపు ఉంటుంది.

# శిశు సంరక్షణకు చర్యలు

≫ సిలెండర్లు, ఆక్సిజన్ జనరేషన్ (పీఎస్ఏ) ప్లాంట్ల నిర్వహణ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. దీని కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీ ఆక్సిజన్ ప్లాంట్లు నిర్వహణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలన్నారు. జిల్లా విస్తీర్ణం, ఆస్పత్రుల సంఖ్యను బట్టి తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. అలా నియమించే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలన్నారు. ఏపీఎంఎస్ఐడీసీలో ఇందు కోసం ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. శిక్షణ అనంతరం వీరిని ఆస్పత్రి మేనేజ్‌మెంటుకు అప్పగించాలన్నారు. ఆక్సిజన్ ప్లాంట్లు నిర్వహణకు సంబంధించి ఐటీఐ, డిప్లమో కోర్సుల్లో ప్రత్యేకత కల్పించడం ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఆక్సిజన్ ప్లాంటు నిర్వహణ, ఎలక్ట్రికల్, ఏసీ రిపేర్, ప్లంబింగ్‌తో పాటు ఇతర అనుబంధ వైద్య విభాగాల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్నారు. నైపుణ్యం ఉన్న మానవ వనరుల సేవలకారణంగా ఆస్పత్రుల నిర్వహణ మెరుగ్గా ఉంటుందన్నారు. అంతేకాకుండా ఉద్యోగావకాశాలు మెరుగు పడతాయన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో వినియోగించే మందుల నాణ్యత ప్రమాణాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో పారదర్శకతను విధానాలను అవలంభిస్తోంది. నాణ్యత కలిగిన ఔషధాలే ప్రజలకు అందుబాటులో ఉండాలనే పలు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో భాగంగానే క్షేత్ర స్థాయి నుంచి ఆస్పత్రులపై తరచుగా విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ విషయంలో అవినీతి, అవకతవకలకు అవకాశం లేకుండా తనిఖీ అధికారులను వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఆ మేరకు ఆయన విలేజ్‌క్లినిక్కులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, సీహెచ్‌సీలు, ఏహెచ్‌సీలు, జీజీహెచ్‌లు, టీచింగ్ హాస్పటళ్లకు ఆదేశాలు జారీచేసారు. ఎప్పటికప్పుడు మందుల ప్రామాణికత, నాణ్యతపై నివేదికలందించాలని ఆదేశించారు. పిల్లల్లో న్యూమోనియా నివారణకు ఇకపై న్యూమోకోకల్ కాంజుగేట్ వ్యాక్సిన్‌ను (పిసివి) ఇవ్వనున్నట్లు అధికారులు గతంలో ఇచ్చిన నివేదికల అనంతరం ప్రగతిని సీఎం జగన్మోహనరెడ్డి అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇచ్చేందుకు తీసుకుంటున్న చర్యల శాస్త్రీయంగా అమలు చేయాలన్నారు. పిల్లలకు న్యూమోకోకల్‌తో కలిపి మొత్తంగా 10 రకాల వ్యాక్సిన్లు క్రమంగా పిల్లలకు ఇవ్వాలన్నారు. వ్యాక్సినేషన్ కోసం గ్రామ, వార్డు సచివాలయాలను వినియోగించుకోవాల్సిందిగా సీఎం జగన్ సూచించారు. విలేజ్, వార్డు క్లినిక్‌లు ఏర్పాటైన తర్వాత అక్కడి నుంచి పిల్లలకు సమర్థవంతంగా వ్యాక్సినేషన్ పంపిణీ చేయాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో నాడు-నేడు పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. పీడియాట్రిక్ సింప్టమ్స్ (పిల్లల్లో కరోనా లక్షణాలు)ను గుర్తించడానికి ఆశావర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఇందుకు అనుగుణంగా తక్షణం చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అన్ని బోధనాస్పత్రులు (టీచింగ్ హాస్పిటల్స్)లో పిల్ల వైద్యచికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా వార్డులు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. పిల్లలకు అత్యుత్తమ వైద్యం అందించే విధంగా వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జాతీయ ప్రమాణాలను అనుసరించి పిడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక, సామాజిక, ప్రాంతీయ వైద్యకేంద్రాలను పరిశీలించి అవకాశం ఉన్న చోట పిల్లలకు చికిత్సను అందించాలన్నారు. పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో ఉపాధ్యాయులందరికి వ్యాక్సినేషన్ జరిగిందా!, లేదా అనే అంశంపై పర్యవేక్షణ జరగాలన్నారు. పాఠశాలలు తెరిచినందున అక్కడ కోవిడ్ నిబంధనలు సమర్ధంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు. పాఠశాలల్లో కరోనా నిర్ధారణ పరీక్షల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎవరికైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు నిర్వహించే విధంగా చూడాలన్నారు. పిల్లల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు.

# కుళాయి

≫ ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగించారు. కనిగిరి ఆర్డీఓ సందీప్‌కుమార్ మున్సిపల్ కమీషనర్ నారాయణరావు, ఏఎంసీ చైర్మన్ యనమల సరితారెడ్డి, డాక్టర్ పెరుగు మురళికృష్ణ, వైస్ చైర్మన్ పులిశాంతి, వైస్‌చైర్‌పర్సన్ రాచపూడి మానిక్యరరావు, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పామూరు హుస్సేన్‌రెడ్డి, ఎస్‌కే మీరావలి, కంటు గురవయ్య, సంగు సుబ్బారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, లావణ్య, మేడం, కనిగిరి నగర పంచాయతీ కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి, వేల్పుల వెంకటేశ్వర్లు, పెన్నా నాగమ్మ, నక్క ఉమా, ఎర్రబల్లి దేవరాజు, పోతిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, తమ్మినేని సుజాత, ఎస్‌కే జాస్మిన్, సీహెచ్ మాధవి, దాసరి పద్మ, శ్రీరామ్ సతీష్, సయ్యద్ రిజ్వాన, బేం దేవకి సత్యవతి, దేవకి సాయి రాజీవ్, ఎస్‌కే కరిమున్, పసుపులేటి దీప, పులి వియలక్ష్మి, చింతం శ్రీనివాసులు, గూడూరి అబ్రహం లింకన్, ఎస్‌కే సాహెరాబాను, పట్టణ ప్రజలు, వైఎస్సార్సీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



తిరువనంతపురంలో శనివారం జరిగిన దక్షిణాది జోనల్ కౌన్సిల్ మీటింగ్‌లో తెలంగాణ గవర్నర్ తమిళిసైకి మొమెంటో బహూకరిస్తున్న కేరళ సిఎం పినరయ్ విజయన్

## కీచక సైకలాజిస్టుకు 16 రోజుల జైలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** అతని పేరు డాక్టర్ బి.పి నాగేష్. వయస్సు 42 సంవత్సరాలు. భార్య పిల్లలు కూడా వున్నారు. గుంటూరు జిల్లా ఈపూర్ సొంత స్థలం. ప్రస్తుతం హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో హాస్టల్‌లో వుంటున్నాడు. మానసిక విభాగంలో డాక్టరేట్‌పట్టా అందుకునిఈ విభాగంలో అనర్గళంగా ఉపన్యాసాలు ఇవ్వడంలో ఇతగాడు మంచి దిట్ట. హైదరాబాద్‌లోని అనేక పేరెన్నికగల కాలేజీల్లో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తూ దండిగా సంపాదిస్తున్నాడు. అయితే తాను లెక్చరర్‌గా వెళ్లే కాలేజీలలో అమ్మాయిలు, మహిళల వద్దకు వెళ్లి తన సెల్‌ఫోన్ నంబర్‌ఇచ్చి మానసిక అంశంలోఏదైనా అనుమానాలు వుంటే తనను సంప్రదించాలని, అన్ని వివరాలు చెబుతానని, అనుమానాలు తీరుస్తానని నమ్మబలికేవాడు. నాగేష్ చెబుతున్న మాటలను నమ్మిన వందమందికిపైగా అమ్మాయిలు, వివాహితలు ఇతనికి ఫోన్ చేస్తే సెక్స్ చాటింగ్ చేయడంతో పాటు వారితో అసభ్యంగా మాట్లాడేవాడు. దీంతో కొందరుబాధితులు షీ బృందాలకు ఫిర్యాదు చేశారు. దీనిపై నిఘా వుంచిన సిటీ షీ బృందాలు కీచకసైకలాజిస్టు నాగేష్ ఆటకట్టించారు. ఇతగాడి శృంగారలీలల వ్యవహారానికి సంబంధించిన ఛాటింగ్ వివరాలను సేకరించారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా దీనిపై విచారించిన న్యాయస్థానం 16 రోజుల జైలు శిక్షతో పాటు జరిమానాను విధించింది.

# రాకూడదు

≫ మతి లేదన్న సాకుతో పోలీసులు అడ్డుపడటం అధికార పార్టీకి వత్తాసు పలకడంగానే భావించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. అధికార పార్టీ నేతలు అన్ని కార్యక్రమాలను ముందస్తు అనుమతితనే చేస్తున్నారా అని ప్రశ్నించారు. వాడవాడల్లో పెట్టిన విగ్రహాలకు, జెండా దిమ్మలకు వారు వేస్తున్న రంగులకు మున్సిపల్, పంచాయితీల నుంచి అనుమతులు పొందుతున్నారా అని అన్నారు. అనుమతులు లేని వాటిని పోలీసులు తొలగిస్తారా అని ఆయన చెప్పారు. జనసేన ఉనికిని తీసిపారేయడం ఎవరితరం కాదని, ప్రజలే పార్టీని కాపాడుకుంటారని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశ్యంతోనే ఇంత జరుగుతున్నా ఇంకా రోడ్డు మీదకు రాలేదన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తాను రోడ్డెక్కక తప్పదని హెచ్చరించారు. పోలీసులు సర్వీసు కాలమంతా డ్యూటీలోనే కొనసాగుతారని, రేపు మరో పార్టీ అధికారంలోకి వస్తే తలదించుకునే పరిస్థితి రాకూడదని కోరుకుంటున్నట్లు పవన్ చెప్పారు.

# రైతు మృతి

≫ ఆర్ఐ నారాయణరెడ్డికి రైతు రత్నం బోయడుకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. రత్నం బోయడు తన పేరిట వున్న స్థలంను తనకు అప్పగించాలని డిమాండ్ చేశాడు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వివాదం పెరిగడంతో ఇద్దరి మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. ఈ క్రమంలో రత్నం బోయడికి గుండెపోటు రావడంతో తహసిల్దారు కార్యాలయంలోనే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. కుప్పకూలిపోయిన రత్నం బోయడును చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే రత్నం బోయడు మృతి చెందాడు. దీంతో ఆగ్రహించిన రత్నం బోయడు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తహసిల్దారు కార్యాలయం ఎదుట చేరుకొని కార్యాలయంను ముట్టడించారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:03/09/22

DAY - SINGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 358493
2nd Prize Rs.7000/- 94102
3rd Prize Rs.3500/-
19126 20574 34836 41302 44048
50215 63856 67998 97701 98072
4th Prize Rs.200/-
0631 0724 4230 5004 5949 6144 6482
6817 8716 8824
5th Prize Rs.100/-
0512 1547 3063 3426 3526 6996 7063
7855 8699 9992
6th Prize Rs.50/-
0126 1542 2915 3976 5448 7027 8909
0439 1554 2932 4011 5462 7033 8934
0563 1711 2968 4012 5576 7123 9189
0608 1719 2984 4058 5754 7245 9351
0842 1828 3011 4076 5829 7515 9409
0945 2162 3143 4081 6021 7852 9412
0947 2167 3481 4121 6069 8066 9598
1022 2175 3627 4145 6181 8200 9634
1355 2266 3731 4151 6376 8222 9815
1388 2434 3797 4355 6380 8272 9925
1409 2496 3820 4421 6395 8329
1413 2515 3866 4906 6432 8643
1422 2547 3872 5261 6523 8777
1498 2665 3884 5290 6680 8781
1500 2748 3968 5430 6911 8830

DAY - KUIL SERIES Dr No:150
1st Prize Rs.100000/- 625747
2nd Prize Rs.7000/- 07342
3rd Prize Rs.3500/-
20420 20618 21264 22875 23415
37300 56831 77202 90019 93096
4th Prize Rs.200/-
0412 0647 1728 1957 2685 3781 7043
8383 8589 9714
5th Prize Rs.100/-
0356 0889 1053 2419 4319 4361 5860
6234 7638 8721
6th Prize Rs.50/-
0056 0896 2595 4453 6052 7416 8789
0101 1038 2601 4728 6147 7424 9103
0113 1207 2893 4730 6196 7520 9140
0171 1260 3060 4742 6407 7669 9147
0189 1333 3106 4747 6489 7961 9256
0324 1360 3302 4759 6512 8076 9266
0355 1398 3333 4835 6524 8120 9741
0437 1554 3703 4848 6703 8281 9783
0441 1611 4028 4927 6776 8309 9861
0465 1870 4071 5135 6900 8315 9874
0498 1901 4276 5465 7144 8434
0512 1971 4304 5702 7191 8690
0661 2362 4306 5784 7357 8723
0664 2363 4427 6011 7376 8731
0698 2371 4435 6014 7399 8748

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:03/09/22

DAY - ROSA SERIES Dr No:150
1st Prize Rs.100000/- 782769
2nd Prize Rs.7000/- 73463
3rd Prize Rs.3500/-
01734 03830 04566 09530 10537
27276 33343 85345 95914 99454
4th Prize Rs.200/-
0425 2042 2844 5425 5624 6431 7032
7548 7995 8750
5th Prize Rs.100/-
0386 2044 3706 4005 4179 4756 6739
7141 8861 9601
6th Prize Rs.50/-
0069 1814 3460 4158 6033 7883 9286
0082 1825 3602 4183 6110 7970 9321
0101 1886 3627 4261 6570 8223 9329
0204 1985 3636 4540 6628 8353 9339
0273 2238 3759 4605 6733 8380 9502
0401 2255 3808 4669 6940 8388 9693
0416 2273 3846 4924 7108 8400 9740
0640 2411 3875 5093 7171 8435 9826
0667 2719 3896 5111 7176 8565 9859
0752 2747 3897 5218 7366 8907 9983
1058 2777 3978 5464 7498 8990
1355 3040 4014 5589 7630 9053
1459 3162 4016 5641 7778 9071
1638 3163 4056 5699 7825 9185
1692 3407 4081 5819 7857 9194

DAY - DEER SERIES Dr No:150
1st Prize Rs.100000/- 489168
2nd Prize Rs.7000/- 18851
3rd Prize Rs.3500/-
07252 11310 14743 55003 55593
57498 65366 79748 84522 98447
4th Prize Rs.200/-
0652 1158 1804 2286 3115 4784 6519
8071 9085 9907
5th Prize Rs.100/-
0505 0784 1473 4276 6247 7054 8793
8919 9074 9979
6th Prize Rs.50/-
0090 1425 2769 4404 6187 7811 9210
0163 1581 2859 4635 6262 8031 9238
0199 1666 3108 4967 6289 8142 9275
0222 1717 3131 5043 6467 8155 9432
0358 1944 3350 5051 6533 8219 9507
0374 1977 3376 5194 6648 8228 9548
0635 1990 3468 5263 6651 8241 9557
0684 2288 3584 5281 6741 8354 9772
0692 2293 3977 5365 6951 8443 9779
0799 2359 3992 5377 6998 8508 9963
1020 2382 4053 5408 7174 8546
1058 2583 4160 5749 7384 8550
1092 2591 4190 5755 7456 8687
1278 2686 4279 5781 7520 8768
1360 2765 4285 5869 7661 8951

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:03/09/22

DAY - THANGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 143682
2nd Prize Rs.7000/- 40565
3rd Prize Rs.3500/-
01113 24291 32888 38980 49823
50729 71592 72375 74925 83693
4th Prize Rs.200/-
0655 0840 1045 1946 2992 5780 5899
7481 9346 9991
5th Prize Rs.100/-
0679 1332 2784 4782 4882 6147 6626
8771 9102 9669
6th Prize Rs.50/-
0018 1027 2342 3968 5308 7098 8715
0024 1293 2384 4119 5684 7284 8913
0078 1302 2415 4148 5717 7333 9198
0099 1312 2480 4222 5728 7534 9348
0103 1456 2486 4296 5731 7742 9630
0183 1510 2782 4301 5817 7769 9654
0266 1517 3116 4347 5858 7902 9713
0317 1579 3212 4440 5920 7966 9848
0322 1835 3214 4481 6057 8180 9851
0363 1947 3336 4520 6236 8285 9932
0447 2052 3354 4794 6252 8337
0630 2189 3503 4972 6356 8434
0838 2201 3712 5163 6366 8465
0928 2267 3759 5235 6763 8689
1025 2292 3881 5276 6856 8713

DAY - VAIRAM SERIES Dr No:9
1st Prize Rs.50000/- 845735
2nd Prize Rs.7000/- 63997
3rd Prize Rs.3500/-
01686 14851 30657 40735 46365
46373 82585 83418 83937 84832
4th Prize Rs.200/-
0877 1444 3160 4258 7463 7501 8351
8477 8730 9263
5th Prize Rs.100/-
0522 1354 2033 2389 3982 5394 8392
9205 9343 9364
6th Prize Rs.50/-
0305 1779 3225 5036 6360 8150 8993
0330 1836 3313 5155 6386 8214 9208
0356 1859 3343 5320 6421 8230 9212
0424 1912 3366 5322 6452 8264 9373
0549 2176 3581 5338 6667 8282 9397
0570 2241 3702 5371 6722 8341 9456
1138 2245 3868 5474 6906 8408 9499
1149 2328 3911 5491 6990 8433 9641
1164 2344 4156 5552 7016 8475 9716
1468 2401 4192 5683 7094 8515 9854
1507 2450 4442 5716 7154 8842
1555 2849 4465 5727 7360 8846
1656 2900 4587 5790 7863 8915
1751 3032 4629 5860 7874 8968
1768 3121 4719 6063 7978 8973

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:03/09/22

DAY - NALLANERAM SERIES Dr No:150
1st Prize Rs.50000/- 975998
2nd Prize Rs.7000/- 64092
3rd Prize Rs.3500/-
00259 03896 16771 41431 47491
57384 67663 75467 77639 90019
4th Prize Rs.200/-
0058 1165 5310 5497 5752 6102 6808
7661 7850 8114
5th Prize Rs.100/-
0000 1428 3007 4364 4501 5309 6671
6921 7239 8167
6th Prize Rs.50/-
0021 1514 3326 5141 7045 7746 9120
0070 1565 3380 5153 7046 7922 9185
0106 1609 3566 5343 7051 7971 9191
0267 1727 3589 5351 7145 8143 9192
0369 1978 3715 5834 7209 8361 9225
0663 2032 3852 5920 7262 8586 9272
0717 2120 4133 6064 7318 8597 9364
0829 2417 4233 6288 7347 8661 9368
0874 2605 4357 6438 7417 8710 9601
0876 2645 4473 6449 7428 8823 9736
0978 2799 4553 6534 7505 8954
1131 2841 4697 6553 7513 8968
1176 2962 5009 6829 7524 8991
1204 3019 5017 6902 7570 8997
1457 3129 5034 7039 7699 9082

DAY - MANI SERIES Dr No:9
1st Prize Rs.50000/- 748349
2nd Prize Rs.7000/- 92355
3rd Prize Rs.3500/-
01955 03391 08639 16543 22446
22479 32339 32798 59729 67821
4th Prize Rs.200/-
0944 2201 3622 5349 5936 6604 6979
9074 9655 9845
5th Prize Rs.100/-
0182 1402 2688 2781 3370 4009 4431
4772 7904 9893
6th Prize Rs.50/-
0097 1190 2469 4305 5274 7049 9150
0333 1337 2578 4391 5449 7074 9198
0339 1430 2663 4568 5539 7109 9237
0350 1501 2841 4616 5892 7179 9288
0474 1794 2951 4734 5913 7306 9378
0513 1995 3216 4747 5981 7629 9562
0531 2005 3244 4884 5994 7752 9596
0702 2057 3270 4924 6006 7780 9699
0769 2106 3354 4975 6018 7902 9741
0881 2112 3469 5059 6067 8250 9843
0920 2126 3546 5061 6298 8662
0988 2145 3766 5176 6322 8665
1170 2287 4146 5226 6553 8677
1176 2438 4148 5270 6563 8795
1183 2466 4234 5272 6676 9079

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:03/09/22

DAY - KUMARAN SERIES Dr No:150
1st Prize Rs.50000/- 422608
2nd Prize Rs.7000/- 27464
3rd Prize Rs.3500/-
03701 05699 26209 26286 26961
30197 44173 68945 72980 81016
4th Prize Rs.200/-
1261 1568 3264 3680 3836 4655 4736
7087 9534 9821
5th Prize Rs.100/-
0098 0186 4355 4431 5222 5330 6344
6627 9885 9985
6th Prize Rs.50/-
0067 1275 2329 4252 5835 7110 8882
0214 1437 2637 4365 5924 7134 8918
0245 1446 2745 4418 6086 7243 9095
0285 1478 2752 4468 6131 7476 9110
0359 1595 2946 4630 6136 7551 9327
0363 1656 2964 4748 6216 7656 9484
0461 1700 2969 4840 6343 7679 9511
0582 1713 3145 4945 6402 7795 9597
0645 1924 3260 5164 6488 7844 9683
0696 2039 3422 5234 6571 7988 9854
0820 2060 3458 5241 6686 8110
0878 2119 3490 5247 6767 8346
0922 2144 3506 5356 6796 8393
1035 2194 3545 5380 6834 8524
1180 2303 3843 5796 7007 8831

DAY - VISHNU SERIES Dr No:150
1st Prize Rs.50000/- 632613
2nd Prize Rs.7000/- 36150
3rd Prize Rs.3500/-
09584 23665 23697 28195 48682
58631 66918 76176 84000 94080
4th Prize Rs.200/-
0098 1111 2000 2573 6468 6820 7553
8193 8836 9730
5th Prize Rs.100/-
0004 3081 3416 3459 5470 5809 6309
6539 7081 9418
6th Prize Rs.50/-
0058 0729 2071 3687 5748 7137 8714
0091 0744 2090 3811 5757 7170 8743
0195 0781 2117 3827 5935 7268 9097
0243 1051 2133 3904 6032 7706 9359
0257 1052 2150 4071 6039 7715 9381
0368 1079 2443 4144 6097 7913 9417
0437 1102 2514 4336 6261 8047 9539
0481 1171 2599 4483 6359 8325 9816
0493 1254 2675 4502 6372 8353 9920
0514 1280 2713 4628 6434 8446 9984
0564 1355 3118 4864 6452 8479
0588 1569 3210 5047 6622 8545
0597 1769 3214 5176 6847 8568
0635 1792 3246 5214 6868 8601
0727 1835 3574 5591 6974 8655

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:03/09/22

SWARNALAXMI SERIES Dr No:150
1st Prize Rs.50000/- 583433
2nd Prize Rs.7000/- 48737
3rd Prize Rs.3500/-
15406 26654 37917 48836 59548
61215 61747 72300 83897 94308
4th Prize Rs.200/-
3583 5342 5696 6578 6841 7662 8385
8626 8876 9422
5th Prize Rs.100/-
5022 5481 5566 5940 6122 8320 8847
9280 9294 9906
6th Prize Rs.50/-
0085 1167 2701 3743 5065 6955 8940
0164 1251 2762 3747 5218 7234 8965
0211 1332 2862 3905 5323 7248 9042
0325 1621 2865 3910 5423 7387 9059
0475 1652 2957 3928 5839 7454 9063
0506 1735 3084 3993 5963 7492 9124
0534 1784 3160 4083 6337 7525 9275
0565 1881 3177 4106 6357 7815 9406
0598 1882 3299 4275 6576 7911 9555
0633 1955 3346 4312 6646 7949 9914
0728 1993 3381 4318 6657 7952
0745 2114 3434 4349 6733 7966
0776 2236 3564 4429 6809 8386
0911 2368 3677 4598 6892 8409
1140 2429 3687 4756 6953 8644

DAY - LION SERIES Dr No:9
1st Prize Rs.50000/- 836934
2nd Prize Rs.7000/- 58945
3rd Prize Rs.3500/-
14166 25135 36326 47375 47515
58711 69941 71801 82842 93560
4th Prize Rs.200/-
0992 2319 2381 2470 3039 4386 6244
8605 8909 9771
5th Prize Rs.100/-
1454 1613 3691 3957 4318 4607 5033
5597 7431 8986
6th Prize Rs.50/-
0019 2026 3126 4347 5390 7421 8901
0029 2164 3161 4447 5540 7441 8907
0188 2265 3321 4591 5580 7566 9003
0397 2293 3426 4604 5718 7574 9038
0441 2344 3449 4763 5787 7653 9069
0587 2345 3659 4823 5866 7698 9098
0827 2373 3721 4867 5903 7754 9348
0993 2558 3814 5050 6710 7817 9394
1162 2573 3817 5138 6900 8141 9461
1245 2584 3822 5162 6906 8321 9846
1601 2649 3832 5206 6928 8334
1771 2688 4016 5216 6993 8364
1822 2778 4084 5262 7150 8445
1854 2913 4165 5366 7171 8707
1958 2965 4194 5386 7371 8855

# మోడీ, జగన్‌లు తిరిగి అధికారంలోకి రాలేరు!

## బిజెపిలో అలకలు మొదలయ్యాయి

## దేశానికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీనే

## కేంద్ర మాజీ మంత్రి డా॥చింతా మోహన్



**తిరుపతి ప్రెస్‌క్లబ్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** దేశంలో మోడీ, రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డిలు ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం ఏమాత్రం లేదని, కారణం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉండటం వల్లేనని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి డా॥చింతామోహన్ జోస్యం చెప్పారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ 250 మంది ఎంపీల మద్దతు ఉన్న నితిన్ గడ్కరీని పార్లమెంట్ బోర్డు నుండి తొలగించడం దారుణమన్నారు. బిజెపిలో రాజ్‌నాథ్ సింగ్, వెంకయ్యనాయుడులు లాంటి వారు కూడా సంతోషంగా లేరు. అందుకే ఆ పార్టీలో అలకలు ప్రారంభమయ్యాయని అన్నారు. పేదప్రజల ఆంకాంక్షలు నెరవేర్చే కాంగ్రెస్ ప్రభుత్వం 2024లో కేంద్రంలో అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ఈనెల 7 నుండి కన్యాకుమారి నుండి మొదలయ్యే రాహుల్‌గాంధీ పాదయాత్ర సఫలమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా కాంగ్రెస్ విధేయుడిని త్వరలో ఎన్నుకోవాలనేది అందరి ఆకాంక్ష అని ఆయన అన్నారు. దానికోసం అన్వేషణ ఇప్పటికే ప్రారంభమయిందన్నారు. ఏపిలో విద్యా ప్రమాణాలు నాశనమవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వ వైఖరే కారణమన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు అందుబాటులో లేని కారణంగా సరైన వైద్యం రోగులకు అందడంలేదని వాపోయారు. మోడీ గద్దె దిగడానికి ఒక్క గ్యాస్ బండ విషయం చాలన్నారు. దీంతో పాటు జిఎస్టీ, డీ మానిటైజేషన్ లాంటివికూడా మోడీ పరాజయానికి కారణమవుతాయన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి చేతగాని పరిపాలనలో ప్రజలు నిత్యం నరకం చూస్తున్నారని, దేశ ప్రజలు మునుపటిలా సంతోషంగా ఉండాలంటే తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన సమయం ఆసన్నమయిందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ రవి, కిసాన్ సెల్ అధ్యక్షుడు రాజేంద్రనాయుడు, పంటా శ్రీనివాస్‌రెడ్డి, పూల చంద్రశేఖర్, పూతలపట్టు ప్రభాకర్, యార్లపల్లి గోపిగౌడ్, తేజోవతి, శాంతి యాదవ్, మునిశోభ, మీడియా తసమన్వయకర్త చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# అమలు చేయండి

≫ పాల్గొంది. ప్రభుత్వం వాదనను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఈ సమావేశంలో విన్పించారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. విద్యుత్తు బకాయిల చెల్లించాలని తెలంగాణా ప్రభుత్వంపై కేంద్రం మరింత ఒత్తిడి పెంచాలన్నారు. దీంతో పాటుగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. పోలవరం ప్రాజెక్ట్‌కు పూర్తి నిధులు ఇవ్వాలని కోరారు. పోలవరం ప్రాజెక్ట్‌ను శరవేగంగా పూర్తి చేయడానికి కేంద్ర సహాయ, సహకారాలు కోసం ప్రయత్నం చేయాలన్నారు. పోలవరం సత్వరం పూర్తి కావాల్సిన అవసరతను వివరించాలన్నారు. 2017-18 ధరల ప్రకారం సవరించిన అంచనాల మేరకు నిధులు ఇవ్వాలన్న మన వాదనను గట్టిగా విన్పించాలన్నారు. కంద్ర జలసంఘం సాంకేతిక సలహా కమిటీ(టీఏసీ) నిర్ధారించినట్లు ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయం రూ.55.656.87కోట్లు వ్యయాన్ని ఆమోదించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి వ్యయం వ్యయం చేసిన రూ.2,863కోట్లును రీయింబర్సుమెంటు చేయాలని డిమాండ్ గట్టిగా విన్పించాలన్నారు. ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికి రూ.10వేల కోట్లును అడ్‌హక్‌గా ఇవ్వాలని కోరాలన్నారు. ఇప్పటికే కేంద్రం దృష్టిలో పెట్టిన ఈ అంశాన్ని నిర్దిష్టకాలంలో అమలు చేయించాల్సిన అవసరాన్ని వివరించాలన్నారు. సహాయ, పునరావాస(ఆర్అండ్ఆర్) ప్యాకేజీ కింద నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి) రూపంలో చెల్లించాలని విజ్ఞప్తి చేసారు. రెవెన్యు గ్రాంట్‌తో సాటుగా ఏడు ఉమ్మడి జిల్లాల ప్యాకుజీ నిధులు, రామాయపట్నం పోర్టు, బోగాపురం ఎయిర్ పోర్టు, కృష్ణా జలాల పంపిణీ, నీటిపారుదల శాఖ పరిధిలోని పలు సమస్యల గురించి ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి బుగ్గన, విద్యుత్తు శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రస్తావించారు. ఏపీ, తెలంగాణా రాష్ట్రాల నడుమ సమస్యలు చర్చలు ద్వారానే పరిష్కారం కావాలని కేంద్రమంత్రి అమిత్‌షా సమావేశంలో వ్యాఖ్యానించారు.

## వారం - వర్జ్యం

**4-9-2022 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ
అష్టమి ఉ.7-22; త.నవమి తె.5-07
జ్యేష్ఠ రా.7-39
వర్జ్యం లేదు
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** సాహస నిర్ణయాలు అమలు. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**వృషభం:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**మిథునం:** వ్యాపారులకు కొన్ని చోట్ల స్వల్ప నష్ట సూచనలున్నాయి.

**కర్కాటకం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని తెలుసుకుంటారు. ధన వృద్ధి.

**సింహం:** మొండి బకాయిలు వసూలు. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**కన్య:** అనుకోని ధన లాభ సూచనలు. విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది.

**తుల:** సమయస్ఫూర్తితో వ్యవహరిస్తారు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** క్రీడాకారులకు సానుకూలం. ఆశించిన ఫలితాలు ఉంటాయి.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. సకాలంలో పనులు పూర్తి కావు.

**కుంభం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. ధన వృద్ధి.

**మీనం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. నూతన వ్యక్తులతో పరిచయం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 12 మంది ఉత్తమ గురువులుగా ఎంపిక

**ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక**

**5వ తేదీన జరిగే గురుపూజోత్సవం రోజు సన్మానం**

**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రతీ ఏడాది గురుపుజోత్సవం సందర్భంగా ఉత్తమ గురువులను ఎంపిక చేసి వారికి అవార్డులు ప్రధానం చేసి సన్మానం చేసే కార్యక్రమం అనాదిగా కొనసాగుతుంది. ఇందులో భాగంగానే ఏలూరు జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో మొత్తం 12 మంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కాగా 2 రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. వీరందరికీ ఈ నెల 5వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఏలూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగే గురుపూజోత్సవం కార్యక్రమంలో అవార్డులు అందజేయనున్నారు. వివిధ కేటగిరిల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో కొందరిని ఎంపిక చేసి వారికి అవార్డులు ప్రధానం చేయడానికి విద్యాశాఖ అన్ని చర్యలు తీసుకుంది. ఏలూరులోని శనివారపుపేట జడ్పీహెచ్ఎస్‌కు చెందిన జి.శారద, కామవరపుకోట జడ్పీహెచ్ఎస్‌కు చెందిన పి.నాగరాజు, భుజబలపట్నం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన వి.వెంకట రాజారావు, బండివారిగూడెం ఎంపియుపి పాఠశాలకు చెందిన కె.శ్రీనివాసరావు, రంగాపురం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన షేక్ వష్మన్ పాషా, ముసునూరు శిల్క్ నగర్ ఎంపిపి పాఠశాలకు చెందిన కె.బాబూరావు, ఈదర మెయిన్ ఎంపిపి పాఠశాలకు చెందిన ఎం.వేణుగోపాలరావు, ఉప్పాకపాడు ఎంపిపి పాఠశాలకు చెందిన ఏ.శ్రీనివాసరావు, కలరాయనగూడెం ఎంపిపి పాఠశాలకు చెందిన కె.కుటుంబరావు, సీతంపేట ఎంపిపి పాఠశాలకు చెందిన కె.సుబ్బారావు, ఏలూరు శ్రీరామ్‌నగర్ ఎంపిపి పాఠశాలకు చెందిన ఆర్.నాగేంద్ర సింగ్, ఎస్‌కె.పల్లి ఎంపిపి పాఠశాలకు చెందిన వి.ఉదయలక్ష్మిలను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యాశాఖ ఎంపిక చేసింది. వీరందరినీ 5వ తేదీన జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని, జడ్పీ సిఇఓ రవికుమార్, డిఇఓ ఆర్ఎస్. గంగాభవాని, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేస్తారు. అదే విధంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లాకు చెందిన ఇరువురు ఎంపికయ్యారు. బుట్టాయగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పి.శ్రీనివాసరావు, అయ్యప్పరాజుగూడెం ఎంపియుపి పాఠశాలకు చెందిన ఎం.తిరుపతిలు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. వీరిరువురికి ఈ నెల 5వ తేదీన విజయవాడలోని మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీలో గల ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే గురుపూజోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర అధికారులు అవార్డులు అందజేయనున్నారు.

## శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రెండో దశలో 111 ఆలయాలు

### టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** సనాతనధర్మ వ్యాప్తిలో భాగంగా ఎస్‌సి, ఎస్టీ,బిసి మత్స్యకార ప్రాంతాల్లో మతమార్పిడులను అరికట్టేందుకు శ్రీవాణిట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో 111 ఆలయాల నిర్మాణం చేపట్టాలని తీర్మానించినట్లు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఈ ఆలయాలను సమరసత సేవా ఫౌండేషన్ సహకారంతో రెండోదశలో నిర్మించేందుకు ఆమోదించారు. శనివారం ఉదయం తిరుపతిలోని టిటిడి పరిపాలనభవనంలో ఇఓ ఛాంబర్‌లో శ్రీవాణిట్రస్ట్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓ ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 1342 ఆలయాల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని, మొదటి దశలో 502 ఆలయాలను నిర్మించడం జరిగిందన్నారు. రెండో దశలో ఎస్సీ,ఎస్టీ,బిసి మత్స్యకార ప్రాంతాల్లో ఎంపికచేసిన గ్రామాల్లో 10లక్షల రూపాయలు వ్యయంతో ఆలయాల నిర్మాణం జరగనుందన్నారు. వీటిలో శ్రీవారి ఆలయాలు 9, రామాలయాలు 77, హనుమంతుని ఆలయాలు 2, శివాలయాలు 3,గ్రామదేవతల ఆలయాలు 20 ఉన్నాయని వివరించారు. ప్రతిరెండునెలలకోసారి ఆలయాల నిర్మాణంపై సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. నిర్మాణం పూర్తయిన 502 ఆలయాలకు, నిర్మాణం జరగనున్న 111 ఆలయాలకు భజన సామాగ్రి అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని హిందూ ధర్మప్రచారపరిషత్ అధికారులను ఆదేశించారు. ఈ ఆలయాల్లో అర్చకులుగా నియమించేవారికి శ్వేత భవనంలో నిత్యపూజా విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో టిటిడి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఓ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, సమరసత సేవా ఫౌండేషన్ ఛైర్మన్ తాళ్ళూరు విష్ణు, కార్యదర్శి త్రినాథ్, సంయుక్తకార్యదర్శి సునీల్ తదితరులు పాల్గొన్నారు.



భగవంతుడి సేవే పరమావధిగా

## తిరుమలనంబి కైంకర్యం

### అవతారమహోత్సవంలో వరాహమహాదేశికన్

**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** భగవంతుడి సేవే పరమావధిగా భావించి తిరుమలనంబి జీవితం మొత్తాన్ని శ్రీవేంకటేశ్వరస్వామి కైంకర్యానికి అంకితం చేశారని తమిళనాడు శ్రీరంగానికి చెందిన శ్రీమద్ఆండవన్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీవరాహమహాదేశికన్ జీయర్‌స్వామి తెలిపారు. తిరుమలనంబి తాతగారు శ్రీయమునాచార్యుల ఆజ్ఞతో తిరుమలకు వచ్చి పాపవినాశనంతీర్థం నుంచి ప్రతిరోజూ జలాన్ని తీసుకువచ్చి ఏడుకొండలవాడిని అభిషేకించేవారన్నారు. ప్రముఖ వైష్ణవాచార్యులు తిరుమలనంబి 1049వ అవతార మహోత్సవాలు తిరుమలలో ఆలయానికి దక్షిణమాఢవీధిలో ఉన్న తిరుమల నంబి ఆలయంలో శాస్త్రోక్తంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీవరాహమహాదేశికన్ జీయర్‌స్వామి అనుగ్రహభాషణం చేస్తూ తిరుమలనంబి వృద్ధాప్యంలో కూడా పాపవినాశనం నుంచి తీర్థం తీసుకువచ్చే సమయంలో స్వామివారు జాలిపడి అంజనాద్రిలో ఉద్భవింపచేసిన ఆకాశ గంగతీర్థంతో అభిషేకం చేయాలని ఆజ్ఞాపించినట్లు పురాణాల కథనం. సాక్షాత్తు భగవంతుడు భగవద్గీతలో ఉపదేశించిన 700శ్లోకాలను సంగ్రహించి యమునాచార్యులు 32 శ్లోకాలతో గీతార్థ సంగ్రహం పేరుతో గ్రంథం రచించారని చెప్పారు. ఈ శ్లోకాలు బ్రహ్మవిద్యతో సమానమైనవని కొనియాడారు. తిరుపతిలోని జాతీయ సంస్కృత వేదవిశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య చక్రవర్తి రంగనాథన్ కీలకోపన్యాసం చేస్తూ శ్రీవారి కైంకర్యాలు చేసేందుకు తిరుమలనంబి 973వ సంవత్సరంలో తిరుమలకు చేరుకున్నారని తెలిపారు. స్వామివారికి పుష్పకైంకర్యం, మంత్ర పుష్ప కైంకర్యం, వేదపారాయణకైంకర్యం, ఇతర కైంకర్యాలను చేస్తూ తిరుమలలో ఉం టూ తిరుమల నంబి ఆపరభక్తుడిగా నిలిచాడని చెప్పారు. తిరుమలనంబి తనజీవితాన్ని స్వామివారి కైంకర్యానికి అంకితంచేసి వెంకన్న చేత తాత అని పిలిచుకున్నారని, అందుకు తాతాచార్య వంశీయులుగా పేరు వచ్చింది. అంతకుముందు తిరుమలనంబి ఆలయంలో వేడుకగా పూజలు చేసి ప్రసాద నివేదన సమర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలనంబి వంశీయుకులు కృష్ణమూర్తి తాతాచార్యులు, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పురుషోత్తం,తాతాచార్య వంశీయులు పాల్గొన్నారు.

## నేడురాష్ట్ర రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఎన్నికలు

**ప్రభాతవవార్త-ఏలూరు:** ఈ నెల 4వ తేదీన ఏలూరులోని ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి బి.నిల్సన్ పాల్‌బాబు చెప్పారు. జిల్లాలో మొత్తం 21 పదవులకు ఎన్నికలు నిర్వహిస్తుండగా వీటిలో ఒకటి అధ్యక్ష, ఒకటి అసోసియేట్ అధ్యక్షులు, నాలుగు ఉపాధ్యక్షులు, ఒకటి కార్యదర్శి, ఒకటి ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఒకటి క్రీడా మరియు కల్చరల్ కార్యదర్శి, నాలుగు సహాయ కార్యదర్శులు, ఒకటి కోశాధికారి, 7 ఎగ్జిక్యూటివ్ సభ్యుల పదవులకు ఎన్నికలు జరుగుతాయని చెప్పారు.

ఈ ఎన్నికలు ఏలూరులోని ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో గల రెవెన్యూ భవనంలో పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు నిల్సన్ తెలిపారు.

## నవరాత్రులకు మొదలైన క్యూలైన్ల పనులు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** అమ్మలగన్న అమ్మ బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ఈ ఏడాది నిర్వహించే దసరా ఉత్సవాలకు విఘ్నేశ్వర దేవస్థానం నుండి ఇంద్రకీలాద్రి వరకు సాగే భక్తుల క్యూలైన్ల పనులను ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ సమక్షంలో ఆలయ స్థానాచార్యులు శ్రీవిష్ణుభట్ల శివప్రసాద శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో ఈవో'తో పాటు ఆలయ ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఎఈఈ బొప్పన అశోక్ బాబు, ఇంజనీరింగ్ సిబ్బంది, అర్చకులు ఉండి శ్రీను పాల్గొన్నారు.

- నిత్యన్నదాన విరాళం : శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి పశ్చిమ గోదావరి జిల్లా, గోపాలపురంకు చెందిన సుతావల్లి రమ్య సత్య వాసవి శ్రీజ కుటుంబసభ్యులతో సహా ఆలయ అధికారులకు రూ.1,69,037/-లు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు



వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

## ఏలూరు జైల్లో భద్రతకు పటిష్ట చర్యలు : ఎస్పీ

- 33 సిసి కెమెరాలు, రక్షణ గోడ చుట్టూ సోలార్ ఫినిషింగ్‌కు ప్రతిపాదన

- జిల్లా జైల్లో వార్షిక సమీక్షలో ఎస్పీ శర్మ వెల్లడి

**ప్రభాతవార్త-ఏలూరు:** జిల్లా జైలులో కట్టుదిట్టమైన భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పించి పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు ఏలూరు జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ అన్నారు. శనివారం ఏలూరులోని కోటదిబ్బ ప్రాంతంలో గల జిల్లా కారాగారాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా పరిశీలించి జైలు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జైలును పరిశీలింఇచ కల్పించాల్సిన అదనపు సదుపాయాలు కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదించాలని సూచించారు. ఎస్పీ శర్మ మాట్లాడుతూ జైల్లో ఇప్పటి వరకు 16 నిఘా కెమేరాలు వున్నాయని, మరో 33 కెమేరాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని జైలు అధికారులకు సూచించారు. అలాగే జైలు ప్రాంగణంలోని 24 అడుగుల ఎత్తులో వున్న రక్షణ గోడ చుట్టూ సోలార్ ఫినిషింగ్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. జైలు రూఫ్‌తో కలిసి జైలు నాలుగు దిక్కులా కనిపించే విధంగా రొటేట్ లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని దాని వల్ల జైలుకు మరింత రక్షణ ఏర్పడినట్లవుతుందన్నారు. జైలుకు రక్షణగా వుండే సిబ్బందిలో 7 గురు తక్కువగా వుండటంతో ఆ సిబ్బందిని కూడా త్వరితగతిన భర్తీ చేయాలని జైలు అధికారులకు సూచించారు. జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీల మానసిక స్థితిని గురించి ఎప్పటికప్పుడు నిఘా వుంచి వారికి కౌన్సెలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జైల్లో నేరాలకు పాల్పడి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలతో ఎస్పీ నేరుగా మాట్లాడారు. ఈ సమావేశంలో ఏలూరు ఇన్‌ఛార్జి డిఎస్పీ జీవిఎస్.పైడేశ్వరరావు, ఏఆర్ డిఎస్పీ కృష్ణంరాజు, సూపరింటెండెంట్ సిహెచ్‌ఆర్‌వి.స్వామి, జైలర్లు కె.వెంకట రెడ్డి, కె.శ్రీనివాసరావు, డిప్యూటీ జైలర్లు కె.సత్యనారాయణ, బి.సంపత్ కుమార్ రెడ్డి, ఏఆర్ ఆర్ఐ కృష్ణంరాజు, ఏలూరు వన్‌టౌన్ ఎస్ఐ రామకృష్ణ, జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# శ్రీకాళహస్తిలో లోక కల్యాణం కోసం

## వినాయక హోమాలు, పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** లోక కళ్యాణార్థం ప్రతి ఏడాది ఇక్కడి బేరివారి మండపం వద్ద నిర్వహించే వినాయక చవితి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వినాయక హోమాలు శనివారం భక్తి శ్రద్దలతో నిర్వహించారు.రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ సారధ్యంలో ఇక్కడ భారీ ఎత్తున నవగ్రహ హోమాల్ని ఏర్పాటు చేశారు. 1994 నుంచి ఇక్కడి బేరివారి మండపం వద్ద హోమాలు నిర్వహించటం ఆనవాయితి. పంటలకు నిలయమైన జిల్లాలోని తూర్పు మండలాల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు పండాలని గాదులు నిండాలని, ప్రజలు అభివృద్ధి పథంలో నడవాలని హోమాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం నుంచి బేరివారి మండపం వద్ద భారీ ఎత్తున రెండు హోమ గుండాలను ఏర్పాటు చేసి వేదపండితులు పర్యవేక్షణలో ప్రత్యేకంగా రప్పించిన వేదపండితుల వేదఘోషతో పట్టణం దద్దరిల్లింది. హోమాల పొగతో పునీతమైంది.ఈ ప్రాంతాల్లో ఓ వైపు వర్షాభావం మరో వైపు రైతులకు గిట్టుబాటు ధరల్లేక తల్లడిల్లుతున్నారు. ఈ పరిస్థితిల్లో ప్రకృతిని పూజించటమే శరణ్యంగా హోమాలు నిర్వహిస్తున్నారు. సాధారణంగా వర్షాల కోసం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వరుణ జపం నిర్వహించటం ఆనవాయితి. సాంప్రదాయబద్ధంగా ఈ జపాన్ని నిర్వహించటం మృత్యుంజయ ఆలయం వద్ద అభిషేకం నిర్వహిస్తే వర్షాలుసమృద్ధిగా కురుస్తాయనే నమ్మకం ఈ ప్రాంతాల్లో ఉంది. శనివారం పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపం వద్ద వినాయక హోమాల్ని నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు జరిపి వినాయకుని ప్రార్థించారు.ఈ కార్యక్రమాలకు బిజెపి నాయకులు కార్యకర్తలు సహాకరించారు. పట్టణ ప్రముఖులు హాజరై వినాయకుని ప్రార్థించారు. ఉదయం నుంచి హోమాలు నిర్వహించి మధ్యాహ్నం పూర్ణాహుతి గావించారు. నిలువెత్తు వినాయకునికి పూజలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో కోలా.విశాలాక్షి, కోలా.బాలాజీ, బిజెపి నాయకులు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. సహాపంక్తి భోజనాలు: వినాయక హోమాల సందర్భంగా బేరివారి మండపం వద్ద కోలా ఆనంద్ సారధ్యంలో భారీ ఎత్తున సహాపంక్తి భోజనాల్ని ఏర్పాటు చేశారు. వేలాది మందికి ఇక్కడ భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ట్రాఫిక్‌ను మధ్యాహ్నం వరకు వివిఎంసి సర్కిల్ నుంచి అనుమతించలేదు.ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించటంలో పట్టణ సిఐ అంజూ యాదవ్, ట్రాఫిక్ నిర్వాహకులు రియాజ్‌బాషా, జనార్ధన్ నాయుడు వారి సహాచరులు పర్యవేక్షించారు. పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రతిరోజూ అన్నదానాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం చాలా చోట్ల నిమజ్జనం కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. హోమాల్లో పాల్గొన్న ధర్మకర్తల మండలి.. శ్రీకాళహస్తిలో నిర్వహిస్తున్న బేరివారి మండపం వినాయక చవితి సంబరాల్లో భాగంగా శనివారం నిర్వహించిన హోమాలు అభిషేకాల్లో శ్రీకాళహస్తి ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు పాల్గొన్నారు. లోకకళ్యాణార్థం నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయం అన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని బహిష్కరిస్తున్నట్లు

## ఎపిటిఎఫ్ ప్రకటన

**విజయవాడ,సెప్టెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య(ఏపీటీఎఫ్) ఈ నెల5న టీచర్స్‌డేని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. ఆ రోజున జరిగే ప్రభుత్వ సత్కారాలు, సన్మానాలను తిరస్కరించాలని పిలుపును ఇచ్చింది. ఆ మేరకు ప్రకటన విడుదల చేసింది.అక్రమ నిర్బంధాలు,బైండోవర్లు వంటి చర్యలు ద్వారా ఉపాధ్యాయుల ఆందోళనలను అణచివేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. సొంత ఫోన్లలో ఫోటోలతో హాజరు వేసేలా ఒత్తిడి చేస్తున్నారని పేర్కొంది.సీపీఎస్ రద్దు హామీని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఏపీటీఎఫ్ ఆరోపించింది.ప్రభుత్వం వైఖరిని తాము ఖండిస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ సీపీఎస్‌ను రద్దు చేసి తీరాల్సిందేనని ఏపీటీఎఫ్ కోరింది. ఏపీటీఎఫ్ బాటలో మరి కొన్ని ఉపాధ్యాయ సంఘాలు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## సాగునీటి ప్రాజెక్టుల గేట్లు రిపేర్‌లో ఉన్నది వాస్తవమే : మంత్రి అంబటి



**విజయవాడ,సెప్టెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టు ల గేట్లు అయిదారేళ్ళగా రిపేర్‌లో ఉన్న మాట వాస్తవమేనని ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రాజెక్టు ల గేట్లు కాదు కదా,చిన్న మరమ్మత్తులున్నా నిర్లక్ష్యం చేసారన్నారు.చిల్లిగవ్వ కుడా చంద్రబాబు ప్రాజెక్ట్‌లకు విడుదల చేయలేదన్నారు.గుండ్లకమ్మ గేట్లు కూరుకుపోవడం వల్ల 700ల క్యూసెకు ్కల మేర నీరు వృథాగా సముద్రంలో కలసిపోతుందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలపై అంబటి రాంబాబు తీవ్ర స్థాయిలో స్పందించారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రాజెక్టులకున్న సమస్యలు,మరమ్మత్తులపై దృష్టి పెట్టారన్నారు.తమ ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్ట్‌ల సేఫ్టీ పట్ల తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అంబటి రాంబాబు అన్నారు.గుండ్లకమ్మ ప్రాజెక్ట విషయంలో విపక్షాలందంతా రాద్ధాంతమన్నారు.గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేటు కూరుకుని పోవడం వల్ల నీరు సముద్రంలోకి చేరుతుందన్నారు.నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున గత రెండు రోజులుగా స్టాప్‌లాక్ ఏర్పాటు చేయలేక పోయామన్నారు.కొన్ని గేట్లు బాగోలదని అధికారులు ఇప్పటికే నివేదిక ఇవ్వడంతో మరమ్మత్తులకు అనుమతిని ఇచ్చామన్నారు. గేట్లు బాగుచేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.అవసరమైతే నాగార్జునసాగర్ నీటితో రిజర్వాయర్ నింపుతామన్నారు. కొందరు కావాలనే అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారన్నారు.అయిదారేళ్ళ నుంచి తుప్పు పట్టడం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందన్నారు.రెండు గేట్లు బాగోలేకపోవడంతో ఇప్పటికే స్టాప్ లాక్స్ ఏర్పాటు చేసామని మంత్రి అంబటి రాంబాబు తెలిపారు.గత ప్రభుత్వం డ్యాం సేఫ్టీకోసం ఎటువంటి వ్యయం చేయలేదన్నారు.రాజకీయంగా ఈ విషయాన్ని వాడుకోవాలని చూడటం సరికాదన్నారు.తను అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేకపోయిన చంద్రబాబు ఇప్పుడు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు,పులిచింతలలో కూరుకుని పోయిన గేట్లు రిపేర్ చేస్తున్నామన్నారు.

పిడుగుపాటు బాధితునికి

## పునర్జన్మనిచ్చిన వైద్యులు

దేశంలో రెండవ కెరోనా పెరాలసిస్ కేసు నమోదు

అరుదైన వ్యాధి నుండి కోలుకున్న రైతు

**గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తూ పిడుగుపాటుకు గురై రెండుకాళ్ళు,చేతులు చచ్చుబడిపోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రైతుకు మెరుగైన వైద్యం అందించి గుంటూరు న్యూరో సర్జన్ డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి రోగికి పునర్జన్మ ప్రసాదించారు.వివరాల్లోకెళితే ప్రకాశం జిల్లా పాతమాగులూరుకుచెందిన 36ఏళ్ళ సంగటి వెంకటరెడ్డి తన పొలంలో పనిచేస్తుండగా ఆయనకు అతి సమీపంలో పిడుగుపడటంతో కాళ్ళు,చేతులు చచ్చుబడిపోయి అపస్మారక స్థితికి చేరుకున్నాడు.బాధితుడ్ని గమనించిన అతని సోదరుడు నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌కి తరలించి చికిత్స చేయించినా ఫలితం లేకపోయింది.మెరుగైన వైద్యంకోసం వెంకటరెడ్డిని గుంటూరు కొత్తపేటలోని బ్రింద న్యూరో సెంటర్‌కు తరలించగా అక్కడి సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి రోగిని పరీక్షించి ఛాతిపై కెరోనా గ్రాఫిక్ మార్కింగ్ గాయాల ఆధారంగా అత్యంత అరుదైన కెరోనా పెరాలసిస్ వ్యాధి సోకినట్లు నిర్ధారించారు.రోగికి సుదీర్ఘకాలంపాటు మెరుగైన వైద్యమందించి రోగి పూర్తిగా కోలుకునేట్లు చేశారు.ఈ సందర ్భంగా బ్రింద ఆస్పత్రిలోఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ హనుమ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పిడుగుపాటు షాక్‌కు గురై శరీరం చచ్చుబడిపోయిన కొందరు తమ కిక చికిత్స లేదనుకొని మంచానికే పరిమితమై జీవశ్చవంలా బ్రతుకులు వెళ్ళదీస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.వెంకటరెడ్డి విషయంలో పిడుగుపాటు వల్ల విడుదలైన విద్యుత్ వెన్నెముకలోకి ప్రసరించి అధికమొత్తంలో అడ్రినల్ హార్మోన్లు విడుదలై అకస్మాత్తుగా రెండు కాళ ్ళ చేతులు చచ్చుబడ్డాయన్నారు.అరుదైన వ్యాధి సోకినట్లు నిర్ధారించి మెరుగైన చికిత ్స అందించగా ఆయన పూర్తిగా కోలుకొని సాధారణ స్థితికి చేరుకున్నట్లు వివరించారు.ఇది దేశంలో నమోదైన రెండవ రాష్ట్రంలో తొలి కెరోనా పెరాలసిస్ కేసని వెల్లడించారు.అరుదైన ఈ కేసును అంతర్జాతీయ మెడికల్ జర్నల్స్‌కు పంపనున ్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కోలుకున్న వెంకటరెడ్డి వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.



## ప్రజలకు స్వామివారి ఆశీస్సులుండాలి

### శ్రీవారిసేవలో రాష్ట్రమంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ



**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలకు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులుండాలని ప్రార్థించినట్లు రాష్ట్ర సాంఘికసంక్షేమశాఖ, సమాచార పౌరసంబంధాలశాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు. శనివారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనంద నిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయానికి ఎదురుగా ఉన్న అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

## కాణిపాకంలో బ్రహ్మోత్సవాలకు తరలివచ్చిన భక్తులు

**కాణిపాకం, సెప్టెంబర్ 3 ప్రభాత వార్త:** కాణిపాకం శ్రీవర సిద్ధి వినాయక స్వామి అలయం శనివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. సాధారణంగా వారాం తపు రోజుల్లో ఆలయంలో తీవ్ర స్థాయిలో భక్తుల రద్దీ వుంటుంది.

भारतीय खाद्य निगम | FOOD CORPORATION OF INDIA
16-20, బారాఖంబా లేన్, న్యూఢిల్లీ-110001
Azadi Ka Amrit Mahotsav

**నియామక ప్రకటన**

దేశం యొక్క ఆహార భద్రతకు భరోసాను ఇస్తున్న అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (FCI) దేశవ్యాప్తంగా విస్తరించియున్న అన్ని డిపోలు మరియు కార్యాలయాలలో ఖాళీలను భర్తీ చేసేందుకు నిర్దేశపరచబడిన అర్హతలు, వయస్సు, అనుభవం మొదలగు వానిని సంతృప్తిపరచు అర్హత గల అభ్యర్థుల నుండి జోనల వారీగా నాన్-ఎగ్జిక్యూటివ్‌ల నియామకం కోసం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులను ఆహ్వానించుచున్నది.

1. అభ్యర్థులు FCI వెబ్‌సైటు యొక్క ప్రధాన పేజీ క్రింద గల "కరెంట్ రిక్రూట్‌మెంట్"లో దరఖాస్తు చేయవలెను. ఇందుకోసం FCI వెబ్‌సైటు https://fci.gov.in కి వెళ్లవలెను.
2. అర్హతా నియమావళి, రిజర్వేషను, వయస్సు మొదలగు వాటి కొరకు అభ్యర్థులు తేదీ 03.09.2022 నాటి 'ఎంప్లాయ్‌మెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్'లో ప్రచురించబడిన సవివర ప్రకటనను లేదా FCI వెబ్‌సైటు https://fci.gov.in ను చూడవచ్చును.
3. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు ఫారం సమర్పణ 06.09.2022న ఉ.10.00 గం.ల నుండి ప్రారంభమవుతుంది, ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది 05.10.2022న 16.00 గం.లుగా ఉంటుంది.

राष्ट्र के खाद्य सुरक्षा प्रहरी

సాధారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తారు. అలా నిర్వహించిన అనంతరం ఎవరైతే ఆపరేషన్లు చేయించుకున్నారో.. వారి దగ్గరకు ఏఎన్ ఎంలు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటారు. ఇక్కడ కూడా ఆపరేషన్ అనంతరం ఏఎన్ఎంలు మరణించిన వారి దగ్గరికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోగా.. వారికి వాంతులు, విరేచనాలు కావడంతో వారిని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించారు. ఇబ్రహీంపట్నంలో ప్రత్యేకంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపును ఆగస్టు 25న నిర్వహిం చగా.. ఆగస్టు 26న చేవేళ్లలోనూ.. ఆగస్టు 27న మరోప్రాంతంలో కూడా నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో ఆప రేషనున నిర్వహించిన వైద్యుడే ఇక్కడ కూడా ఆపరేషన్లను నిర్వహించారు. అయితే ఆ రెండు ప్రాంతాల్లోనూ



ఎటువంటి ఘటనలు జరగలేదు. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నంలో ఆపరేషన్స్ జరిగిన తీరును.. పరిస్థితులను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి విచారణ కమిటీ తన నివేదికను సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు సంబంధించిన టార్గెట్లను సైతం వైద్య, ఆరగ్య శాఖ తొలగించింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లపై రాష్ట్రంలో అవగాహన పెంచిన వైద్య, ఆరోగ్య శాఖ స్వచ్ఛందంగా వచ్చి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునేలా చైతన్యం తీసుకొచ్చారు.

# ప్రాణాలు హరిస్తున్న ఆపరేషన్లు!

**నాగమణీంద్ర పల్లాపు**

పిల్లలు పుట్టకుండా చేయించుకునే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందారు. ఆగస్టు 25న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం(కమ్యూనిటీ హెల్త్ సెంటర్)లో జరిగిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనను రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందడంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటించింది. ఘటనపై పూర్తి విచారణ జరిపి వారంరోజుల్లో నివేదిక ఇవ్వాలని వైద్య, ఆరోగ్య శాఖను ఆదేశిస్తూ పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు నేతృత్వంలో 5 మంది సభ్యులతో విచారణ కమిటీని నియమించింది. విచారణ కమిటీ తన నివేదిక ఇచ్చే లోగా.. మరణించిన బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల నష్టపరిహారం అందించడమే కాకుండా వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని.. వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువును చెప్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ప్రభుత్వం ఏమి ప్రకటించినా.. మరణించిన వారిని తీసుకురాలేదు కదా అని బాధిత కుటుంబాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మహిళలు మరణించడం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు జరగలేదు. దేశంలో ఇప్పటి వరకు ఒక్కసారి మాత్రమే ఝార్ఖండ్ రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ జరిగిన తరువాత మహిళలకు ఇన్ఫెక్షన్ అయి 13 మంది మరణించారు. దేశంలో ఇది మినహా ఇప్పటి వరకు కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మరణించి దాఖలాలు లేవని వైద్యులు చెబుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ల్ కూడా ఇలాంటి ఘటనలు జరగలేదు. సాధారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలోనూ ఎవరూ చనిపోలేదని వైద్యులు చెబుతున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందిన ఘటనపై ప్రభుత్వం విచారణ కమిటీని నియమించింది. వారం రోజుల్లో నివేదికను ఇవ్వాలని ఆదేశించింది. ఇబ్రహీంపట్నం ఘటనపై నిష్పాక్షిక విచారణ ఫోరెన్సిక్ నివేదిక వచ్చాక తుది రిపోర్ట్ విడుదల చేస్తామని కమిటీని లీడ్ చేస్తున్న పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు 12 లక్షల కుటుంబ నియంత్రణ



ఆపరేషన్లు జరిగాయన్నారు. రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఇందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఫోర్సెనిక్ నివేదిక వచ్చాక తుది రిపోర్ట్‌ను ప్రభుత్వానికి, ప్రభుత్వ అనుమతితో మీడియాకు అందజేస్తామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కుటుంబ సంక్షేమం కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. కమిటీ ఇప్పటికే విచారణను పూర్తి చేసి తన నివేదికను రూపొందించినట్టు తెలిసింది. ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదికను సమర్పించనుంది. కమిటీ విచారణలో భాగంగా ఆపరేషన్ జరిగిన ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఘటన జరిగిన రోజున విధుల్లో ఉన్న సిబ్బందిని విచారించింది. అలాగే ఆపరేషన్ చేసుకున్న వారితో మాట్లాడింది. మరణించిన వారి కుటుంబ సభ్యులతో కూడా విచారణ కమిటీ సభ్యులు మాట్లాడారు. ప్రస్తుతం కొందరు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా వారితో కూడా కమిటీ సభ్యులు మాట్లాడి వివరాలను సేకరించారు. అయితే ఆపరేషన్ చేసిన తీరు ఆపరేషన్ థియేటర్ పరిస్థితులు.. అక్కడ ఉండాల్సిన పరికరాల స్టెరిలైజేషన్‌పై అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో కమిటీ వాటిపై దృష్టి పెట్టింది. కమిటీ విచారణలోఆపరేషన్ జరిగిన థియేటర్‌లో సప్లోఫోకస్ అనే బ్యాక్టీరియా ఫామై నట్టు కమిటీ ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్టు తెలిసింది. మరణించిన నలుగురికి ఈ బ్యాక్టీరియాతో ఇన్ఫెక్షన్ అయినట్టు కమిటీలోని వైద్యులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ఈ ఇన్ఫెక్షన్ సోకలేదని కమి టీ గుర్తించినట్టు సమాచారం. అయితే సాధారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం ప్రత్యేక క్యాంపులను నిర్వహి స్తారు. అలా నిర్వహించిన అనంతరం ఎవరైతే ఆపరేషన్లు చేయించుకున్నారో వారి దగ్గరకు ఏఎన్ఎంలు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటారు. ఇక్కడ కూడా ఆపరేషన్ అనంతరం ఏఎన్ఎంలు మరణించిన వారి దగ్గరికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులును తెలుసుకోగా వారికి వాంతులు, విరేచనాలు కావడంతో వారిని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించారు. ఇబ్రహీంపట్నంలో ప్రత్యేకంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపును ఆగస్టు 25న నిర్వహించగా.. ఆగస్టు 26న చేవేళ్లలోనూ ఆగస్టు 27న మరోప్రాంతంలో కూడా నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో ఆపరేషన్లు నిర్వహించిన వైద్యుడే ఇక్కడ కూడా ఆపరేషన్లను నిర్వహించారు. అయితే ఆ రెండు ప్రాంతాల్లోనూ ఎటువంటి ఘటనలు జరగలేదు. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నంలో ఆపరేషన్స్ జరిగిన తీరును.. పరిస్థితులను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి విచారణ కమిటీ తననివేదికను సిద్ధం చేసినట్టుతెలుస్తోంది. తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు సంబంధించిన టార్గెట్లను సైతంవైద్య, ఆరోగ్య శాఖ తొలగించింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లపై రాష్ట్రంలో అవగాహన పెంచిన వైద్య, ఆరోగ్య శాఖ స్వచ్ఛందంగా వచ్చి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునేలా చైతన్యం తీసుకొచ్చారు. అయితే సాధా రణంగా నిర్వహించే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లతోపాటు ప్రత్యేకంగా క్యాంపులను ఏర్పాటు చేసివాటిల్లో ఆపరేషన్లను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి ప్రత్యేక క్యాంపునే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. అయితే సాధారణంగా ఇలాంటి ప్రత్యేకక్యాంపులను ఏర్పాటు చేస్తే ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించి వారిని ఆపరేషన్‌కు ఒప్పించి తీసుకొని వస్తారు. ఆగస్టు25న కూడా అలాగే ఇష్టపూర్వకంగానే ఆపరేషన్ చేయించుకోవడానికి వచ్చిన మహిళలుఉన్నారు. ప్రత్యేక క్యాంపు రోజు 34 మందికి ఆపరేషన్లు చేశారు. ఆపరేషన్లు చేసిన అనంతరం అందరూ కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా సాధారణంగానే ఇళ్లకు వెళ్లిపోయారు. ఇంటికి వెళ్లిన తరువాత కొందరికి ఆరోగ్య సమస్యలు వచ్చాయి. దీంతో వారు ప్రైవేటు హుటాహుటినా ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో రెండు రోజులు చికిత్స పొందుతూ ఇద్దరు మహిళలు మృతి చెందారు. మరో ఇద్దరు మరుసటి రోజు మరణించారు. దీంతో ప్రభుత్వంవెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించడంమిగిలిన వారికి వైద్య చికిత్సలు అందించడానికి చర్యలుతీసుకుంది. దీంతోపాటు ప్రజారోగ్య సంచాలకుడి నేతృత్వంలో విచారణ కమిటీని సైతం నియమించింది. కమిటీతన విచారణను దాదాపు పూర్తి చేసింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారిలో లక్షలో ఒకరు, ఇద్దరికి అయి ఫెయిలై తిరిగి పిల్లలు పుట్టేసందర్భాలు ఉంటాయి తప్పఆపరేషన్ వికటించిన సందర్భాలు లేవు. కానీ ఇబ్రహీంపట్నం క్యాంపులో నిర్వహించికుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మరణించడం చాలాదురదృష్టం. ఆపరేషన్లు వికటించడంపై పలుఅనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ●

# గంట కట్టేదెవరు?

బీహార్

**ఎ.వి.వి ప్రసాద్**

ఒకవంక దేశమంతా వినాయక చవితి వేడుకల్లో మునిగితేలుతున్నవేళ.. గత బుధవారం ఒక ప్రత్యేక అతిథి పట్నాలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇంటికి వచ్చారు. ముందే ప్రకటించిన పర్యటన కావడంతో ఆ అతిథికి స్వాగత సత్కారాలు చాలా ఘనంగానే లభించాయి. పట్నాలో చాలాచోట్ల ఆ అతిథికి స్వాగతం పలుకుతూ భారీ హోర్డింగ్‌లు కూడా వెలిసాయి. ముఖ్యమంత్రితోపాటు డిప్యూటీ సిఎం తేజస్వి యాదవ్, జెడియు, ఆర్‌జెడి నాయకులు ఆ అతిథికి పూలమాలలతో, శాలువలతో భారీగానే ఆదరాభిమానాలను ప్రదర్శించారు ఆయనే తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్. గల్వాన్ లోయలో అమరులైన ఐదుగురు సైనికుల కుటుంబాలకు, సికిందరాబాద్ అగ్నిప్రమాదంలో మరణించిన 12 మంది బీహార్ కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడానికి సిఎం కెసిఆర్ పట్నావచ్చారు. ఆయన పర్యటన వెనుక ప్రధాన ఉద్దేశంఅదే. అయితే ఆ పర్యటనను తన 'రాజకీయ మిషన్'కు సహజంగానే చాలా బాగా ఉపయోగించుకున్నారు ఆయన. ఆర్థిక సాయం పంపిణీ తర్వాత నితీష్‌తో కలిసి కెసిఆర్ నిర్వహించిన 'మీడియా మీట్' దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడానికి మళ్లీ బాగానే ఉపయోగించింది. ఆ సమావేశంలో కెసిఆర్ చేసిన కొన్ని ప్రకటనలు మళ్లీ పెద్ద సంచలనమే సృష్టించాయి. ఆయనకు కావలసింది కూడా అదే. అయితే నితీష్‌కు అది కొంచెం ఇబ్బందిగానే కనిపించింది. కెసిఆర్ తాను చేయదలచిన ఆర్థిక సాయం అందించి వెళ్లిపోతే నితీష్‌కూడా ప్రశాంతంగా కనిపించేవారు. కానీ కెసిఆర్ మీడియా మీట్‌లో కొత్త ఫ్రంట్ గురించి, వచ్చే లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తమవడం గురించి ప్రధానంగా ప్రస్తావించడంతో ఒకదశలో నితీష్‌కు ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడి సమావేశం నుంచి లేవబోతుంటే, చేయిపుచ్చుకొని ఆయన్ని కెసిఆర్ కూర్చోబెట్టడం కనిపించింది. అలా రెండుమూడుసార్లు ఆయనలేవబోవడం, ఈయన కూర్చోబెట్టడం అన్ని ఛానళ్లు లైవ్‌లో చూపించాయి. జర్నలిస్టులు ఫ్రంట్‌పై ప్రశ్నల వర్షం కురిపించే సరికి కెసిఆర్ ఏదో సమాధానాలైతే ఇచ్చారుగాని వాటిలో స్పష్టత ఉన్నట్లు కనిపించలేదనే పలువురు వ్యాఖ్యానించారు. ముఖ్యంగా 'మీఫ్రంట్‌కు ప్రధాని అభ్యర్థి ఎవరు? అని పలువురు మీడియా ప్రతినిధులు గుచ్చి గుచ్చి ప్రశ్నించారు గాని, ఆ ప్రశ్నలకు నితీష్ చాలా ఇబ్బందిపడినట్లు, ఇరుకునపడినట్లే కనిపించింది. ఎందుకంటే ప్రధాని అభ్యర్థిగా ఎన్నికల తెరపైకి రావాలని నితీష్ చాలాకాలం నుంచే భావిస్తున్నారు. అందుకుకొన్ని ప్రయత్నాలు జరి గాయి కూడా.



కెసిఆర్

గతంలో ఆశించిన ఫలితాలు లభించని నితీష్ ఈసారి సమీకరణాలు మార్చేపనిలో ఉన్నారు. కెసిఆర్ పట్నారావడానికి ముందు రోజు తేజస్వియాద వ్ నితీష్‌తో సుదీర్ఘంగా చర్చించారనీ, కొన్ని ప్రతిపాద నలు చేశారనీ వినిపించింది. ప్రధాని అభ్యర్థిగా నితీష్ పేరు ప్రతిపాదించాలనీ, సమావేశంలో ఒక ప్రకటన చేయాలని కూడా అనుకున్నారు. ఆర్జేడీ చీఫ్ అయిన లాలూయాదవ్ ఇదేవిషయాన్ని కాంగ్రెస్‌తో అప్పటికప్పుడు చర్చించారని కూడా తెలిసింది. నితీష్ ఆలోచనల్లోని ఫ్రంట్‌లో కాంగ్రెస్ కూడా ఉంటుంది. కానీ కెసిఆర్ ప్రతిపాదిస్తున్న ఫ్రంట్ బిజెపిరహిత, కాంగ్రెస్ రహితంగా ఉంటుంది. ఇద్దరి ఆలోచనల్లోను చాలా తేడాఉంది. బీహార్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ఒక భాగస్వామి. అందువల్ల కాంగ్రెస్‌లేని ఫ్రంట్ అనే ఆలోచన నితీష్ చేయకపోవచ్చు. ఆవిషయం కెసిఆర్‌కూ తెలిసినదే. అయినాగాని ఆయన బిజెపిలేని, కాంగ్రెస్‌లేని ఫ్రంట్ అనే ఆలోచన ప్రతిపాదించారు. పైకి ప్రకటించకపోయినా, తాను ప్రతిపాదించే ఫ్రంట్‌కునాయకత్వం వహించాలనే ఆలోచన కెసిఆర్‌కు ఎప్పటి నుంచో ఉంది. కానీ దానిని ఎంతమంది బలపరుస్తారన్నదే సందేహం. అందుకే దానిని ఆయన బహిరంగంగా ఇంకా ప్రకటించడం లేదు. నితీష్ ఆలోచనల్లోని ఫ్రంట్‌ను బలపరిస్తే మళ్లీ కాంగ్రెస్‌ను ఆమోదించవలసి వస్తుంది. తమ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు సాధ్యంకాదుగనుక జాతీయ ఫ్రంట్‌లో కూడా కాంగ్రెస్ ఉండరాదని ఆయన భావిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇలా ఫ్రంట్ విషయంలో నితీష్ ఆలోచనలు వేరు, కెసిఆర్ ఆలోచనలువేరు. జాతీయ ఫ్రంట్ విషయంలో మమతా బెనర్జీ, కేజ్రీవాల్ వంటి మరికొందరు ప్రతిపక్ష ముఖ్యమంత్రుల ఆలోచనలు కూడా వేర్వేరు. అవన్నీ ఇంకా చాలా మార్లు చర్చించవలసిన అంశాలు. కానీకెసిఆర్‌తో కలిసి ఏదైనా ఒక ప్రతిపాదనకు కట్టుబడితే దాని గురించి దేశమంతా ప్రచారమైపోతుంది. గనుక సమావేశంలో నితీష్ కిమ్మనకుండా ఉండిపోయినట్లు కనిపిస్తుంది. కొత్త ఫ్రంట్ గురించి మాట్లాడినవన్నీ కెసిఆర్ ఆలోచనలే. వాటిలో ఎన్నిటికి నితీష్ కలిసివస్తారో ఇప్పటికైతే తెలీదు. కొత్త ఫ్రంట్ అనేది ఏ రూపంలో ఉంటుందో, దానిలో ఏ పార్టీలు భాగస్వాములుగా ఉంటాయో ఇంకా స్పష్టతలేదు. కెసిఆర్ ప్రయత్నిస్తున్నట్లే మిగిలిన ప్రతిపక్ష సిఎంలు కూడా ఎవరి ఆలోచనలతో వారు ఉన్నారు. ఒక ఫ్రంట్ అంటూ రూపుదిద్దుకొంటే, దానినాయకత్వం ఆ తర్వాత చర్చించే విషయం గనుక, దానిపై ఒకస్పష్టత రావడానికి మరి కొంత సమయం పట్టవచ్చు. కొత్త ఫ్రంట్‌లో కాంగ్రెస్ ఉండాలని మిగిలిన వారు ప్రతిపాదిస్తే కెసిఆర్ రాజీ అయినా పడాలి, లేకుంటే ఆఫ్రంట్‌కు దూరంగానైనా ఉండాలి. అప్పుడు ఈ ప్రయత్నాలన్ని వృథానే అవుతాయి. ఎన్నికలకు ఇంకా చాలా వ్యవధి ఉన్నది గనుక రాబోయేరోజుల్లో ఈ ప్రయత్నాలకు ఒక స్పష్టమైన రూపం ఇవ్వడానికి కెసిఆర్ కూడా ప్రయత్నించవచ్చు. ఈలోగా పిల్లి మెడలో ఎవరు గంట కట్టాలనే దానిపైనే చర్చలు సాగుతూంటాయి. ఎవరి గంట వారిదే అవుతుందో, అందరూ కలిసి ఒకే గంట కడతారో చూడవలసి ఉంది. ●

# సోవియట్‌కు మహానేత 'గోర్బచేవ్'

రష్యా

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో అత్యంత జనాదరణ పొందిన వ్యక్తి, దౌత్యవేత్తగాను, రాజకీయ నేతగాను, ఒక సంయుక్త కూటమి దేశాన్ని సమర్ధవంతంగా నిర్వహించిన ప్రజానేతగా ఒక కమ్యూనిస్టు ఉద్యమనేతగా ఖ్యాతినార్జించిన నేత అస్తమించాడు. సోవియట్ రష్యా కూటమిలో కొత్త తరం ప్రారంభం అయింది. కూటమి విచ్ఛిన్నం కాకుండా సంయుక్త దేశంగానే కొనసాగేందుకు చేసినకృషి, ప్రపంచదేశాలతోపాటు అటు అమెరికాతో కూడా సామరస్యవాతావరణంలో చర్చలు జరిపిన నేతగా సోవియట్ యూనియన్ చిట్టచివరి అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్ చరిత్రలో నిలిచిపోయారు. ప్రపంచంలోనే అతిపెద్ద కమ్యూనిస్టు దేశం గోర్బచేవ్ రాజీనామాతో విచ్ఛిన్నం అయింది. 15 స్వతంత్ర రిపబ్లిక్ దేశాలుగా ఆవిర్భవించాయి. ఆర్మేనియా, అజర్‌బైజాన్, బెలారస్, ఎస్టోనియా, జార్జియా, కజకిస్తాన్, కిర్గిస్థాన్, లాత్వియా, లిథువేనియా, మాల్డోవా, రష్యా, తజికిస్థాన్, తుర్క్‌మెనిస్థాన్, ఉక్రెయిన్, ఉజ్బెకిస్థాన్‌లు స్వయంప్రతిపత్తి ఉన్న దేశాలుగా ప్రకటించుకున్నాయి. అప్పటినుంచి అదే స్థాయిలో కొనసాగుతూ ప్రపంచ దేశాలతో సంబంధాలు నెరపుతున్నాయి. ఉప్పునిప్పుగా కొనసాగిన అమెరికా మాత్రం ప్రపంచంలోనే సూపర్‌పవర్‌గా ఎదిగింది. 1991 డిసెంబరు 25తో సంయుక్త సోవియట్ కూటమి విచ్ఛిన్నానికి బీజం పడింది. అదేరోజు గోర్బచేవ్ రాజీనామా కూడా చేయడం అందరికీ తెలిసిందే. అంతకుముందు అదే ఏడాది ఆగస్టులో తిరుగుబాటు ప్రయత్నం జరిగినా అది విఫలం అయింది. ప్రపంచంలో ఒకవైఫల్య రాజ్యంగా సోవియట్‌కు పేరు పడింది. వాస్తవానికి విచ్ఛిన్నానికి ముందు గోర్బచేవ్ సభ్యదేశాలతో సంప్రదింపులు కూడా జరిపారు. మరో కూటమి ఏర్పాటుకు ప్రతిపాదన వచ్చినా ఆచరణలోకి కొన్ని సభ్యదేశాలు సుముఖత వ్యక్తం చేయలేదు. రాడికల్ కమ్యూనిస్టులు, ఆర్మీ, ఇంటిలెజెన్స్ ఏజెన్సీ కెజిబి కూడా ఈ ప్రతిపాదనను అంగీకరించలేదు. క్రిమియాలోని గోర్బచేవ్‌ను తనఇంట్లోనే గృహనిర్బంధంచేసారు. అయితే ముందస్తు వ్యూహంతో ఈ తిరుగుబాటు జరగకపోవడంతో అప్పటి గోర్బచేవ్ సన్నిహితుడుగా ఉన్న బోరిస్ ఎల్ట్సిన్ భారీఎత్తున నిరసనలు జరగడంతో తిరుగుబాటు కూడా విఫలం అయింది. అయితే గోర్బచేవ్‌ప్రభావం మాత్రం మసకబారింది. 1991 ఆగస్టు 20న కొత్తయూనియన్ ఒప్పందంపై సంతకం చేయాలని గోర్బచేవ్ ఆశించినా ఆచరణలోకి రాలేదు. కొత్తయూనియన్ ఏర్పాటుకాకుండా తిరుగుబాటు నేతలు అడ్డుకున్నా సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కాకుండా మాత్రం నిలువరించలేకపోయారనేది నగ్న



మిఖాయిల్ గోర్బచేవ్

సత్యం. సార్వభౌమాధిపత్యంతో యుఎస్ఎస్ఆర్ కూటమి దేశాలతో కొత్త సమాఖ్యను సృష్టించుకోవడం ద్వారా సోవియట్ కూటమిని రక్షించుకో వచ్చన్న గోర్బచేవ్ ఆశలు అడుగంటిపోయాయి. సుమారు నాలుగు దశాబ్దాల క్రితం గోర్బచెవ్ తర్వాత సోవియట్ యూనియన్‌గా అవతరించిన దేశానికి బోరిస్ ఎల్ట్సిన్ అధ్యక్షుడిగా వచ్చినసంగతి తెలిసిందే. మొత్తం 15 రాజ్యాంగ దేశాల నుంచి ముగ్గురు నేతలతో సమావేశం జరిపినా బెలావెజా ఒప్పందం పేరిట ఒక ప్రకటన కూడా విడుదల చేసారు. సోవియట్ యూనియన్‌ను రద్దుచేసి ఆ స్థానంలో కామన్వెల్త్‌ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్‌ను ఏర్పాటు చేసేందుకు ఈ ఒప్పందం. వాటిలో సోవియట్ యూనియన్ దేశాలను చేర్చాలని నిర్ణయించారు. గోర్బచేవ్ అంగీకరించలేదు. ఏదో ఒక రూపంలో సోవియట్ యూనియన్‌ను కొనసాగించాలని చివరివరకూ తపనపడిన వ్యక్తి మిఖాయిల్ అనే చెప్పాలి. కామన్వెల్త్‌లో చేరేందుకు ఎనిమిది దేశాలు 1991 డిసెంబరు 21న సంతకం చేయడంతో పాటు కామన్వెల్త్‌లో చేరాయి. దీనితో సోవియట్ యూనియన్ మనుగడకు అన్ని దారులు మూసుకుపోయాయి. తదనంతరం క్రెమ్లిన్ మొత్తం బోరిస్ ఆధీనంలోకి వచ్చాయి. అధ్యక్షభవనం ఎల్ట్సిన్ ఆధీనంలోకి వెళ్లిపోయింది. చిట్టచివరి క్షణాల్లో గోర్బచేవ్ ఎంతో ఉద్వేగంగా కనిపించి కన్నీటి పర్యంతం అయ్యారని కూడా ఆనాటి కొందరు రాజ్యాంగ నిపుణులు తమతమ స్వీయచరిత్రల్లో ఉటంకించారు. అప్పటికే గోర్బచేవ్ ప్రసంగంపై కత్తిరింపులు వచ్చాయి. కేవలం ఒక టివిప్రోగ్రాంగా మాత్రమే ప్రసారం చేసారు. గోర్బచేవ్ ప్రసంగంలో అధ్యక్షుడు బోరిస్ పేరు ప్రస్తావించకపోవడంతో ఎర్రజెండాలను తొలగించి రష్యాజెండాలను ఆవిష్కరించాలని ఆదేశాలు జారీచేసారు. ప్రపంచదేశాలతో సత్సంబంధాలను కొనసాగించడంతోపాటు, అణ్వాయుధ వ్యాప్తిని నియంత్రించేందుకు గోర్బచేవ్‌చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుంది. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కాకుండా మరో సమాఖ్యగా అవతరించేందుకు గోర్బచేవ్ చేసిన అవిరళ కృషి అప్పటి ఆర్మీ, కెజిబి, ఇతర పాలకపక్ష నేతలకు సైతం రుచించకపోవడంతో గోర్బచేవ్‌తోనే సంయుక్త సోషలిసు రష్యా కూటమి పతనం అయిందని చెప్పాలి. చివరిక్షణాలవరకూ కూడా ప్రపంచదేశాల్లో రష్యా ప్రాభవం కొనసాగాలని, అమెరికాకు ఎక్కడికక్కడ చెక్‌పెడుతూ వచ్చింది అప్పటి రష్యాకూటమి పాలకవర్గం. అలాంటి మహానేతకు చివరి క్షణాల్లో అధికార లాంఛనాలతో కూడా అంత్యక్రియలు జరగలేదు. ప్రస్తుత అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు గోర్బచేవ్‌కు ఉన్న అభిప్రాయబేధాలే ఇందుకు కారణమని ఇప్పటికీ ఆదేశంలో చెప్పుకుంటుంటారు. రాజీనామా చేసిన తర్వాత కూడా పుతిన్ గోర్బచేవ్‌లు ఇద్దరూ పరస్పరం చర్చించుకున్న సందర్భాలు అతితక్కువేనని చెప్పాలి. ఏది ఎలా ఉన్నా సోవియట్ యూనియన్ ప్రపంచదేశాల్లో తిరుగులేని శక్తిగా కొనసాగేందుకు అవిరళ కృషిచేసిన గోర్బచేవ్ అస్తమయంతోనే సోవియట్ ప్రాభవంకూడా మసకబారుతున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# నూతన నియామకాలతోనే జ్ఞానయజ్ఞం పూర్తి!

**అలేఖ్య**

దేశంలోనే నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేయడంలో రాష్ట్రం ముందు వరుసలో ఉండటంతో ఏ సందేహం లేదు. జాతీయ విద్యావిధానం 2020లో గుర్తించిన నిజమైన సమస్యలలో ఒక బోధన. పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎక్కువగా కేవలం ఉపన్యాసాలు ఇవ్వటంతోనే బోధనను సరిపెడుతున్నారు. భారతదేశం అంతటా విద్యావ్యవస్థలో బోధన ఆధిపత్యరూపం బోధకుని నేతృత్వంలో జరిగే ఉపదేశాత్మకమైనది. ఉపన్యాసాలనే బోధనా పద్ధతిగా ఎక్కువగా ఉపయోగించడం జరుగుతోంది. విద్యార్థి విని నోట్స్ రాసుకోవాలని భావిస్తున్నారు. ఈ విధానంలో ఉపాధ్యాయుడు చురుకైన పాత్రను పోషిస్తాడు కాని విద్యార్థి నిష్క్రియాత్మక పాత్రను పోషిస్తాడు. అందుకనే ఉపాధ్యాయులు ఉపన్యాసాలు ఇవ్వడం కంటే ఎక్కువ అనుభవపూర్వక అభ్యాస పద్ధతులను ఉపయోగించడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించవచ్చు అని నూతన విద్యావిధానం పేర్కొంటోంది. అభ్యాసం అంతర్గతీకరణను మెరుగుపరచడానికి దానిని మరింత ఆనందాయకంగా మార్చడానికి కేవలం ఉపన్యాసాలే కాకుండా తప్పనిసరిగా లఘుచిత్రాలు రోల్‌ప్లేలు, ప్రదర్శనలు అనుకరణ వంటి పద్ధతులను ఉపయోగించడం ద్వారా మరిన్ని మెరుగైన ఫలితాలను పొందవచ్చు. అంటే ఉపాధ్యాయులకు మళ్లీ శిక్షణ ఇవ్వడంతోపాటు బి.ఎడి సిలబస్‌ను కూడా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొంటుంది. విద్య విద్యార్థి వ్యక్తిత్వాన్ని, సామర్థ్యాన్ని పెంపొందించాలి. విద్యార్థులకు విలువలను అందించాలి. వారికి కరుణ, శ్రద్ధ, ప్రేమ పెంపొందించే విధంగా చూడాలి. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ విశ్వభారతి విశ్వవిద్యాలయంగా మారిన శాంతినికేతన్‌లో అలాంటి ప్రయోగాన్ని చేశారు. ఇటువంటి ప్రయత్నాలు నేటి కార్పొరేట్ కళాశాలలో ఎక్కడా మనకు కానరావు. విద్య అనేది నిజమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించడమే కాకుండా, అభ్యాసకులు నైతికంగా, హేతుబద్ధంగా, కరుణతో, శ్రద్ధగా ఉండేలా చేయాలి. ఆ సమయంలో లాభదాయకమైన, సంతృప్తికరమైన ఉపాధి కోసం వారిని సిద్ధం చేయాలి. జాతీయ విద్యావిధానం 2020 ముఖ్య అంశం విద్యావిధానం తక్కు సిలబస్ ఉండేటట్లు చూసి, విమర్శనాత్మకంగా ఎలా ఆలోచించాలి, సమస్యలను ఎలా పరిష్కరించాలి, సృజనాత్మకంగా, బహువిధంగా ఎలా ఉండాలి, మారుతున్న సమాజానికి తగ్గట్టు కొత్త విషయాలను ఎలా ఆవిష్కరించాలి, స్వీకరించాలి గ్రహించాలి అనే దాని గురించి మరింత దృష్టి పెట్టాలి. బోధనా విధానం విద్యను మరింత అనుభవపూర్వకంగా, సంపూర్ణంగా, సమగ్రంగా, విచారణ, ఆధారితంగా, ఆవిష్కరణ- ఆధారితంగా, అభ్యాసనకు కేంద్రీకృతంగా, చర్చ-ఆధారితంగా, అనువైనది, ఆనందించేలా చేయడానికి అభివృద్ధి చేయాలి. ఇది ఉపాధ్యాయులను శక్తివంతం చేయడానికి, వారి పనిని వీలైనంత సమర్థవంతంగా చేయడానికి వారికి సహాయం చేయడానికి ఉపయోగపడుతుంది. ఉపాధ్యాయుడు తప్పనిసరిగా విద్యావ్యవస్థలో ప్రాథమికసంస్కరణలకేంద్రంగా ఉండాలని నూతన జాతీయ విద్యావిధానం గుర్తుచేస్తోంది. ప్రాథమిక విద్యాస్థాయి నుండి ఉన్నత విద్యకు నిచ్చెనమెట్లుఎక్కేవరకు, నాణ్యత, సమానత్వం, సమగ్రత వంటి విలువలను విద్యార్థులకు తప్పనిసరిగా పరిచయం చేయాలి. సంస్కరణలను చేపట్టడం ద్వారా ప్రస్తుత అభ్యాసన విధానాల మధ్య అంతరాన్ని తగ్గించడం ద్వారా సాధించవచ్చు. కొత్త విద్యావిధానం విద్యార్థులందరికీ వారి నివాస స్థలం, ఆర్థిక, లేదా సామాజిక స్థితితో సంబంధం లేకుండా నాణ్యమైన విద్యావ్యవస్థను అందించాలని చెబుతోంది. చారిత్రాత్మకంగా అట్టడుగున ఉన్న, వెనుకబడిన, తక్కువ ప్రాతినిధ్యం ఉన్న సమూహాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొంటుంది. అందుకనే మన రాష్ట్ర ప్రభుత్వం విద్యావిధానంలో అనేక విప్లవాత్మకమైన మార్పులను అతి స్వల్పకాలంలో తీసుకురావడం జరిగింది. నాడు నేడుతో పాఠశాలలో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం దగ్గర నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను ప్రవేశపెట్టడం, సిబిఎస్ఈ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడం, తెలుగు ఇంగ్లీషు రెండు భాషలలో పాఠ్యాంశాలు ఉండే విధంగా పుస్తకాలను ముద్రించి ఇవ్వడం వంటివి అభ్యాసనలో తీసుకొచ్చిన కొన్ని మార్పులు. అంతేకాకుండా పాఠశాలలు, కళాశాలల్లో రోజుకు 40 నిమిషాలపాటు వివిధ సబ్జెక్టులను బోధిస్తున్నారు. ఒక తరగతిలోని పిల్లవాడు మొదటి పీరియడ్‌లో 40 నిమిషాల పాటు ఇంగ్లీషు, ఆ తర్వాత గణితం, సోషల్ స్టడీస్ హిందీ మొదలైనవాటిని అభ్యసించవచ్చు. ఒకరోజులో 40 నిమిషాల వ్యవధిలో రోజుకు ఎనిమిది సబ్జెక్టులను బోధించిన తర్వాత పిల్లవాడు ఎంతవరకు అభ్యసించగలడు, అర్థం చేసుకోగలడు అనే విషయాన్ని ఒకసారి ఆలోచించాలి. కొంత మంది వెనుకబడ్డ విద్యార్థులు పాఠశాలల్లో నేర్చుకోకపోవడంవల్ల ప్రైవేట్ కోచింగ్ తరగతులకు హాజరవుతున్నారు. సాధారణ పాఠశాలలో బోధన, కోచింగ్ తరగతిలో బోధన మధ్య వ్యత్యాసం చాలా ముఖ్యమైనది. కోచింగ్ క్లాస్‌లో, 2-3 గంటలపాటు ఒకేసారి ఒక సబ్జెక్టు మాత్రమే బోధింపబడుతుంది. కోచింగ్ సెంటర్ వారు విద్యార్థులకు అనేకసార్లు బోధించడమే కాకుండా ఇంటికి తీసుకెళ్లి వినడానికి, నేర్చుకోవడానికి వారికి వీడియోలు, పెన్‌డ్రైవ్‌లను కూడా అందిస్తున్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు వాటి ద్వారా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. ఈ కోచింగ్ పరిశ్రమ వార్షిక ఆదాయాన్ని రూ. 24వేల కోట్లకు పెరిగినట్లు ప్రభుత్వం నియమించిన కమిటీ2015లో అంచనా వేసింది. ఇటువంటి కోచింగ్ తరగతులు కేవలం ధనవంతులైన పిల్లలకు మాత్రమే అందుబాటులో ఉండటంవల్ల గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒక పేద పిల్లవాడు, నేటి వ్యవస్థలో నాణ్యమైన విద్య లేదా ప్రైవేట్ ట్యూషన్ అందుబాటులో లేకపోతేవాళ్లు విజయం సాధించలేరు. పేద అట్టడుగు నేపథ్యం గల పిల్లలు కోచింగ్ క్లాసులలో చేరేందుకు చాలా అరుదుగా ముందుకు వస్తారు. అలాంటి పిల్లలు ఈ సమస్యలను అధిగమించినప్పటికీ, వారు సహేతుకమైన ఉత్పాదక విద్యను పొందుతారా అనేది చెప్పలేం. ఇటువంటి విద్యావిధానాన్ని అసమానతల విద్యావిధానం కిందకే వస్తుంది. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కార్పొరేట్ పాఠశాలలో పేద పిల్లలకు 25 శాతం తప్పనిసరిగా సీట్లు కేటాయించడమే కాకుండా ప్రతి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థికి దేశంలోనే ప్రముఖ ఈ అభ్యాసన సంస్థ ఆడియో, వీడియో పాఠాలను ఉచితంగా అందించడానికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించింది. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్‌కు చెందిన ప్రొఫెసర్ జూడ్ హెన్రిక్స్ మునిసిపల్ స్కూల్ పిల్లలు, ముంబైలోని ఉన్నత పాఠశాలలకు వెళ్లే సంపన్న కుటుంబాల పిల్లలపై తులనాత్మక అధ్యయనం చేశారు. మునిసిపల్ పాఠశాలల్లోని పేద విద్యార్థులు సమానమైన లేదాఅంతకంటే ఎక్కువ ఐక్యూ కలిగి ఉన్నారని, నిజాయితీగా, నిబద్ధతతో ఉన్నారని అతని పరిశోధన నిరూపించింది. ధనిక కుటుంబానికి చెందిన ఇతర పిల్లలలాగా చదువు కుంటే మరింత మెరుగైన ప్రతిభా పాటవాలు ప్రదర్శించగలరు అని నివేదిక స్పష్టంచేసింది. అయితే 70శాతం మంది పేదపిల్లలు 10వ తరగతి తర్వాత డ్రాప్ అవుట్ అవుతున్నారని ఆయన గుర్తించారు. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ పాఠశాలను కూడా ప్రభుత్వపాఠశాల విభాగం కిందకు తీసుకొచ్చి అందరి పేద పిల్లల కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కోసం అమ్మఒడి ద్వారా ఆర్థిక సాయం చేయడమే కాక మధ్యాహ్నభోజన పథకంలో పౌష్టికమైన ఆహారాన్నిఅందిస్తూ పేద విద్యార్థులకు ఆకలి అనేది తెలియకుండా చేయడం వల్ల వారి సంతోషంగా చదువుకోగలుగుతున్నారు. ఇప్పటికే అనేక విప్లవాత్మకమైన మార్పులతో పాఠశాల విద్యావిధానాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం ప్రకారం పాఠశాలలను కూడా హేతుబద్ధీకరించి, మూడవ తరగతి నుండే ప్రతిపాఠశాలలో సబ్జెక్టు టీచర్లు ఉండేటట్లు ఏర్పాటుచేస్తోంది. ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ద్వారా నర్సరీ ఎల్‌కెజి, యుకెజి తరగతులను నిర్వహించే ఏర్పాట్లు ఇప్పటికే ఊపందుకున్నాయి. ఇక పాఠశాలస్థాయిలో మిగిలి ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను ప్రభుత్వం గనుక అతిత్వరలోనే నూతన నియామకాల ద్వారా భర్తీచేయగలిగితే రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన ఈమహాజ్ఞానయజ్ఞం పూర్తవటమే కాకుండా ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం కూడా అవుతుంది. ●



**ఇప్పటికే అనేక విప్లవాత్మకమైన మార్పులతో పాఠశాల విద్యావిధానాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం పాఠశాలలను కూడా హేతుబద్ధీకరించి, మూడవ తరగతి నుండే ప్రతిపాఠశాలలో సబ్జెక్టు టీచర్లు ఉండేటట్లు ఏర్పాటు చేస్తోంది. ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ద్వారా నర్సరీ ఎల్‌కెజి, యూకెజి తరగతులను నిర్వహించే ఏర్పాట్లు ఇప్పటికే ఊపందుకున్నాయి. ఇక పాఠశాలస్థాయిలో మిగిలి ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను ప్రభుత్వం గనుక అతిత్వరలోనే నూతన నియామకాల ద్వారా భర్తీచేయగలిగితే రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన ఈమహాజ్ఞానయజ్ఞం పూర్తవటమే కాకుండా ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం కూడా అవుతుంది.**

# గుంటూరు వార్త



## రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులుగా ఐదుగురు ఏఎన్‌యు ప్రొఫెసర్లు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు3, (ప్రభాతవార్త): ఈనెల 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీ లెవెల్లో రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులకు అందించే రాష్ట్ర (బెస్ట్ టీచర్ ) అవార్డులకు ఈ ఏడాది ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి ఐదుగురు ప్రొఫెసర్లు అందుకోనున్నారు. శుక్రవారం ఉన్నత విద్యాశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం వర్సిటీ నుంచి దరఖాస్తు చేసిన వారిలో ఆయా విభాగాలను కేంద్రంగా చేసుకుని అవార్డులకు ఎంపిక చేశారు. వారిలో సోషల్‌సైన్స్‌-2 విభాగం కింద రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ ఆచార్య ఎల్. ఉదయకుమార్, కామర్స్ మేనేజ్‌మెంట్ కేటగిరిలో హెచ్‌ఆర్‌ఎం విభాగాధిపతి డాక్టర్ వి.తులసీదాస్, లైఫ్ సైన్సెస్-1లో మైక్రోబయాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.అమృతవల్లి, లైఫ్ సైన్సెస్-2లో జువాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.వి.కృష్ణ, ఫిజికల్ సైన్స్-1లో ఫిజిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, బాలికల వసతిగృహాల చీఫ్ వార్డెన్ డాక్టర్ సంధ్యా కోకో ఉన్నారు. వీరికి వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ బండి కరుణ, ప్రిన్సిపాల్స్, డీన్‌లు, విభాగాధిపతులు బెస్ట్ టీచర్‌కు ఎంపికైన వారికి అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సత్కారం



గుంటూరు విద్య, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండల పరిధిలోని ముట్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న వి.సీతారామాంజనేయులు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కె.వీరా స్వామి, సహచర ఉపాధ్యాయులు కలిసి సీతారామాంజనేయులును దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలతో అభినందించారు. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ నుంచి సైతం ఆయన సైన్స్ ఎగ్జిబిట్ వరంగా ప్రశంసలు అందుకున్నారు. ఈనెల 5న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా సీతారామాంజనేయులు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోనున్నారు.



జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9 నుంచి 11 వరకు జరగనున్న 33వ సౌత్‌జోన్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ఏర్పాట్లపై కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సమీక్ష జరిపారు.అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు.జెసి జి.రాజకుమారి, ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ పాల్గొన్నారు.(గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## రోడ్లపై వ్యర్థాలువేస్తే అపరాధ రుసుం వసూలు

గుంటూరు నగరపాలక సంస్థ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : నగరంలో ఇక నుండి రోడ్లమీద కాల్వల్లో వ్యర్థాలు వేసేవారికి స్పాట్ ఫైన్ తప్పదని ప్రతి సచివాలయ కార్యదర్శికి ఫైన్స్ విధింపుకు ప్రత్యేకయాప్ రూపొందించామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు.శనివారం కమిషనర్ తమ చాంబర్‌లో యాప్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు



నగరాన్ని స్వచ్ఛ నగరంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని,కాని కొందరు రోడ్లమీద,కాల్వల్లో వ్యర్థాలు వేయడం వలన పరిసరాల అపరిశుభ్రతకు కారణం అవుతున్నారన్నారు.సచివాలయ కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి వ్యర్థాలు కార్మికులకే ఇవ్వాలని,రోడ్లమీద లేదా కాల్వల్లో వేయవద్దని అవగాహన కల్పించారన్నారు.నగర శుభ్రతను దెబ్బతీసే వారిపట్ల ఇక నుండి కఠినంగా వ్యవహరిస్తామని వారికి స్పాట ఫైన్ విధించడానికి ప్రత్యేకంగా మొబైల్ యాప్‌ని రూపొందించామని తెలిపారు.యాప్‌ని ప్రతి సచివాలయం కార్యదర్శి డౌన్‌లోడ్ చేసుకోవాలని,దీని ద్వారా వాతావరణ కాలుష్యం,ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేయడం,భవన నిర్మాణ వ్యర్థాలు రోడ్లమీద వేయడం,నిషేధిత ప్లాస్టిక వినియోగం,అనధికార పోస్టర్ స,బ్యానర్లు కట్టే వారి నుండి కార్యదర్శులే నేరుగా స్పాట్‌లో ఫైన్ విధించే అవకాశం ఉందన్నారు.కార్యక్రమంలో సిటి ప్లానర్ మూర్తి,సిఎంఒహెచ్ డాక్టర్ విజయలక్ష్మీ,మేనేజర్ శివన్నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## 'దళిత హక్కుల సాధకునిపై ఆరోపణలు తగదు'

గుంటూరు విద్య, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : న్యాయం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించే బాధితులను అడ్డుకోవడం,బాధతుల తరపున నిలబడి దళిత హక్కుల సాధన కొరకు పనిచేస్తున్న సామాజికవేత్త,డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబు పైన అసత్య ఆరోపణలు చేయడం ఏమాత్రం తగదని దళిత ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు.అంబేడ్కర్‌భవన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మద్దు ప్రేమజ్యోతిబాబు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 2003లో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతుల అంశంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తెచ్చిన ఘనత



రాజసుందరబాబు కే దక్కుతుందని పేర్కొన్నారు.పెదగొట్టిపాడు సాంఘీక బహిష్కరణ బాధితులకు న్యాయం జరగకుండా,నిందితులకు కొమ్ముకాసే చర్యలకు కొంతమంది స్థానిక దళారులు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాయపూడి చినరాజు,ఆల్ ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు తిప్పాబత్తిని గోవిందు,భీమ్ సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపు నీలాంబరం,ఇద్వా రాష్ట్ర కార్యదర్శి దారా దుర్గాకోటేశ్వరీ,దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాబత్తని మాలకొండయ్య,ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు మందా నాగయ్య పాల్గొన్నారు.

## గల్లీకో 'బెల్టు' ...ఏరులై పారుతున్న మద్యం!

పెదకూరపాడు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : మద్యపాన నిషేధం అరికట్టకపోయినప్పటికీ కనీసం గల్లికో మద్యం దుకాణం వెలుస్తున్నా సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నాంటూ వివిధ మహిళా సంఘాలు, ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఎస్ఈబి అధికారులు కొందరు నెలవారీ మామూళ్ళకు అలవాటుపడి బెల్టు దుకాణం దగ్గర వసూళ్ళకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. మండలంలోని 75 తాళ్ళూరు, పాటిబండ్ల, గారపాడు, పెదకూ రపాడు గ్రామాల్లో అనధికారి కంగా



**- చోద్యం చూస్తున్నఅధికారులు: గ్రామస్తుల ఆరోపణ**

వస్తున్న మద్యం రాత్రి వేళల్లో ఏరులై పారుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి బెల్టు షాపులను రాత్రి వేళల్లో నడవ కుండా అరికట్టాల్సిన బాధ్యత ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఎస్ఈబి అధి కారులపై ఉంది. అయితే సంబంధిత అధికారులు స్థాని కంగా లేకపోవడంతో అక్రమ మద్యం వ్యాపారానికి అంతులేకుండా పోయింది. ఒక్కో పర్యాయం, స్థానిక నాయకుల ఫోన్ కాల్స్‌తో సోదాలు కూడా ఆపివేసి దొరికిన మందు అక్కడే వదిలేసి ఇచ్చిన సుంకాలు పుచ్చుకొని పోతున్నారనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా అక్రమ మద్యం వ్యాపారాలపై ఉన్నతాధికారులు నిఘా పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఇవిఎంలు, వివి పాట్స్ గోదాముల పరిశీలన

గుంటూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మాసవారీ తనిఖీల్లో భాగంగా శనివారం గుంటూరు ఆర్డీఒ కార్యాలయం ఆవరణలోని ఇవిఎంలు భద్రపరిచిన గోదాము సీళ్ళను , ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామంలో వ్యవసాయ మార్కెట్‌లో



భద్రపరిచిన వివి పాట్స్ గోదాము సీళ్లనుజిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు రాజకీయపార్టీల ప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు.. ఇవిఎంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్నిచర్యలు పకడ్బం దీగా తీసుకోవాలని డిఆర్వో కె.చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు.. కార్యక్రమంలో గుంటూరు ఆర్డీఒ ప్రభాకరరెడ్డి, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివరావు, ఫిరంగిపురం తహశీల్దార్ పద్మనాభుడు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు సిద్ధార్థ, డిటి ఆదినారాయణ, గుంటూరు ఆర్డీఒ కార్యాలయం ఆవరణలో ఇవిఎంలు భద్రపరిచిన గోదాముల పరిశీలనలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరతనగండ్ల వాసు, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తరపున కాబోతు ఈశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ తరపున బి.బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ ఆఫీసు సెక్రటరీ కె.శివరామయ్య, రేపూడి వ్యవసాయ మార్కెట్ ఆవరణలోని వివి పాడ్స్ గోదాము పరిశీలనలో భాజపా పార్టీ తరపున చంద్రశేఖర్, తెదేపా పార్టీ తరపున మన్నవ నరసింహారావు, సిపిఎం పార్టీ తరపున సిహెచ్ వెంకటేశ్వర్లు,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

జిల్లా ఇ-పేపర్ కోసం
epaper.vaartha.com

## మహిళలు పౌష్టికంగా ఉండాలి

మంగళగిరి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : శాఖల సమన్వయంతో ప్రతిఒక్కరూ సంపూర్ణ పౌష్టికంగా ఉండాలనే ప్రభుత్వ ధ్యేయం అని



ఐసిడిఎస్ ఎసిడిపిఓ నూరిని తెలియజేశారు.శనివారం మంగళగిరి మండలం ఎర్రబాలెం చెట్టువద్ద గల అంగన్‌వాడీ సెంటర్ జయశ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఐసిడిఎస్ వారు అందజేసే పౌష్టికాహారం గర్భవతులు,బాలికలు మరియు తల్లులకు పోషకాహారం ఎలా తీసుకోవాలో పలు సూచనలు సలహాలు వైఎస్సార్ సంపూర్ణ కిట్‌లో ఉన్న పోషక విలువలను వాటి ప్రాముఖ్యతతో పాటు వాటిని ఏ విధంగా వినియోగించాలో వివరించారు.వీటిని వినియోగించటం ద్వారా వారికి కలిగే ప్రయోజనాలు ఈ సందర్భంగా ప్రతినిధులు తెలియజేశారు ఏసిడిపిఓ నూరిని,సూపర్‌వైజర్ శిరోమణి,అంగన్‌వాడీ కార్యకర్తలు,సిబ్బంది,ఏఎన్ఎంలు పలువురు సిబ్బంది,జంగాల కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటు బాధితునికి పునర్జన్మనిచ్చిన వైద్యులు

గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : ప్రమాదవశాత్తూ పిడుగుపాటుకు గురై రెండుకాళ్ళు,చేతులు చచ్చుబడిపోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రైతుకు మెరుగైన వైద్యం అందించి గుంటూరు న్యూరో సర్జన్ డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి రోగికి పునర్జన్మ ప్రసాదించారు. వివరాల్లోకెళితే ప్రకాశం జిల్లా పాతమాగులూరుకుచెందిన 36ఏళ్ళ సంగటి వెంకటరెడ్డి తన పొలంలో పనిచేస్తుండగా ఆయనకు అతి సమీపంలో పిడుగుపడటంతో కాళ్ళు,చేతులు చచ్చుబడిపోయి అపస్మారక స్థితికి చేరుకున్నాడు.బాధితుడ్ని గమనించిన అతని సోదరుడు నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌కి తరలించి చికిత్స చేయించినా ఫలితం లేకపోయింది.మెరుగైన వైద్యంకోసం వెంకటరెడ్డిని గుంటూరు కొత్తపేటలోని బ్రింద న్యూరో సెంటర్‌కు తరలించగా అక్కడి సీనీయర్ న్యూరోసర్జన్ డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి రోగిని



పరీక్షించి ఛాతిపై కెరోనా గ్రాఫిక్ మార్కింగ్ గాయాల ఆధారంగా అత్యంత అరుదైన కెరోనా పెరాలసిస్ వ్యాధి సోకినట్లు నిర్ధారించారు.రోగికి సుదీర్ఘకాలంపాటు మెరుగైన వైద్యమందించి రోగి పూర్తిగా కోలుకునేట్లు చేశారు.డాక్టర్ హనుమ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వెంకటరెడ్డి విషయంలో పిడుగుపాటు వల్ల విడుదలైన విద్యుత్ వెన్నెముకలోకి ప్రసరించి అధికమొత్తంలో అడ్రినల్ హార్మోన్లు విడుదలై అకస్మాత్తుగా రెండు కాళ్ళు చేతులు చచ్చుబడ్డాయన్నారు.అరుదైన వ్యాధి సోకినట్లు నిర్ధారించి మెరుగైన చికిత్స అందించగా ఆయన పూర్తిగా కోలుకొని సాధారణ స్థితికి చేరుకున్నట్లు వివరించారు.ఇది దేశంలో నమోదైన రెండవ రాష్ట్రంలో తొలి కెరోనా పెరాలసిస్ కేసని వెల్లడించారు.అరుదైన ఈ కేసును అంతర్జాతీయ మెడికల్ జర్నల్స్‌కు పంపనున్నట్లు తెలిపారు.


THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM II ADDL. JUDICIAL FIRST CLASS MAGISTRATE, AT: MANCHERIAL
D.V.C. No. 28 OF 2021

Between:
Smt. Marripati Navya ...Applicant
AND
1. Mr. T. Sathish
2. Mr. T. Krishna Murthy
3. Smt. T. Pramila
4. Smt. T. Rajya Lakshmi Tejaswi
...Respondents

To
Smt. T. Rajya Lakshmi Tejaswi, W/o. M. Maruthi Reddy, R/o. H.No. 3-28/2, 2nd Lane, 1st Cross Road, Brindavan Gardens, Guntur-522 006
(Respondent No. 4)

Take notice that the Applicant i.e., Smt. Marripati Navya filed D.V.C. No. 28/2021 on the file of Hon'ble II Addl. Junior Civil Judge cum II Addl. Judicial First Class Magistrate, Mancherial against you, Mr. T. Satish, Mr. T. Krishna Murthy and Smt. T. Pramila for the offences punishable under the provisions of the Domestic Violence Act. The above case is posted to 12.10.2022 for your appearance. You are required to attend the Hon'ble Court on the said date at 10.30 a.m., failing which, the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
P. NAGA PRADEEP
A. SANJAY
ADVOCATES
H.No.2-4-215, Road No. 9A, Snehapuri Colony, Nagole, Hyderabad-500 102,
Cell: 98480 54843


## కాజలో మంచినీటి కోసం ప్రజల అవస్థలు

మంగళగిరి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : కనీస మౌలిక సదుపాయాలు తాగునీరు సరఫరా,పారిశుద్య నిర్వహణ స్థానిక సంస్థల ప్రధాన విధి.అయితే పారిశుద్యం సంగతి కొంచెం అటు ఇటుగా ఉన్నా మంచినీటి సరఫరా మా త్రం కాజ గ్రామంలో పూర్తిగా పడకేసిందని జనసేన



నాయకులు కంకణా శంకర్ పేర్కొన్నారు.పది రోజులుగా మంగళగిరి మండలం కాజ గ్రామంలో మంచినీటి సరఫరా నిలిచిపో యిందని,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అదికారుల్లో మాత్రం చలన కలగటం లేదని ఆరోపించారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంచినీటి సరఫరా ఎందుకు నిలిచిపోయిందని జనసేన నాయకులు బృందం ప్రశ్నిస్తే,రిపేర్లు వచ్చాయని చెబుతున్నారు.దీంతో క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలుసుకునేందుకు జనసేన నేత కంకణాల శంకర్,స్థానిక కార్యకర్తలు,మీడియా ప్రతినిధులతో కలసి మంచినీటి పథకాన్ని పరిశీలించారు.అనంతరం కంకణాల శంకర్ మీడియాతో మాట్లాడుతూ కాజ గ్రామంలో మంచినీటి పథకం పిల్టర్‌బెడ్‌లో 10ఏళ్ళుగా ఇసుకను మార్చలేదని అన్నారు.1.50లక్షల లీటర్ల మంచినీటి రిజర్వాయర్ ఉందని చెప్పారు.మొత్తం ఐదు బోర్లు ఉండగా కేవలం రెండుబోర్లు మాత్రమే పనిచేస్తున్నాయని అన్నారు.మిగిలిన మూడు బోర్లలో మోటార్లు రిపేర్ వచ్చాయని సిబ్బంది తెలిపారన్నారు. ట్యాంకులోకి ఎక్కే పైప్ లైన్ వద్ద కూడా లీకులు ఉన్నాయని తెలిపారు.నీటి సరఫరా పైప్ లైన్లు కూడా చాలా చోట్ల లీకులు ఉండడంతో చివరి గృహాలకు నీటి సరఫరా సక్రమంగా జరగటం లేదని ఆందోళన వ్యక్తంచేశారు.గ్రామంలో తరచూ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు.గతంలో మోటార్లు రిపేరు వచ్చినప్పుడు రెండు మూడు రోజలు తర్వాత అయినా నీటి సరఫరా చేసేవారన్నారు.కానీ ఇప్పుడు పది రోజులైన తాగునీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.పండుగ కావడంతో గ్రామంలో పుట్టింటికి వచ్చిన ఆడపిల్లలు,అల్లుళ్ళు,మనుమళ్ళు మనుమరాళ్ళతో సందడిగా ఉందని అన్నారు.నీటి సమస్యతో అందరూ ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు.అధికారులు మాత్రం మంచినీటి సరఫరా ఎప్పట నుంచి పునరుద్ధరిస్తామో స్పష్టంగా చెప్పడం లేదని తెలిపారు.కనీసం ప్రజాప్రతినిధులైనా స్పందించి మంచినీటి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని కోరారు.లేనిపక్షంలో జనసేన ప్రజలను సమీకరించి నిరసన కార్యక్రమాలు చేపడుతుందని కంకణాల శంకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అప్పికట్ల శివబాబు,పిల్లి నాగభూషణం, చెన్నం వీరాంజనేయులు,కంకణాల సాయికృష్ణ నవీన్,నీలాద్రి వంశీ పాల్గొన్నారు.






## నేడు కొమ్మాలపాటి అప్పారావు సంస్మరణ సభ

పెదకూరపాడు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ సీనియర్ నేత కొమ్మాలపాటి అప్పారావు సంస్మరణ సభ ఈ నెల 4వతేదీన పెదకూరపాడులో విజయ విద్యావిహార్ హై స్కూల్లో ఆదివారం పెద్ద కర్మను పురస్కరించుకొని సంస్మరణ సభ నిర్వహి స్తున్నట్లునియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాస రావు శనివారం తెలిపారు. రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వ రరావు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, పల్నాడు జిల్లా సిపిఐ నేతలు ఏ.మారుతీ వరప్రసాద్,కాసా రాంబాబు, షేక్.హుస్సేన్, జిల్లా ప్రజా నాట్యమండలి కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, ప్రజా సంఘం నాయకులు పాల్గొంటారని తెలిపారు.


R.V.R. & J.C. COLLEGE OF ENGINEERING (Autonomous) NAAC A+ Grade
Chandramoulipuram, Chowdavaram, Guntur 01-522019, Approved by AICTE, Permitted by Govt. of A.P.
Autonomous : Affiliated to ANU : Non-minority institution : Website rvrjcce.ac.in

NOTIFICATION FOR ADMISSION INTO FIRST YEAR B.TECH 15% NRI QUOTA SEATS UNDER CATEGORY-B

Applications are invited from eligible NRI candidates (sons and daughters of NRIs) for admission into I-Year B.Tech., 15% NRI Quota Seats under Category-B for the academic year 2022-23 for the following courses.

| B.Tech Course | CSE | CSB | CSE (Data Science) | CSE (IOT) | CSE (AI&ML) | IT | ECE | EEE | ME | Civil | Chemical |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| Sanctioned intake | 180 | 60 | 180 | 60 | 180 | 120 | 180 | 120 | 120 | 120 | 60 |
| 15% NRI Quota seats under Category-B | 27 | 09 | 27 | 09 | 27 | 18 | 27 | 18 | 18 | 18 | 09 |

The last date for submission of applications along with the required documents in person or through e-mail: nrirjcce@hotmail.com is 10-09-2022. The eligibility and admission will be as per Government rules. Merit / selected list will be displayed on 12-09-2022. Tuition Fee 5000 US Dollars per annum has to be paid. Selected candidates have to submit required documents viz., Passport, VISA etc., along with the Tuition Fee on 14-09-2022. For more details visit college website: www.rvrjcce.ac.in. Applications received without required documents will not be considered.

Chowdavaram,
03-09-2022
Sd/-
SECRETARY & CORRESPONDENT



NARASARAOPETA INSTITUTE OF TECHNOLOGY
Approved by AICTE, New Delhi, Permanently affiliated to JNTUK, Kakinada
Approved by AICTE & Permanently affiliated to JNTUK, Kakinada.
Accredited by NBA (ECE & CSE)
Kotappakonda Road, NARASARAOPET - 522 601, Palnadu Dist., A.P.
www.nrtit.ac.in., Email: nrtitprincipal@gmail.com Ph: 8106876577

B.TECH ADMISSION NOTIFICATION 2022-23
Category-B NRI Seats

Applications are invited from eligible candidates who are desirous of taking admission into B.Tech in CSE / ECE / CSE (AI) / AI & ML branches under Category-B NRI candidates (Sons and daughters of NRIs) for the A.Y. 2022-23.

Application and guidelines for admission can be obtained from College Office (or) downloaded from College Website. Filled-in applications along with the copies of relevant documents are to be submitted to the College Office in person during working hours on or before 10/09/2022. The eligibility and admissions will be done as per the guidelines of APSCHE. For more details visit www.nrtit.ac.in

Dt: 03-09-2022 Sd/-Principal



NARASARAOPETA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
Kotappakonda Road, NARASARAOPET - 522 601, Palnadu Dist., A.P.
www.nips.edu.in., Email: nipsprincipal07@gmail.com
Ph: 98490 34838

B.Pharmacy & Pharm.D ADMISSION NOTIFICATION 2022-23
Category-B / NRI Seats

Applications are invited from eligible candidates (Bi.P.C & M.P.C) who are desirous of taking admission into B.Pharmacy & Pharm.D courses under Category-B / NRI quota (Sons and daughters of NRIs) for the A.Y. 2022-23.

Application and guidelines for admission can be obtained from College Office (or) downloaded from College Website. Filled-in applications along with the copies of relevant documents are to be submitted to the College Office in person during working hours on or before 10/09/2022. The eligibility and admissions will be done as per the guidelines of APSCHE. For more details visit www.nips.edu.in

Dt: 03-09-2022 Sd/-Principal



ప్రభాత వార్త
స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు
- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు
మాచర్ల, మాచర్ల మునిసిపాలిటీ, పిడుగురాళ్ల టౌన్, పిడుగురాళ్ల రూరల్, సత్తెనపల్లి, సత్తెనపల్లి టౌన్, సత్తెనపల్లి రూరల్, పత్తిపాడు, పత్తిపాడు టౌన్, పెదకూరపాడు
దుగ్గిరాల, నిజాంపట్నం, చేబ్రోలు

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు
'వార్త' యూనిట్ కార్యాలయము
NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు
ఫోన్: 98481 71767

## ధరలను నియంత్రించలేని ప్రభుత్వాన్ని సాగనంపండి

### - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** ధరలను నియంత్రించలేని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాగనంపాలని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలో శనివారం బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్మోహనరెడ్డి బాదుడే బాదుడు అని గోల చేశారని, ప్రస్తుతం ఆయన ముఖ్యమంత్రి అయ్యాక పెద్ద ఎత్తున వివిధ రకాల పన్నులతో బాదుతున్నారన్నారు. మరీ విచిత్రంగా చెత్తమీద కూడా పన్నును వేసే ముఖ్యమంత్రిని ఈయన్నే చూస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ రకాల పన్నులను పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. వివిధ రకాల కార్పోరేషన్లను నిర్వీర్యం చేశారన్నారు. ముస్లీంలకు సంబంధించిన అనేక పథకాలను పూర్తిగా ఎత్తుశారన్నారు. జగన్మోహనరెడ్డి పాలన అంతా అవినీతి మయమన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు ఆలోచించకపోతే ఇబ్బందుల్లో పడాల్సి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వర్లు, చలమశెట్టి సీతారామయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఏపీలో పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తాం

**పొన్నూరు, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామిక వేత్త వుడుముల లక్ష్మీ నారాయణరెడ్డి నేతృత్వంలో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని కలిశారు. తెలంగాణా విడిపోయాక ఏపిలో పారిశ్రామిక రంగం ఏర్పాటు చేసేందుకు వుడుముల లక్ష్మీనారాయణరెడ్డి చొరవ తీసుకొని ప్రతినిధులను ఇక్కడికి తీసుకొచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాల గురించి సోదారహరణంగా అధికార వర్గాలతో చర్చించినట్లు



టాటా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాళవళవనన్, ఏపిఈడిబి సీఈవో జవ్వాది సుబ్రహ్మణ్యం, సీఎంఓ అధికారులు

తెలిసింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డితో రతన్ టాటాకు ఉన్న అనుబంధాన్ని గురించి చర్చించారు. హైదరాబాదులో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కృషితో ఏర్పాడిన ఆదిభట్ల ఏరో పార్కు అనతి కాలంలోనే ప్రపంచ ప్రఖ్యాతి గడించినట్లు గుర్తు చేశారు. రాజశేఖరరెడ్డి ఆలోచన మేరకు ఏరోపార్కు ఏర్పాటులో వుడుముల లక్ష్మీనారాయణరెడ్డి పాత్రను కూడా సంస్థ ప్రతినిధులు గుర్తు చేసుకొన్నారు. సమావేశంలో పాల్గొన్న పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ కరికాళ వళవనన్, ఎపీఈడిబీ సీఈవో జవ్వాది సుబ్రహ్మణయం, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉన్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైనా సిద్దంగా ఉన్నట్లు సీఎం భరోసా ఇచ్చారు. ఏపిలో రక్షణ వైమానిక రంగంలో తయారీ, నిర్వహణ తదితర అంశాల్లో పెట్టుబడులు, అవకాశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో టాటా కంపెనీ ప్రతినిధులు రెగ్యులేటరీ హెడ్ జె.శ్రీధర్, టాటా ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ హెడ్ మసూద్ హుస్సేనీ పాల్గొన్నారు.

## ఇన్ఫినైట్ పుస్తకం రాసిన విజ్ఞాన్స్ విద్యార్థి

**పొన్నూరు, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ మూడో సంవత్సరం మెకానికల్ విభాగానికి చెందిన ఎం.ధనుష్ అనే విద్యార్థి ఇన్ఫినైట్ అనే పుస్తకం వ్రాశాడని వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇన్ఫినైట్-1అనే పేరుతో న్యూఢిల్లీలో గల ప్రముఖ పబ్లిషర్స్ బ్లూరోస్ వారు ఈ పుస్తకాన్ని ప్రచురించారని పేర్కొన్నారు. ఈ పుస్తకం మొత్తం 5భాగాలుగా విడుదల చేయడానికి తమ విద్యార్థి ధనుష్ సన్నాహాలు చేసుకున్నాడని తెలియజేశారు. ఈ పుస్తకాన్ని సైంటిఫిక్ స్ట్రింగ్ థియరీని ఆధారంగా చేసుకొని రాశాడని తెలిపారు. ఈ స్ట్రింగ్ థియరీలో మొత్తం 11డైమెన్షన్స్)పరిమాణం) ఉంటాయని పేర్కొన్నారు. అందులో మొదటి మూడు డైమన్సన్స్ పొడవు, వెడల్పు, ఎత్తు గురించి ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం ధనుష్ వ్రాసిన ఇన్ఫినైట్-1 పుస్తకంలో నాలుగో డైమన్షన్-టైమ్, ఐదో డైమన్షన్-పారలల్ యూనివర్స్ గురించి రాశాడని వెల్లడించారు. ఆరు, ఏడు డైమన్సన్స్ రెండో బుక్‌గాను, ఏడు, ఎనిమిది డైమన్సన్స్ మూడో బుక్‌గాను, తొమ్మిది, పది డైమన్సన్స్ నాలుగో బుక్‌గాను పదకొండో డైమన్సన్ ఐదో బుక్గఆను తీసుకొచ్చే విధంగా ప్రణాళికను రూపొందించుకున్నాడని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పుస్తకం ఫ్లిప్‌కార్టు, అమెజాన్ ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని తెలిపారు. చిన్నప్పటి నుంచి స్టోరీలను రాయాలనే ఉద్ధేశ్యంతోనే ఒక ప్రైవేట్ డార్క్ సిరీస్ అనే వెబ్‌సిరీస్‌ను చూసి స్ఫూర్తిని పొందాడన్నారు. ఇప్పటికే ఇన్ఫినైట్-2 పుస్తకం చివరి దశలో ఉందని పేర్కొన్నారు. పుస్తకాన్ని రాసిన ఎం.ధనుష్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా అభినందించారు.



## ఓటుకు ఆధార్ అనుసంధానం చేయాలి

**పొన్నూరు, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** ప్రతి ఓటుకు సంబంధిత వ్యక్తి యొక్క ఆధార్ కార్డును అనుసంధానం చేయాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్ ఆదేశించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం జరిగిన బియల్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియలో వాలంటీర్లను ఉపయోగించకూడదని చెప్పారు. ఓటుకు అర్హులైనవారుంటే వారికి ఓటు హక్కు ఇవ్వాలన్నారు. ఓటర్ల జాబితాలో మరణించినవారున్నట్లయితే వారిని తొలగించాలన్నారు. ఫారం-6బి సేకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాలంటీర్లను ఉపయోగిస్తే సంబంధిత బిల్వోపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు పాల్గొన్నారు.



## విష్ణుకు పదవి ఇవ్వడంపై పలువురు హర్షం

**పొన్నూరు, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** విజయవాడ ఎమ్మెల్యే మల్లాది విష్ణును ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్‌గా నియమించడం పట్ల బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు పివిఎస్ఎస్‌వి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. మల్లాది విష్ణు సేవలను ప్రభుత్వం ఉపయోగించుకోవడం శుభపరిణామమన్నారు. సౌమ్యుడిగా పేరున్న మల్లాది విష్ణు పదవికి వన్నె తెచ్చే విధంగా పాలన చేస్తారని పివిఎస్ఎస్‌వి ప్రసాద్ ఆకాంక్షించారు. బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. మల్లాది విష్ణు బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేయాలని, పేద బ్రాహ్మణులు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన కార్యాచరణ ప్రారంభించాలని ప్రసాద్ కోరారు.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

**నరసరావుపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం శనివారం నిర్వహించారు. రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు జరిగిన అన్నదాన కార్యక్రమ వివరాలను నిర్వాహకులు పూనూరి కృష్ణకుమారి తెలిపారు. కె.వెంకట ఆంజనేయులు, నాగరాజు, చేగు వెంకటేశ్వరరావు, శిరిగిరి సీతారామిరెడ్డి, సౌజన్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదానం నిర్వాహకులకు పూనూరి కృష్ణకుమారి కృతజ్ఞతలు తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## కోర్టు సంబంధిత విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**బాపట్ల,సెప్టెంబర్3,ప్రభాతవార్త:** కోర్టు సంబంధిత విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం కోర్టు మానటరింగ్ సిబ్బంది,కోర్టు కానిస్టేబుల్ అధికారులతో వర్చువల్ విధానంలోసమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో చార్జ్‌షీటు దాఖలు చేసిన నాటి నుంచి సదరు కేసులో సిసి నెంబర్,ఎస్సీ నెంబర్,జేజేసి నెంబర్‌లను త్వరితగతిన పొంది,ముద్దాయిలకు,సాక్షులకు సమన్లు సర్వే చేసి వారు సక్రమంగా కోర్టు వాయిదాలకు హాజరుఅయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సాక్షలకు తర్ఫీదు ఇచ్చి బయం లేకుండా ధైర్యంగా కోర్టులో వాగ్మూలం చెపి ్పంచి ముద్దాయలకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవడంలో కోర్టు మానటరింగ్ అధికారులు లేదా కోర్టు కానిస్టేబుల్‌లదే ముఖ్య భూమిక అన్నారు.కోర్టు కానిస్టేబుల్,పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓల మద్ద వారధిగా వ్యవహారించాలని ఆయన తెలిపారు.కోర్టు అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ ఎప్పటి కప్పుడు కోర్టు విశేషాలను స్టేషన్ ఎస్‌హెచ్‌వోలకు తెలియజేయాలని సూచించారు. ట్రైల్స్ జరుగుతున్న కేసులలో ఎప్పటికప్పుడు కోర్టుసీడిని అప్‌డేట్ చేసుకుని దాని పై స్టేషన్ ఎస్‌హచ్‌వోతో సంతకం పొందాలని తెలిపారు.ప్రతి నెలా ప్రారంభంలోని కోర్టు క్యాలెండర్‌ను సిద్దం చేయాలని సూచించారు.కోర్టులో చార్జ్‌షీటు ఫైల్ చేసిన తరువాత వివిధ కారణాలపై చార్జ్‌షీటు రిటన్ అయితే వెంకటే సంబందిత ఎస్‌హెచ్‌వోకు సమాచారం అందించిన వాటిని సవరణచేసి తిరిగి కోర్టులో నమోదు చేయాలని సూచించారు.బెయిల్,రిమాండ్ పొడిగింపుకు సంబందించిన పిటీషన్ల విషయంలో కోర్టు మానటరింగ్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.రేప్‌కేసులు,పోస్కో కేసులపై ప్రేత్యక దృష్టి చారించి సాక్షులకు బయం లేకుండా సాక్ష్యం చెపే ్ప విధంగా తర్ఫీదు ఇచ్చి ముద్దాయిలకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బార్యభర్తలకు సంబందించిన కేసులలో ఇరువురి మద్య సయోద్యను కుదర్చడానికి ప్రయత్నాలు చేయాలన్నారు.కోర్టు కానిస్టేబుల్,మానిటరింగ్ పోలీసు సిబ్బ ంది,నిబద్దదతో విధులు నిర్వహించాలని తెలిపారు.ఏదైనా శాఖాపరమైన సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,డిసిఆర్‌బి ,డిఎస్‌పి జి లక్ష్మయ్య, సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ మురళీకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



సమవేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

## వినాయకునికి ప్రత్యేక పూజలు

**బాపట్ల,సెప్టె ంబర్3,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా ఆర్మడ్ రిజర్వ్ కార్యాలయ ప్రాంగణంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు,తొలుత జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను పోలీసు సిబ్బ ంది మేళతాలాలతో ఘనంగా స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది ఎఆర్ కార్యాలయ ం ప్రాంగణంలో ప్రతిష్టించిన వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించటంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని చెపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు.వినాయక చవితి పండుగను ప్రజలందరూ అనందోత్సవాల మద్య నిర్వహించుకుని వినాయక నిమజ్జనం సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పోలీసు సిబ్బంది సూచించిన నిబందనలు పాటిస్తూ వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని చెపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎడిషనల్ ఎస్పీ పి.మహేష్,బాపట్ల ఎస్‌డిపివో ఎ.శ్రీనివాసరావు,చీరాల ఎస్‌డిపివో పి.శ్రీకాంత్,డిసిఆర్‌బి డిఎస్పీ లక్ష్మయ్య,డిఎస్పీ ఇన్స్‌పెక్టర్ ఎం.మురళీకృష్ణ,ఆర్ఐ శ్రీకాంత్ నాయక్,డిపివో ఎఓ వై.శివప్రసాద్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



ఆర్మడ్ రిజర్వ్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

## నిరుపయోగమైన స్థలాలను హరిత వనాలుగా అభివృద్ధి చేయాలి

**బాపట్ల,రూరల్,సెప్టెంబర్3,ప్రభాతవార్త:** పట్టణ ప్రాంతాల్లో నిరుపయోగమైన స్థలాలలో హారిత వనాలుగా అభివృద్ధి చేయాలని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు.స్థానిక మార్కెట్‌యార్డు సమీపంలోని పురపాలక సంఘం స్థలంలో శనివారం ఐఎస్ అధికారుల సతీమణుల సంఘం అద్వర్యంలో హారిత వనాల అభివృద్ధి కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి శ్రీనివాసులు మాట్లాడుతూ పర్యావరణానిన్న పరిరక్షించడానికి రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ,నగరాల్లో హరిత వనాల అభివృద్ధి కార ్యక్రమాన్ని సంఘం అద్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. నిరుపయోగంగా ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసి హారిత వనాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు అహ్లోదకరమైన వాతావరణం కల్పించే దిశగా ఈ కార్యక్రమాలు సంఘం నిర్వహిస్తుందన్నారు.ప్రజలు అత్యధికంగా సందర్శించే ప్రాంతాలుగా వాటిని తీర్చిదిద్దుతామన్నారు.సంఘం చెపడుతున్న కార ్యరకమాలతో పట్టణ ప్రాంతాలు పచ్చధనంతో నిండుతాయన్నారు.దీనిని అదర్శంగా తసీకుని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటి పర్యావరణాన్ని నాటాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సతీమణి నళిణి,ఆర్‌డివో జి.రవీందర్,మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్,తహాశీల్దార్ కవిత,తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న జెసి శ్రీనివాసరావు సతీమణి నళిణి దంపతులు

## పోషక పదార్థాలతో పరిపూర్ణమైన ఆరోగ్యం

**పొన్నూరు, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు అందించే ఆహార పదార్థాలను ప్రతి ఒక్కరూ తీసుకోవడం ద్వారా పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందవచ్చని ఐసిడియస్ సీడీపిఓ ఎస్.వెంకటరమణ సూచించారు. స్థానిక భావనగర్ కాలనీలో శనివారం పోషకాహార మాసోత్సవాల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. బాలింతులు, గర్భవతులు, చిన్నారులు పోషక విలువుల వున్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. తద్వారా రక్తహీనత లోపాన్ని పరిష్కరించుకోవచ్చన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారి ఇంటికి వెళ్ళి పోషకాహారం లోపం వల్ల వచ్చే ఇబ్బందులను వివరించారు చిరు ధాన్యాలతో ఏ విధంగా పోషకాహారాన్ని తయారు చేసుకోవచ్చో తెలియజేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధుల బారి నుంచి తప్పుకోవచ్చన్నారు. వర్షపునీటిని ఇంటి పరిసరాలలో నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. పరిశుభ్రత పాటించకపోతే విరేచనాలు, జ్వరం తదిత అంటువ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. అనంతరం వార్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పద్మజ, కార్యకర్తలు సుకన్య, రామలక్ష్మి, ఉషారాణి, గోవిందమ్మ, బుల్లెమ్మాయి, గర్భిణీస్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



## వైకాపా ప్రభుత్వానికి అండగా ఉండాలి

**కొల్లూరు, సెప్టెంబరు 3, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన ప్రభుత్వం కార్యక్రమం కొల్లూరు సచివాలయం 1 పరిధిలో రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గడప గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్న విషయాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని చోట్ల మురుగుకాలవలు సరిగాలేవని ఆయన దృష్టికి మహిళలు తీసుకువచ్చారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపి మురాల రాంబాబు, వేమూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ బి ఏడుకొండలు, జిల్లా నాయకులు కూచిపూడి మోషే, చిలకా ప్రకాష్, ఆళ్ళమూడి మధుబాబు, జడ్‌పిటిసి చొప్పర సుబ్బారావు, వైసిపి నాయకులు ఘంటా శివరంగారావు, ఈమని శంకరరావు, కె సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న మంత్రి నాగార్జున

## సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సస్పెండ్

**కర్లపాలెం,సెప్టెంబర్3,ప్రభాతవార్త:** కర్లపాలెం పంచాయితి సచివాలయం సోషల్ వేల్పర్,ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గోపాల కృష్ణమూర్తిని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ససె ్పండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.గతంలో ఇన్‌చార్జ్ ఎంపిడివో ఎలిషాబాబుతో పంచాయితి కార్యాలయంలో జరిగిన వివాదం పై ఏలిషా బాబుచేసిన పిర్యాదు మేరకు విచారణ చేసిన ఉన్నతాదికారులు గోపాల కృష్ణమూర్తిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

**కొల్లూరు, సెప్టెంబరు 3, ప్రభాతవార్తః** ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని రేపల్లె ఎడిఎ అక్తర్ హుస్సేన్ అన్నారు. శనివారం స్థానిక ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ తప్పక ఎరువుల చట్టం 1985 ప్రకారం నియమనిబంధనలు పాటించాలన్నారు. ఎరువులను ఎంఆర్‌పి ధరలకు కాకుండా అధిక ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రికార్డులను పరిశీలించారు. తనిఖీలలో ఆయన వెంట ఎఓ వెంకటేశ్వరరావు ఉన్నారు.



## మండలంలో వైభవంగా గణపతి ఉత్సవాలు

**కొల్లిపర,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** వినాయకచవితి ఉత్సవాలు మండల గ్రామాల్లో కన్నుల పండువగా జరుగుతున్నాయి.శనివారం వల్లభాపురం,తూములూరు,చక్రాయపాలెం,అత్తోట,అత్తోట యాదవపాలెం గ్రామాల్లో గణనాధునికి అంగరంగవైభవంగా భక్తులు పూజలు చేశారు.పండితులు దంపతుల చేత పూజలు చేయించి



కొల్లిపరలో వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శివకుమార్,భక్తులు

వినాయక చవితి విశిష్ఠతను తెలియజేశారు.మున్నంగి,కొల్లిపర గ్రామాల్లో గణేష్ విగ్రహాల వద్ద ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలంలోని పలు గ్రామాల్లో కొంతమంది భక్తులు వినాయకుని విగ్రహాలకు పూజలు చేసి ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లపై విగ్రహాన్ని ఏర్పాటుచేసి గ్రామాల్లో కనక తప్పట్లు,బాణాసంచా కాలుస్తూ గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.మహిళలు వినాయకుని విగ్రహాలకు హారతులిచ్చి తమ భక్తిభావాన్ని చాటుకున్నారు.గ్రామాల్లో ఊరేగింపు అనంతరం వినాయక విగ్రహాలను కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో నాయకులు అవుతు కృష్ణారెడ్డి,కళ్ళం వీరారెడ్డి,జొన్నల శివారెడ్డి,భీమవరపు సంజీవరెడ్డి,గుడిబండి కృష్ణకిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**దావులూరు గణేష్ ఉత్సవాలలో ...**

మండల పరిధిలోని దావులూరులో గణేష్ సేవా సమితి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 9 అడుగుల గణపతి విగ్రహానికి నాలుగు రోజులుగా అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.తదుపరి స్వామి 9 కిలోల లడ్డూను వేలంపాటలో కోటా సాయికిరణ్ రూ.40 వేలకు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అద్యక్షులు కోటా మార్కండేయులు,నిశ్శంకర సురేష్,మైలా గోపి,కోటా గణేష్,శ్రీకృష్ణ,రావి సురేష్,కోటా సురేష్,కోటా పవన్,వాసు,గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతిభ కనపర్చిన అభ్యర్థికే వాలంటీరు పోస్టు

**కొల్లిపర,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** గ్రామ వలంటీర్ల ఇంటన్యూలలో ప్రతిభ కనపర్చిన అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోవటం జరిగిందని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న వలంటీరు పోస్టులకు ఎంపిడిఓ శ్రీనివాసులు,తహశీల్ధార్ నాంచారయ్య,ఈఓపిఆర్‌డి సమతావాణి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.కొల్లిపర సచివాలయంలో రెండు వలంటీరు పోస్టులు ఖాళీ ఉండటంతో వాటికి ముగ్గురు ఇంటర్యూలకు హాజరయ్యారు.ప్రభుత్వ కార్యక్రమాలపై పరిజ్ఞానం,ప్రజాసేవ,పేద ప్రజల పట్ల సానుభూతి వివిధ అంశాలపై అభ్యర్థులను ప్రశ్నించారు.



## టీడీపీ నేతలు అరెస్టు..విడుదల..

**కొల్లిపర,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** తెనాలిలో ఒంటి గంట సమయంలో మార్కెట్ సెంటర్‌లో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నాక్యాంటిన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది.దీంతో పోలీసులు 11 మందిని అదుపులోకి తీసుకుని కొల్లిపర పోలీస్‌స్టేషనుకు తరలించారు.విషయం తెలుసుకున్న మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు..దీంతో అరెస్టు చేసిన తెనాలికి చెందిన టీడీపీ నేతలను పోలీసులు సంతకాలు చేయించుకుని విడుదల చేసారు.అదుపులోకి తీసుకున్న వారిలో యుగంధర్,కొల్లూరు శ్రీధర్,పసుమతి త్రిమూర్తులు,కుర్ధూస్,రమా తదితరులు ఉన్నారు.

## గృహ నిర్మాణాలపై అవగాహన కలిగించాలి

**కొల్లిపర,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** జగనన్నకాలనీల్లోని గృహనిర్మాణాలపై ప్రతి ఒక్క లబ్ధిదారునికి అవగాహన కలిగించాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో కొల్లిపర సచివాలయ సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర ్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునే విధంగా తమవంతు కృషి చేయాలన్నారు.సమావేశంలో ఈఓపిఆర్‌డి సమతావాణి,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు ప్రజలకు వరాలు

## : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని

**నాదెండ్ల, సెప్టెంబరు3,ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరాలు అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం నాదెండ్ల మండలంలోని సాతులూరు



**సాతులూరు గ్రామంలో గడప గడప కార్యక్రమంలో పర్యటిస్తున్న మంత్రి విడదల రజిని**

గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆమె పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం వద్దనుంచి ఈ 3 సంవత్సరాలలో వారికి అందిన సంక్షేమ పథకాలు గురించి వివరించి, ముద్రించిన పత్రాలను వారికి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు వచ్చే విధంగా నవరత్నాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని, పేద ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి గ్రామంలో సచివాలయ ద్వారా సంక్షేమ పథకాల అమలు జరుగుతున్నదని, బడుగు, బలహీన, మైనారిటి వర్గాలకు జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. మంత్రి విడదల రజనీకి గ్రామ మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల వైసిపి పార్టీ నాయకులు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయకుడికి ప్రత్యేకపూజలు

**చిలకలూరిపేట, సెప్టెంబరు3,ప్రభాతవార్త:** మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం పట్టణంలో, మరియు గ్రామాలలో పలు వినాయక చవితి పందిళ్లను సందర్శించి వాటిలో ఉన్న వినాయక ప్రతిమలకు ప్రత్యేక పూజలు





నిర్వహించారు. పట్టణంలోని పద్మశాలిపేట, సుబ్బయ్యతోట, కాకతీయ బజార్, పండరీపురంలో మరియు పసుమర్రు గ్రామంలో ఆయన వినాయకచవితి పందిళ్లను సందర్శించారు. పద్మశాలిపేటలో ఏర్పాటుచేసిన వినాయకచవితి పందిరిలో ఆయనకు మాజీ మున్సిపల్ ఛైర్మన్ గంజి చెంచుకుమారి. ఆమె కుమారుడు మోహన్, కందుల రమణ స్వాగతం పలికి సత్కరించారు.అదేవిధంగా సుబ్బయ్యతోట, కాకతీయబజార్, పండరీపురంలో, పసుమర్రులో ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ వినాయకుడు దీవెనలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలని, సిరిసంపదలతో అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో, ఆరోగ్య,ఐశ్వర్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ప్రజలంతా ఆనందంగా జీవించాలని స్వామివారిని పూజించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటిడిపి నాయకుడు మారెళ్ల అప్పారావు, రాష్ట్ర టిడిపి రైతు సంఘం కార్యదర్శి గు ర్రం నాగపూర్ణచంద్రరావు, టిడిపి నాయకులు గట్టినేని రమేష్, అంబటి ప్రభుదాస్, గరికపాటి ఆదిత్య, సుదర్శన్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# పసుమర్రులో ఇద్దరు టిడిపి నాయకులను పరామర్శించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, సెప్టెంబరు3,ప్రభాతవార్త:**

మండలంలోని పసుమర్రు గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురైన టిడిపి నాయకుడు గొట్టిపాటి అంజయ్యను వారి నివాసానికి వెళ్లి మాజీమంత్రి ప్రత్తిపాటి శనివారం పరామర్శించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు జక్కంపూడి రమేష్ శస్త్రచికిత్స చేయించుకున్నారు. కాగా వారి నివాసానికి ప్రత్తిపాటి వెళ్లి అయనను పరామర్శించి ఆరోగ్యవిషయాలు తెలుసుకున్నారు. ప్రత్తిపాటితో పాటు టిడిపి నాయకులు మారెళ్ల అప్పారావు, గుర్రం నాగపూర్ణచంద్రరావు, గట్టినేని రమేష్, కందుల రమణ, దొడ్డా చైతన్య, గరికపాటి ఆదిత్య, అంబటి ప్రభుదాస్, సుదర్శన్, బాచిన శరత్, పసుమర్రు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుడు వెంకటేశ్వర్లు ఆత్మహత్యాయత్నం

**చిలకలూరిపేట, సెప్టెంబరు3,ప్రభాతవార్త:**

పట్టణంలోని వైసిపి కార్యాలయం ముందు కల్లుగీత కార్మికుడు వెంకటేశ్వర్లు ఆత్మహత్యాయత్నం చేశాడు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మానుకొండవారిపాలెం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు పోతునూరి వెంకటేశ్వర్లు వైసిపి కార్యాలయం ముందుకు వచ్చి తనకు అన్యాయం జరిగిందని ఆవేదన చెందుతూ, గట్టిగా అరుస్తూ తనకు న్యాయం చేయాలని మాట్లాడుతూనే తనతో తెచ్చుకున్న పురుగుమందు డబ్బాలోని మందును తాగి రోడ్డుపై పడిపోయాడు. స్దానికులు కొందరు అతనిని స్దానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రాధమిక చికిత్స అనంతరం అతనిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



**కల్లుగీత కార్మికుడు పి వెంకటేశ్వర్లు**

# బాపూజి వృద్ధాశ్రమంలో వస్త్రదానం

**చిలకలూరిపేట, సెప్టెంబరు3,ప్రభాతవార్త:**



పట్టణంలో చీరాల రోడ్ నందుగల బాపూజి వృద్ధాశ్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు వృద్దులకు వస్త్రాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొప్పురావూరి సత్యనారాయణ వర్దంతి సందర్భంగా ఆయన భార్య ఆర్దిక సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవోపా రాష్ట్ర నాయకుడు పొట్టి శ్రీరాములు, శిఖాకొల్లి పాపారావు, భాస్కరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ బొమ్మను ఇండియన్ కరెన్సీపై ముద్రించేందుకు కృషి

**నరసరావుపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** ఇండియన్ కరెన్సీలో అంబేద్కర్ బొమ్మను ముద్రించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి అసెంబ్లీలో తీర్మానం చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు. ఆంధ్రా ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో అధ్యక్షులు కాల్వ రవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ బలహీన వర్గాలతో పాటు అగ్రవర్ణ పేదలకు, మహిళలకు, వృద్ధులకు మంచి జరిగే ఎన్నో కార్యక్రమాలను అంబేద్కర్ చేశారని తెలిపారు. అంబేద్కర్ దేశానికి దిశ నిర్దేశం చేశారని తెలిపారు. బాధితురాలు ఆయన గొప్పతనాన్ని చాటే విధంగా ఆ మహనీయుని బొమ్మను కరెన్సీపై ముద్రించేందుకు కృషి చేస్తామన్నారు. ఆంధ్రా ఎమ్మార్పీయస్ అధ్యక్షులు కాల్వ రవి ఈ డిమాండ్ కొరకు ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవదానం, పంగులూరి విజయ్‌కుమార్, మార్క్, నవబాబు పాల్గొన్నారు.



**కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వైకాపాతో సాకారం అయ్యింది

**నరసరావుపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిఎం జగన్‌తో సాకారం అయ్యిందని ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక టౌన్‌హాల్లో సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ కృతజ్ఞత సభకు ఎమ్మెల్యే గోపిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపి ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ



**కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**

సిఎం వై.ఎస్.జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే 1.34 లక్షల శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించడం జరిగిందన్నారు. నాలుగు నెలల్లోనే బర్తీ ప్రక్రియను పూర్తి చేశారని తెలిపారు. నిబంధనల ప్రకారం అర్హులైన వారికి జూన్ నెలాఖరు నాటికి ప్రొబిషన్ డిక్లరేషన్ ప్రక్రియను పూర్తి చేసి ఆగస్టు 1న పెరిగిన జీతాలు అమలు చేయాలని ఈ ఏడాది జనవరిలోనే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బంది అందరూ ప్రజలకు మంచి సేవలందించి పాలనలో నూతన ఒరవడిని సృష్టించారని తెలిపారు. ప్రజా సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించి ఇబ్బంది లేకుండా చేస్తున్నారని తెలిపారు. యువతకు ఇచ్చిన మాటను నెరవేర్చిన వ్యక్తి సిఎం జగన్ అని తెలిపారు. ఎల్లో మీడియాలో దుష్ప్రచారం చేసి అందరిని అయోమయంలో పడవేసేందుకు చంద్రబాబు చేసిన కుట్రలు నిజం కాలేదని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర, ఇంజనీర్ కొమ్మసాని కమలాకరరెడ్డి, మద్దిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయకస్వామి మండపాలకు కానుక

**నరసరావుపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** గణపతి నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని వినాయకుని మండపాలకు చిరు కానుకను గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ చింతా కిరణ్‌కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ చింతా కిరణ్‌కుమార్ అందించే సేవా కార్యక్రమాలను అభినందించారు. అదే విధంగా నరసరావుపేట నుండి గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్‌కు ఆయన డైరెక్టర్‌గా కొనసాగుతూ తనవంతుగా ప్రభుత్వానికి చేయూతను అందిస్తున్నారని తెలిపారు. వినాయకచవితి సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన అనేక మండపాల్లో ప్రతి రోజు గణనాధుని దయతో భక్తులు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి మండపానికి 25 కేజీల బియ్యం అందించి చింతా కిరణ్ అక్కడ నిర్వహించే కార్యక్రమాలకు తనవంతు చేయూతను అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చింతా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తనకు ప్రోత్సాహం ఇచ్చిన ఎమ్మెల్యే గోపిరెడ్డికి, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాగులూరి రమణారెడ్డి, మద్దిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ తర్వాత సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవకాశాలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఏపి స్టేట్ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏపి సమాచార సాంకేతిక అకాడమి, బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా శనివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్‌సిఎల్ కంపెనీ శనివారం జాబ్‌మేళాను నిర్వహించడం సంతోషమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏపిఎస్ఎస్‌డిసి నుంచి షేక్.బాజీబాబు, ఇంటర్మీడియట్ బోర్డు నుండి లీలావతి, ఏపి ఐటిఏ నుండి వై.రోశిరెడ్డి, హెచ్‌సిఎల్ నుండి సాయికృష్ణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటర్ తర్వాత విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవకాశాలను ఎలా పొందవచ్చో అవగాహన కల్పించారు. ఐటి రంగంలో ఇంటర్ తర్వాత ఎటువంటి శిక్షణ పొందాలో తెలియజేశారు. శిక్షణా సమయంలో విద్యార్థులకు రూ.10 వేలు స్టైఫండ్ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు.


# పొలంబడి శిక్షణా కార్యక్రమం

**నకరికల్లు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**

పొలంబడి శిక్షణా కార్యక్రమాన్ని మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో శనివారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కె.దేవదాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిడుగురాళ్ళ సహాయ వ్యవసాయ సంచాలకులు బత్తుల శ్రీకృష్ణదేవరాయలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడిఏ బత్తుల శ్రీకృష్ణదేవరాయలు మిత్ర, శత్రు పురుగులను గుర్తించడం, మిత్ర పురుగుల వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. గట్లపై రక్షక, ఆకర్షక పంటలను నాటాలన్నారు. అలాగే పొలంబడి ప్లాటు ఎంపిక సమగ్ర పంటల యాజమాన్యక్షేత్రం, ఇచ్చిక క్షేత్రం, రైతు క్షేత్రం, ప్రీ బ్యాలెట్ బాక్స్ టెస్ట్, పొలం పరిసరాల విశ్లేషణ గురించి వ్యవసాయ సహాయకులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# ఎస్‌ఆర్‌కెటి కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

**నరసరావుపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** ఎస్‌ఆర్‌కెటి కాలనీలో సమస్యలు పరిష్కరించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. కాలనీలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ టిడిపి హయాంలో కాలనీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 18 వీధులు ఇక్కడ ఉన్నాయన్నారు. స్థానికులకు డ్రైయినేజీ, రోడ్లు, మంచినీటి సౌకర్యం లేవన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అందరికీ న్యాయం చేస్తామన్నారు. కొన్ని వీధుల్లో బురద ఉండి తుంగ పెరిగిందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు కాలనీ వైపు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదన్నారు. కరోనా సమయంలోనూ తెలుగుదేశం పార్టీ స్థానికులను ఆదుకుందని గుర్తు చేశారు. సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



**కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు**

# లింగంగుంట్ల అంగన్‌వాడీ సెంటర్‌లో పోషకాహార వారోత్సవాలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** మండలంలోని లింగంగుంట్ల అంగన్‌వాడీ సెంటర్‌లో పోషకాహార వారోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కె.వి.ఎస్.ప్రసాద్, ఏఎన్ఎం విజయలక్ష్మి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం 7వతేదీ వరకు పోషకాహార వారోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌లో గర్భవతులకు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పదార్థాలతో వివిధ రకాల వంటకాలను తయారు చేసి ప్రదర్శించడం సంతోషమన్నారు. బాలామృతం, బూరెలు, రాగి లడ్డు, ఆకుకూర పకోడి, చపాతి, జొన్నరొట్టె, మొలకలు వంటివి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలతో ఏ విధంగా వంటలు తయారు చేసుకోవాలో తెలియజేశారు. కార్యక్రమంలో సుజాత, ధనలక్ష్మి, ప్రియదర్శిని పాల్గొన్నారు.

# నూజెండ్లలో ఘనంగా గణేష్ నిమజ్జనం

**నూజెండ్ల, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల, రవ్వారం, పమిడిపాడు తదితర గ్రామాల్లో వినాయకచవితి పండగ ఉత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా భారీ గణేష్ విగ్రహాలు నిమజ్జమానికి తరలించారు. యువతీ, యువకులు, మహిళలు పండగ వేడుకల్లో ఉత్సహంగా పాల్గొన్నారు. భక్తులకు స్వామివారి ప్రసాదాలు, అన్నదాన వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే భారీ మొత్తంలోనే స్వామివారి లడ్డూ వేలం పాటలు జరిగాయి. స్వామివారి విగ్రహాలను గ్రామాల్లోని ప్రతి వీధిలో తిప్పుతూ జై భోలో గణేష్ మహరాజ్‌కి జై అంటూ కోలాహంగా సందడి వాతావరణం మధ్య ఘనంగా స్వామివారిని నిమజ్జన కార్యక్రమానికి తరలిస్తున్నారు.

# రైతులు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి

**వినుకొండ, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** రైతులు పండించే ఉద్యాన పంట వివరాలను తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ ద్వారా నమోదు చేయించుకోవాలని వినుకొండ ఉద్యాన అధికారి ఎస్.కె నబి రసూల్ తెలిపారు. శావల్యాపురం మండలం కారుమంచి గ్రామంలో పంట నమోదు ప్రక్రియను క్షే త్రస్థాయి పరిశీలన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంట ఈ క్రాప్ బుకింగ్ నమోదు ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. ప్రధానంగా పంట కొనుగోలు, ఉచిత భీమా, సున్నా వడ్డీ రుణాలు, పంట నష్ట పరిహారం, రాయితీపై వ్యవసాయ పనిముట్లు పొందవచ్చన్నారు. పంట నమోదు చేసుకొనే రైతులు తమ ఆధార్, 1బి జిరాక్స్‌లతో ఈ క్రాప్ నమోదు చేయించుకోవచ్చని తెలిపారు.

# పౌష్టికాహారంపై బాలింతలు, గర్భిణీలకు అవగాహన

**వినుకొండ, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** మండలంలోని ఏనుగుపాలెం సెక్టార్ పరిధిలోని చెట్టుపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై గర్భిణీలకు,బాలింతలకు అవగాహన కార్యక్రమం



శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మాణిక్యమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీలు తప ్పని సరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషిక విలువలు గల ఆహారం తీసుకోవడం ద్వారా ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావని తెలిపారు. అలాగే రక్తహీనతపై అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం బి. నూర్జహాన్, ఎం.ఎల్‌హెచ్‌పి భవాని, అంగన్‌వాడీ కార్యకర్త టి. కృపారాణి, వార్డు మెంబర్ ఆశావర్కర్, తల్లులు పాల్గొన్నారు.

# జీవన నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన

**క్రోసూరు సెప్టెంబర్ 3 ప్రభాత వార్త :** మండల కేంద్రంలోని ఉచిత కంప్యూటర్ సెంటర్ నందు గుడ్‌షెప్పర్డ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలోశనివారంవారం విద్యార్థులకు జీవన నైపుణ్యాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ విన్నరసి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ముఖ్యంగా 10 జీవన నైపుణ్యాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సృజనాత్మక నైపుణ్యం, విమర్శనాత్మక నైపుణ్యాలు, నిర్ణయం తీసుకొనే నైపుణ్యం, సమస్యను పరిష్కరించే నైపుణ్యం, అంతర్గత సంబంధాలు, భావ ప్రచార నైపుణ్యాలు, స్వియ అవగాహన, యంపతి, ఎమోషనల్, ఒత్తిడి వంటి నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ డియాన, కంప్యూటర్ టీచర్ కవిత, లలిత, పవన్, బాబురావు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 10 వ తరగతి విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందజేత

**క్రోసూరు సెప్టెంబర్ 3 ప్రభాత వార్త :** మండలంలోని దొడ్లేరు గ్రామంలో 1976-77 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు దొడ్లేరు హైస్కూల్ లో ప్రతి సంవత్సరం 10 వ తరగతిలో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు గత 5 సం.ల నుండి ఇవ్వడం జరుగుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు యస్. మెహరున్నీసా తెలిపారు. ఈ సందర్భంగా శనివారం 2021-22 ఏడాది 10 వ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన 10 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మెహరున్నిసా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం అనంతరం టీచర్స్ డే సందర్భంగా ఐదుగురు ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి హేమలత, కోశాధికారి భారతి, సభ్యులు ఖాశింసైదా, రత్నకుమారి, రవీంద్రశర్మ, మస్తాన్‌వలి, రామకృష్ణారెడ్డి, జాన్‌షైదా, హెడ్ మాస్టర్ శంకుతల, వాసుదేవరెడ్డి, ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



**ముందస్తుగా టీచర్ డే సందర్భంగా టీచర్లను సన్మానిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల సంక్షేమ**

# దొడ్లేరులో బాలింతలకు, గర్భిణీలకు పోషకాహారం పై అవగాహన

**క్రోసూరు సెప్టెంబర్ 3 ప్రభాత వార్త :** మండలంలోని దొడ్లేరు గ్రామంలో శనివారం 75 తాళ్ళూరు ప్రాజెక్టు సిడిపివో స్వర్ణ, దొడ్లేరు సెక్టార్ సూపర్ వైజర్ మాధవి ఆదేశానుసారం ఈ నెల 1 వ తేది నుండి 30వ తేది వరకు పోషకాహర మహోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శనివారం దొడ్లేరు 2 వ అంగన్‌వాడీ కేంద్రంలో ఎంఎల్‌హెచ్ బాదం భూల,సర్పంచ్ ముక్కు అంజలి , మహిళా పోలీసులు ప్రకాశమ్మ, మౌనిక ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్స్ సునీత షేక్ షాజీర, షేక్ రిహాన, దుర్గభవాని పోషకాహార ప్రదర్శనను నిర్వహించి, వైఎస్ఆర్ న్యూట్రి పంపిణీ చేసి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషకారం తీసుకోవాలని సూచించారు.ప్రతి తల్లి తన బిడ్డకు 6 నెలల వరకు తల్లి పాలు ఇవ్వాలని తెలిపారు. రక్త హీనత రాకుండా ఉండాలంటే తప్పని సరిగా బాలింతలు, గర్భిణీలు తక్కువ ధరలో లభించే పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు.



# అభి డెంటల్ మరియు వికాస్ స్కూల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**గురజాల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త,** గురజాల వికాస్ ఇంగ్లీష్ మీడియం మరియు అభి డెంటల్-స్కిన్ క్లినిక్‌సంయుక్త ఆధ్వర్యంలో డెంటల్ మరియు స్కిన్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లా అభి హెన్నిలా పళ్ళ సమస్యలు,స్కిన్ సమస్యలు వాటి పై విద్యార్థులకు



అవగహన కల్పించారు. 350 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మెనేజ్‌మెంట్ ఆడపా శ్రీనివాసరావు, కృష్ణవేణి, జాన్, స్కూల్ సిబ్బంది, హస్పటల్ సిబ్బంది పి.ఆర్.ఓ శ్రీనివాసరావు, నర్సు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# నేడు మహా అన్నదాన కార్యక్రమం

**గురజాల, సెప్టెంబరు3, ప్రభాతవార్త,**

నేడు గురజాల పట్టణంలో మహా అన్నదాన కార్యక్రమంనిర్వహిస్తున్నట్టు పట్టణ ఆర్యవైశ్య గణేష్ ఉత్సవ కమిటీ తెలిపారు. స్దానిక గాంధీ బొమ్మ సెంటర్‌నందు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం 19వ గణేష్ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించవలసినదిగా కోరారు.

# తెనాలిలో టీడీపీ అన్నా క్యాంటిన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

**--పురవేదిక వద్ద ఆహారం పంపిణీ చేస్తున్న తేదేపా కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు--పోలీసుల దాడిలో పలువురు నేతలకు తీవ్రగాయాలు**

**తెనాలి,సెప్టెంబరు 3 (ప్రభాతవార్త):** తెనాలిలో మార్కెట్ సెంటర్‌లో టీడీపీ నిర్వహిస్తున్న అన్నాక్యాంటీన్ వద్ద శనివారం తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.వివరాల్లోకి వెళితే గత నెల 12 వ తేదీన మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మార్కెట్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం ఎదుట పేదలకు అన్నాక్యాంటీన్ సేవలు ప్రారంభమయ్యాయి.నాటి నుండి నేటి వరకు దాతల సహకారంతో పేదలకు నాణ్యమైన ఆహారాన్ని మధ్యాహ్న భోజనంగా



పురవేదిక వద్ద ఆహారం పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు

అందిస్తున్నారు.కాగా ఇటీవల కాలంలో 5 రోజుల క్రితం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,ఐక్యవేదిక ఆధ్వర్యంలో మార్కెట్ సెంటర్‌లోనే గాంధీ విగ్రహం ఎదుట పేదలకు నిత్య అన్నదానం ఏర్పాటు చేశారు.టీడీపీ,వైసీపీ పోటా పోటీగా ప్రతి రోజూ పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ట్రాఫిక్‌కు ఇబ్బందిగా ఉందంటూ రెండు రోజుల క్రితం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇరువర్గాలకు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని మరోచోట సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు.అధికారుల నోటీసులను ఖాతరు చేయకుండా శుక్రవారం ఇరుపార్టీలు యధావిధిగా అన్నదానం నిర్వహించాయి.ప్రజల సౌకర్యార్థం ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించాలని టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసుల సహాయాన్ని కోరారు.దీంతో శనివారం ఉదయం 7 గంటల నుండి మార్కెట్ ప్రాంతంలో పోలీసులు బారికేడ్లు,ముళ్ళకంచె ఏర్పాటు చేసి నిభంధనలు కఠినతరం



పోలీసులు,టీడీపీ శ్రేణులకు మధ్య వాదులాట జరుగుతున్న దృశ్యం

చేశారు.విషయం తెలుసుకున్న టీడీపీ మరియు ఐక్యవేదిక నాయకులు మధ్యాహ్నం సమయంలో మార్కెట్ సెంటర్‌కు చేరుకుని పోలీసులతో వాగ్వివాదానికి దిగారు.టీడీపీ వర్గీయులు మార్కెట్ ప్రాంతంలోని అన్నాబత్తుని పురవేదిక వద్ద ఆహారం పంపిణీ చేశారు.పోలీసుల ఆంక్షలు అతిక్రమించి నిభంధనలు విరుద్ధంగా అన్నదానం నిర్వహిస్తున్నారని తేదేపా శ్రేణులపై పోలీసు యంత్రాంగం వాదులాటకు దిగారు.ఈ నేపధ్యంలో మార్కెట్ ప్రాంతమంతటా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.పేదోడికి ఉచితంగా పట్టెడన్నం పెడుతున్న తమపై ఈ నిర్భందకాండ ఏమిటని టీడీపీ నాయకులు అధికారులను ప్రశ్నించారు.అధికారులు,టీడీపీ నేతల పరస్పర వాదులాటలో తీవ్ర పరిణామాలు చోటు చేసుకున్నాయి.పురవేదికపై నుండి నేతలను పోలీస్‌స్టేషనుకు తరలించే ప్రయత్నంలో పలువురు కార్యకర్తలు గాయాలపాలైయ్యారు.క్షతగాత్రులను స్థానిక తెనాలి ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించి వైద్యం అందించారు.మాజీమంత్రి నక్కా ఆనందబాబు దాడిలో గాయపడిన బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ దుర్మార్గమైన చర్యలకు శనివారం తెనాలిలో జరిగిన ఉద్రిక్త పరిస్థితులు అద్దం పడతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులను అడ్డం పెట్టుకుని ఎన్ని దుర్మార్గాలను చేసినా వెన్నక్కి తగ్గేదిలేదని హెచ్చరించారు.తెనాలి మార్కెట్ సెంటర్‌లో టీడీపీ అన్నాక్యాంటీన్ సేవలు కొనసాగుతాయని స్పష్టం



దాడిలో గాయపడ్డ టీడీపీ నేతలను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

చేశారు.పోలీసులు దాడిలో గాయపడ్డ టీడీపీ శ్రేణులకు పార్టీ అండగా ఉంటుందని వెల్లడించారు.అందరినీ గుర్తు పెట్టుకుంటామని రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని విరుచుకు పడ్డారు.అనేక నాటకీయ పరిణామాల మధ్య తెనాలి మార్కెట్ సెంటర్‌కు అన్నదాన సేవా కార్యక్రమాలు పూర్తి స్థాయిలో రాజకీయ రంగు పులుముకున్నాయి.దాదాపు 150 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు.ముగ్గురు డీఎస్పీలు,పలువురు సిఐలు,పరిస్థితిని సమీక్షించారు.

# గులాబిరంగు పురుగు పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గుంటూరు రూరల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** గులాబి రంగు పురుగు పట్ల ప్రత్తిరైతులు అప్రమత్తంగా ఉండాలని పలువురు శాస్త్రవేత్తలు కోరారు. పురుగు నివారణకు పలురకాల సలహాలు, సూచనలు అందించారు. గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డలో శనివారం ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, లాం ఫారం శాస్త్రవేత్తల



ఆధ్వర్యంలో 'గులాబి రంగు పురుగు నివారణ-అప్రమత్తత' అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పురుగు నివారణకు రైతులు సామూహికంగా ఎకరాకు 10-15 బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఫలితంగా గుడ్డు దశలోనే పురుగును అదుపుచే యవచ్చునని సూచించారు. సమగ్ర సస్య రక్షణలో భాగంగా లింగాకర్షణ బుట్టలు చాలా ప్రాముఖ్యమైన పాత్రను పోషిస్తాయని వారు రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు ఉచితంగా బుట్టలు పంపిణీ చేశారు. కార్య క్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సహసంచాలకులు ఇంఛార్జి బి.శ్రీలక్ష్మి, ఎం.సుధారాణి, ప్రధాన శాస్త్రవేత్త(ప్రత్తి) కిశోర్‌బాబు, ఏరువాక కేంద్రం గుంటూరు, ఇతర శాస్త్రవేత్తలు డయానా, వెంకటలక్ష్మి, శివారెడ్డి పాల్గొన్నారు. వ్యవసాయశాఖ తరపున డీడీఏ రామాంజనేయులు, నరసింహులు, ఎంఏవోలు నరసింహులు(తాడికొండ), సుబ్రహ్మణ్యం(గుంటూరు), గ్రామ ఉప సర్పంచ్ వంగా నవీన్‌రెడ్డి, ఏపీసీఎన్ఎఫ్ అధికారులు, రిలయన్స్ ప్రతినిధి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుడు సతీష్ మృతి

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**
భారతీయ జనతాపార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి తాడువాయి సతీష్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో శనివారం మృతిచెందారు. రావిపాడురోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృత్యువాతపడ్డారు. గురజాలకు వెళ్ళి తిరిగి వస్తుండగా రావిపాడు గ్రామం వద్ద ఉన్న పుల్కా పాయింట్ సమీపంలో ప్రమాదానికి గురయ్యారు. పట్టణ అధ్యక్షులు రంగిశెట్టి రామకృష్ణ ప్రమాద స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సతీష్‌కుమార్ మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# జెఎన్‌టియు విద్యార్థుల ఇండస్ట్రియల్ టూర్

**నరసరావుపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** జెఎన్‌టియు నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులు ఇండస్ట్రియల్ టూర్‌ను శనివారం నిర్వహించారు. నాగార్జునసాగర్‌లో డ్యామ్, పవర్ ప్రాజెక్ట్స్‌ను తిలకించి వారు అక్కడ జరిగే వివిధ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. సాగర్ డ్యామ్ డిజైన్‌లో ఉన్న టెక్నాలజీని, దాని నిర్మాణాన్ని తెలియజేశారు. పవర్ ప్రాజెక్ట్‌లో ఉన్న టెక్నాలజీ ప్రాక్టికల్‌గా విద్యార్థులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల కె.శోభన్‌బాబు, వై.ఎస్.కిషోర్‌బాబు, ఎల్.సతీష్, సాల్మా, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి : కమిషనర్

**నరసరావుపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**
ఓటర్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర శనివారం సూచించారు. ఈ నెల 4వతేదీ నుండి పట్టణంలో ప్రత్యేక క్యాంప్ జరుగుతుందన్నారు. బిఎల్‌ఓల ద్వారా డోర్ టూ డోర్ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. ప్రత్యేక క్యాంప్‌కు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఓటర్లందరూ స్వచ్ఛందంగా తమ సిబ్బందికి సహకరించాలని కమిషనర్ డి.రవీంద్ర కోరారు.

# వివాహ ప్రకటనతో మోసం చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**వివాహ ప్రకటనలో తాను విదేశాలలో ఉద్యోగం చేస్తున్నట్లు నమ్మించి యువతిని, యువతి తల్లిదండ్రులను మోసం చేసిన వ్యక్తిపై బాధితులు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. బాధితులు ఫిర్యాదులో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామిరెడ్డిపేటలో నివాసం ఉంటున్న ఓ యువతిని జీవనసాయి అనే మ్యాట్రిమోని వెబ్‌సైట్ ద్వారా శ్రీకాంత్ అనే యువకుడు తన ప్రొఫైల్‌తో వివరాలు పెట్టాడు. సాఫ్ట్‌వేర్ అమ్మాయి కావాలని వెబ్‌సైట్‌లో ఫోన్ నెంబర్లు ఇచ్చి కాంటాక్ట్ అయ్యారు. యువతిని నమ్మించి రూ.48 లక్షలు దోచుకున్నారు. మోసపోయామని తెలుసుకున్న యువతి కుటుంబసభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వివరాలతో ఫిర్యాదు చేశారు. సి.ఐ.అశోక్‌బాబు త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని తెలిపారు.

# జగ్గయ్యపేట అన్నక్యాంటీన్‌లో నిరంతరాయంగా అన్నదానం

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** దివంగత మాజీ ముఖ్యమంత్రి, అన్న నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకునే పట్టణంలోని సీతారామపురంలో అన్నక్యాంటీన్‌లో 54వ రోజు శుక్రవారం కూడా నిరంతరాయంగా కార్మికులు, పేదలు, కూలీలకు అన్నదానం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, మాజీ ఎంఎల్ఏ రాజగోపాల్ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న అన్నక్యాంటీన్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు అల్లుడు దివంగత నార్నేంద్రుల మురళీప్రవీణ్ పుట్టిన రోజు సందర్భంగా అన్నప్రసాదం ఏర్పాటుచేశారు. సుబ్బారావుతోపాటు, కొప్పు సుధాకర్, పద్మనాభుని కుటుంబరావు అన్నదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు శ్రీరాం ధనుంజయ, టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, కేళీ నాగేశ్వరరావు, పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు, పున్నా ఉపే ంద్ర, కాటగాని స్వామిగౌడ్, కుమ్మరికుంట్ల సత్తమ్మరావు, చెరుకూరి నాగరాజు, షేక్ అక్బర్, పోలిశెట్టి అవినాష్, గంజి కొడ, సర్వేపల్లి శ్రీను, ఎస్ఎస్ఆర్ యూత్ పాల్గొన్నారు.

# వైకాపా కార్యాలయంలో లక్ష్మీగణపతి హోమం

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
పట్టణంలోని కోదాడ రోడ్‌లోగల వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ పార్టీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను సతీమణి, విమలాభాను దంపతులు ప్రత్యేక పూజలు, లక్ష్మీ గణపతి హోమ కార్యక్రమాలను శా స్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం విమలాభాను ఫౌండేషన్ సంస్థ చైర్మన్ సామినేని విమలాభాను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ఉదయభాను ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# శ్రీచింతామణి అభయాంజనేయస్వామి ఆలయంలో నాణాలతో శ్రీమహాలక్ష్మి తులాభారం

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
జగ్గయ్యపేట పట్టణంలోని శాంతినగర్ శ్రీచింతామణి అభయాంజనేయస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా శుక్రవారం భక్తులు సమీకరించిన నాణాలతో మహాలక్ష్మి తులాభారం వేడుక జరిపారు. ఉదయం శ్రీమహాలక్ష్మి అమ్మవారికి సహస్ర తులసీ దళార్చన, సామూహిక కుంకుమర్చనలను అర్చకులు పరాశరం సురేష్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని సేవించారు. అనంతరం శ్రీచింతామణి అభయాంజనేయస్వామి ఆలయ కమిటి ప్రతినిధులు తీర్థప్రసాద గోష్టి జరిపారు.

# ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుక

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను జనసేన కార్యకర్తలు పట్టణంలో పలుచోట్ల సంబరంగా నిర్వహించారు. తొలుత స్థానిక ప్రభుత్వవైద్యశాలలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. అనంతరం కమలా సినీథియేటర్ కూడలిలో భారీ కేక్‌కట్‌చేసి పంపిణీచేశారు. కార్యక్రమాల్లో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు తులసి బ్రహ్మం, మోసిన్ అహ్మద్, షౌకత్ అలీ, నాగయ్య, సైదులు, సమీర్, త్రిశాంత్, అరవింద్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల బియ్యాన్ని బొక్కేసిన ప్రభుత్వం

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** పేద ప్రజలకు అందాల్సిన బియ్యాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం బొక్కేసిందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ఉచిత రేషన్ ఎగ్గొట్టారని, అందుకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ పేదలకు అందించాల్సిన ఉచిత రేషన్‌ను ఎగ్గొట్టొద్దని, పేదల



ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, నాయకులు

కడుపు కొట్టొద్దని నినాదాలు చేశారు. జగన్మోహనరెడ్డి అధికారంలో వచ్చాక పేద ప్రజలకు సంబంధించిన బియ్యం కార్డులను తీసేశారన్నారు. తమ టిడిపి ప్రభుత్వ హయాంలో 1.47కోట్ల కార్డులుంటే జగన్‌రెడ్డి ప్రభుత్వం 1.44కోట్లకు చేర్చిందన్నారు. అంటే పెద్ద మొత్తలంలో పేదల కార్డులను తీసేశారన్నారు. పేద ప్రజలకు న్యాయం చేస్తామని అధికారంలోకి వచ్చిన జగన్‌నరెడ్డి పేదల కార్డులను తీసేసి వారి కడుపులు మాడ్చాడన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు ప్రతి నెలా ఉచితంగా రేషన్ ఇస్తుంటే దాన్ని పేదలకు చెందకుండా జగన్‌రెడ్డి నాయకులు మెక్కేసేశారన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారం చేపట్టాక పాలను పూర్తిగా పడకేసిందన్నారు. పేదలకు ఇవ్వాల్సిన రంజాన్‌తోఫా, సంక్రాంతి కానుక,క్రిస్మస్ కానుకలను పూర్తిగా తీసేసి ఆయా వర్గాలకు సంబంధించిన ప్రజలను పండుగలకు దూరం చేసిందన్నారు. పేదల ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం ఒక్క టిడిపి మాత్రమేనని ప్రజలు గుర్తించాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్రాణం హరిబాబు, బొర్రు రామరావు, బండ్లమూడి బాబూరావు, చలమశెట్టి సీతారామయ్య, మాదల వెంకటేశ్వర్లు, చెన్నుపాటి భాస్కర్,ఆరె వరప్రసాద్, చీమకుర్తి నాగభూషణరావు(అచ్చియ్య), అనిశెట్టి వీరబాబు, జానీ, ఫైరోజ్‌ఖాన్, కత్తుల రవికిరణ్, అనిశెట్టి వీరబాబు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల పరిశీలన

**దుర్గి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** దుర్గి, ధర్మవరం గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను శనివారం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతినిధి డాక్టర్ హరితారెడ్డి సందర్శించారు. ఉప కేంద్రాలలో అందుతున్న ఇమ్యునైజేషన్, వా క్సినేషన్‌ను ఆమె పరిశీలించారు. మాతా శిశు సంరక్షణ కార్డులను తనిఖీ చేశారు. వ్యాక్సినేషన్ పంపిణీపై ఆరోగ్య



సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటిస్తూ ఈ వా క్సినేషన్‌ను అందించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట సిహెచ్ఒ మార్తమ్మ, హెచ్ఈ పద్మావతి, లలితకుమారి, ఎయన్‌యం విజయలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

# పోషక విలువలున్న ఆహారాన్ని భుజించాలి

**పెదనందిపాడు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**
ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని బాలింతలు,గర్భవతులు క్రమం తప్పకుండా తీసుకోని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని శనివారం పోషకాహార మాసోత్సవాలు భాగంగా పెదనందిపాడు ఎస్సీకాలనీ అంగన్‌వాడీ సెంటర్ నందు జరిగిన కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భారతీ మాట్లాడుతూ పోషకాహార లోపం వలనఅనేక ఆరోగ్యసమస్యలు వస్తాయన్నారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వలన ఆరోగ్యం పదిలంగా ఉండడంతోపాటు వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుందన్నారు.ప్రతి తల్లి బిడ్డకు ఆరునెలలపాటు తల్లిపాలు ఇవ్వాలన్నారు.దీని ద్వారా బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు.అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే ఆరు రకాల ఫుడ్ రాగిపిండి,బెల్లం,అటుకులు,జొన్న పిండి,ఎండు ఖర్జూరం,వైఎస్సార్ కిడ్స్ గర్భవతులు బాలింతలకు ప్రతినెలా ఇవ్వడం వీటిలో ఉండే పోషక విలువలున్న ఐరన్ గురించి తెలియజేయడం బిడ్డకు ఆరు నెలలు నిండిన దగ్గరనుండి మూడు సంవత్సరాలు వరకు బాలామృతం గురించి పోషక విలువలు గురించి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భారతి తెలిపారు.ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం భాగ్యలక్ష్మి,మహిళా పోలీస్ బిందుమాధవి,అంగన్‌వాడీ టీచర్స్,తల్లులు పాల్గొన్నారు.



# ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుక

**'జనసేన' నేతలు, కార్యకర్తల భారీ ర్యాలీ**

**పిడుగురాళ్ల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అర్థరాత్రి నుంచే సంబరాలు ప్రారంభించారు.. బాణాసంచాలను కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు.. అనంతరం కేక్



కట్ చేసి పిడుగురాళ్ల టౌన్‌లో భారీ బైక్ ర్యాలీతో పుట్టినరోజు వేడుకలను జరిపారు. పిడుగురాళ్ల మండలం జానపాడులో జనసైనికులు భారీ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. దీంతో జానపాడులో పండుగవాతావరణం నెలకొంది.. మండలంలోనిఅన్ని గ్రామాల్లో , యువత, గ్రామపెద్దలు పెద్దఎత్తున పాల్గొని పవన్‌కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల కాశీం సైదా, పిడుగురాళ్ల మండల జనసేన ఉపాధ్యక్షుడు బయ్యవరపు రమేష్, పెదకొలిమి కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులు చీదెళ్ల రాము, గుర్రం కోటేశ్వరరావు, షేక్ మదీనా, ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు దూదేకుల సలీం, కార్యదర్శులు మట్టం పరమేష్, గద్దబోయిన సతీష్, బేతంచర్ల నాగేశ్వరరావు, ప్రసాద్, శ్రీకాంత్, పవన్, ఆనంద్, చంటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పెరిగిపోతున్న ట్రాఫిక్

**మాచర్ల క్రైం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** పట్టణంలో రోజు రోజుకు ట్రాఫిక్ పెరిగిపోతుంది. మాచర్ల నియోజక వర్గం కావటంతో వివిధ మండలాల నుంచి, గ్రామాల నుంచి నిత్యవసర సరుకులు కోసం, ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ వేలాది మంది మాచర్ల పట్టణానికి వస్తుంటారు. అంతేకాకుండా వీరితో పాటు ఆర్టీసి బస్సులు, లారీలు, కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలు వంటి వాహనాలు వందలాదిగా వస్తుంటాయి. వీటితో పాటు పట్టణంలోని ఆటోలు, ఇతర వాహనాలు, వివిధ అవసరాల నిమిత్తం షాపుల ముందు నిలుపుతున్న వాహనాలతో ట్రాఫిక్ మరింత ఇబ్బందిగా మారుతుంది. కొందరు ఆటోవాలాలు తమ ఇష్టానుసారంగా అకస్మాత్తుగా ఎక్కడబడితే అక్కడ ఆపుతుండటం, మరికొందరు అతివేగంగా వెళ్ళేవారితో ఇబ్బందిగా మారుతుంది. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, రింగురోడ్డు, బస్టాండ్ సెంటర్, రామాటాకీస్ లైన్, నెహ్రూనగర్ ప్రాంతాలలో మరింత ఎక్కువగా ట్రాఫిక్ పెరిగిపోతుంది. కొందరు తమ ఇష్టానుసారంగా షాపుల ముందు పండ్లు, పూల, కాయగూరల తోపుడు బండ్లు వారు రోడ్డు పైకి రావటం చేస్తున్నారు. రామాటాకీస్ ప్రాంతంలో షాపుల ముందు చిన్న చిన్న బంకుల వారు మరింత ఎక్కువ మంది ఉండటమే కాకుండా బంకు ముందు సైతం మరో షాపులు వెలుస్తుండటం మరింత బాధాకరంగా ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా ప్రధాన రహదారిలోని కాలువలు దాటి ఎటువంటి బంకులు, వాహనాలు, ఇతర వ్యాపారాలు వంటివి చేయకూడదు. నిలుపకూడదు. కాని కొందరి స్వార్థం కారణంగా వారి ఇష్టానుసారంగా ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి బంకులు వేసి వాటిని అద్దెలికిస్తున్నట్లు పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ బంకుల వలన కూడా ట్రాఫిక్‌కు మరింత ఇబ్బంది ఏర్పడింది. ప్రధాన రహదారిలో ఎక్కడ కాస్తంత స్థలం దొరికినా ముందుగా తోపుడు బండి పెడతారు. పోలీసులు వస్తుండటం చూసి అటూ ఇటూ జరుపుతుంటారు. కొన్ని రోజుల తరువాత చిన్న బంకు ఏర్పాటు చేస్తారు. ఆ తరువాత కొన్నాళ్ళకు కట్టుబడి చేసే వరకు వస్తారు. ఇలా ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతుండటం గమనార్హం. ఇంకొందరైతే బుట్టలు తీసుకొచ్చి, బస్తాలు తీసుకొచ్చి ఓ ప్రాంతాన్ని ఎన్నుకొని అక్కడ నుంచి ప్రారంభించి చిన్నగా స్థిరపడిపోతారు. ఇలాగా జనాలు పెరిగిపోతుండటంతో వీరు రోడ్డుకు దగ్గరగా ఆక్రమిస్తుండటంతో ట్రాఫిక్ మరింత ఇబ్బందిగా మారుతుంది. పోలీసులు కల్పించుకొని వాహనదారులు, రోడ్డు ఆక్రమితదారుల పై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా వినాయక చవితి ప్రత్యేక పూజలు

**మాచర్ల టౌన్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**
వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని గడియారం స్తంభం వద్ద గల రామాలయం గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శ్రీ కోదండ సీతారామ గణేష్ సేవా కమిటీ సభ్యులు శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీ లో గెలుపొందిన ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి వినుకొండ యామిని, రెండవ బహుమతి ప్రవల్లిక, మూడో బహుమతి విజయలక్ష్మి, నాలుగవ బహుమతి కృష్ణవేణిలకు బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవనపల్లి శ్రీనివారావు, అప్పీ శ్రీను, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, భీమవరపు శ్రీనివాసరావు, జలగం శంకర్, జలగం సీతారామయ్య, షుకూర్ దేవనపల్లి మణికుమార్, జలగం శ్రీనివాసరావు, భీమవరపు రాజేష్, మట్టపల్లి శివకేశవ తదితరులున్నారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 7,211, మృతులు 25

## దేశంలో మొత్తం బాధితులు 4,44,47,148

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు3:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7,211 కేసులు నమోదయ్యాయి. 25మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,47,148కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,65,016 మంది కోలుకోగా54,167మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,965కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.69 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,02,377కి చేరగా,79,44,923మంది వరకు కోలుకున్నారు.1,48,257మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 67,58,702కి చేరింది. అందులో 66,78,212మంది కోలుకున్నారు. 70,845మంది మరణించారు.కర్నాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,53,205కి చేరింది.అందులో 40,07,910 మంది కోలుకున్నారు. 40,244 మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య 35,69,624కి చేరింది. అందులో 35,26,532 మంది కోలుకున్నారు. 38,036 మంది మరణించారు.

## నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా జస్టిస్ చంద్రచూడ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ (నల్సా)కు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్‌గా యుయులలిత్ నియామకం జరిగిన తర్వాత ఆ పోస్టు ఖాళీగా ఉంది. దీనితో తర్వాత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న చంద్రచూడ్‌ను నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఉత్తర్వులు జారీచేసారు. నల్సాను 1987లో ఒక ప్రత్యేక న్యాయసేవల చట్టంద్వారా ఏర్పాటు చేసారు. దేశంలోని బలహీనవర్గాలకు సత్వర న్యాయం అందించేందుకుగాను ఈ సంస్థను ఏర్పాటు చేసారు. చీఫ్‌జస్టిస్ ఈ సంస్థ పాట్రన్ ఇన్ ఛీఫ్‌గా వ్యవహరిస్తారు. ఆ తర్వాత సీనియర్ అయిన న్యాయమూర్తి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఉంటారు. అలాగే లలిత్ సేవలు కేవలం 73 రోజులపాటుమాత్రమే ఉండటంతో తదుపరి న్యాయమూర్తిగా జస్టిస్ చంద్రచూడ్ నియమితులయ్యే అవకాశం ఉంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతికి ముందు జస్టిస్ చంద్రచూడ్ అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేసారు. అంతకుముందు బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసారు.

## ఎయిమ్స్ పేరు మార్పిడిపై ఫ్యాకల్టీ అభ్యంతరం



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 3:** దేశవ్యాప్తంగా 20కిపైగా ఉన్న అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థలు (ఎయిమ్స్)పేర్లు మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ప్రాం తాలవారీగా ఉన్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధుల పేర్లను ఈ చరిత్రాత్మక సంస్థలకు పెట్టాలని తద్వారా ఆయాప్రాంతాలకు భౌగోళిక గుర్తింపు కూడా పెరు గుతుందని కేంద్రం భావిస్తోంది. కేంద్ర ఆరోగ్యశాఖ ఇందుకు సంబంధించి ఎలాంటి అధికారిక ధృశీకరణ ఇవ్వకపోయినా ఆయా సంస్థల్లోని ఫాకల్టీ విభాగాలనిపుణులు మాత్రం తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు. ఎయిమ్స్‌ద్వారానే ఈ సంస్థలకు అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చిందని, ఈ పేర్లు లేకుంటే వాటి గుర్తింపు లేకుండాపోతుందని వారు చెపుతున్నారు. ఎయిమ్స్ ఫాకల్టీ అసోసియేషన్ ఇందుకు సంబంధించి సంఘ సభ్యులనుంచి అభిప్రాయాలను సేకరిస్తోంది. ఫ్యాకల్టీసభ్యులకు లేఖలురాసిన ఎఫ్ఎయిమ్స్ ఢిల్లీ శాఖ గుర్తింపు నష్టపోతే సంస్థకు గుర్తింపుకూడా కోల్పోతామని, దేశంలోను, అంతర్జాతీయంగా కూడా ఎయిమ్స్‌కు గుర్తింపు హరించి పోతుందని అన్నారు. ఫెయిమ్స్ అధ్యక్షుడు డా.అచల్‌కుమార్ శ్రీవాస్తవ తన లేఖలో పేరుతోనే సంస్థకు గుర్తింపు వస్తుందని, శతాబ్దాలుగా కొన్ని సంస్థలు ఎలా చెలామణీ అయ్యాయని వారు చెప్పారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి, హార్వర్డ్ యూనివర్సిటీలు తమ పేరుతోనే అంతర్జాతీయ గుర్తింపునకు వచ్చాయన్నారు. అదేవిధంగా కోల్‌కత్తా, బాంబే, మద్రాస్ యూనివర్సిటీలు కూడా అదేపేరుతో కొనసాగుతున్నాయని, ఆప్రాం తాల్లోనే ఈ వర్సిటీలున్నాయని ఆయన గుర్తుచేసారు. ఇపుడు ఎయిమ్స్‌కు పేరు మార్పువల్ల ఆసంస్థలకు ఎంతోనష్టం వాటిల్లుతుందని అన్నారు. 1956లో ఎయిమ్స్‌ను వైద్యవిద్యలో ప్రతిష్టాత్మక సంస్థలుగా ఏర్పాటుచేసారన్నారు. పరిశోధన, వైద్యవిద్య, రోగుల సంరక్షణకోసం ఏర్పాటుచేసిన ఎయిమ్స్ పేరు మార్పిడి ఆలోచన ఈ తరుణంలో సంస్థ గుర్తింపునకు భంగం కలిగిస్తుందని ఫెయిమ్స్ అధ్యక్షుడు పేర్కొన్నారు. ఇప్పటికే దేశంలో ఎన్నో ఎయిమ్స్ పనిచేస్తున్నాయని, ఇపుడు ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన కింద మరికొన్ని స్థాపన జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. వాటి ఆరోగ్యపరమైన, వైద్యపరమైన పేర్లతోనే ఇవి గుర్తింపునకు వస్తాయని, వాటి ప్రాంతాలకు సైతం గుర్తింపు తెస్తాయన్నారు.

## విభజన చట్టంలోని హామీలు ఏమయ్యాయి?

### హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ఎవరిది?

### కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** తెలంగాణలో గడిచిన రెండు రోజులుగా కేంద్ర మంత్రిగా మీరు ప్రవర్తిస్తున్న తీరు, దానికి ప్రతిగా రాష్ట్ర ప్రభుత్వంలోని కొందరు మంత్రులు ప్రతిస్పందిస్తున్న విధానం అభ్యంతరకరంగా ఉందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు బహిరంగ లేఖ రాసారు. గడిచిన ఎనిమిది సంవత్సరాలుగా తెలంగాణ ఇరు ప్రభుత్వాలు కలిసి తీవ్ర అన్యాయంచేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, విభజన చట్టంలోని హామీల అమలుపై ఏ రోజు దృష్టిపెట్టలేదన్నారు. కానీ రేషన్ దుకాణాల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఫోటోల పంచాయతీ మాత్రం పతాక స్థాయికి తీసుకుని వెళ్లడం మీస్థాయికి తగ్గట్లుగా లేదన్నారు. విభజన చట్టం హామీలు, హైదరాబాద్ వరదలు వాటి పరిహారం, గోదావరి వరదలు రైతులకు పంట నష్టం పరిహారం, తెలంగాణ రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు, ఎంఎంటిఎస్ విస్తరణ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల నియంత్రణ, నిత్యావసర ధరల నియంత్రణ లాంటి అంశాలపై దృష్టి పెట్టి, ప్రజలకు మేలు, ఉపశనం కలుగుతుందన్నారు. కానీ వాటిని గాలికి వదిలేసి ఇప్పుడు మునుగోడు ఎన్నికల నేపథ్యంలో వీధినాటకాలు తెరలేపడాన్ని ప్రజలు గమనిస్తున్నాన్నారు. తెలంగాణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లిప్తత నిర్లక్ష్యం, చేసిన అన్యాయంపై ఇప్పటికే పలు సార్లు లేఖలు రాసానన్నారు. మీ సహచర మంత్రల దృష్టికి తీసుకుని వచ్చానన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా కీలక బాధ్యతల్లో ఉన్న మీ దృష్టికి సైతంతీసుకుని రావాలన్న ఉద్దేశ్యంతో ఈ లేఖ రాస్తున్నానని అన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం విషయంలో కాలక్షేపం చేస్తుండగా, ఖమ్మం జిల్లా బయ్యారంతో ఉక్కు కర్మాగారాన్ని మోడి ప్రభుత్వం అటకెక్కించింది అన్నారు. విభజన చట్టం హామీ మేరకు 4000 మెగావాట్ల ఎన్‌టిపిసి విద్యుత్ ప్లాంట్ విషయంలో నిర్లిప్తత ఉందన్నారు. ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వెనుకబడిన జిల్లాలకు నిధుల విషయంలో అన్ని జిల్లాలకు రూ.50కోట్లు ఇవ్వాల్సి ఉండగా, బిజెపి ప్రభుత్వం ఇచ్చింది సున్నా అన్నారు. తెలంగాణకు బిజెపి దోకా చేస్తుందన్నారు. విభజన చట్టంతో సంబంధం లేకుండా 2013లో యుపిఏ ప్రభుత్వం ఐటిఐఆర్‌ను మంజూరు చేస్తే, అధికారంలోకి వచ్చిన తరువాత రద్దుచేశారన్నారు. పాలమూరు రంగారెడ్డి దక్షిణ తెలంగాణకు ఎంతో కీలకం అయిన ఆ ప్రాజెక్టును రద్దు చేశారన్నారు. నిజామబాద్ పసుపు బోర్డు మాట ఇచ్చి తప్పారని, ఎరువులపై భారం వేసి రూ.30వేల కోట్లు వసూళ్ల లక్ష్యంగా పెట్టుకున్న మాట వాస్తవం కాదా అన్నారు. ఉపాధి హామీపథకం 2022-23లో రూ.25వేల కోట్ల వాత పెట్టారన్నారు. 2018 నుంచి ఇప్పటి వరకు జాతీయ విపత్తు సహాయం కింద ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఒక్కపైసా ఇవ్వలేదన్నారు. ఈ విషయం కేంద్ర మంత్రి లోకసభలో ప్రకటించారన్నారు. హైదరాబాద్ డ్రగ్స్ అడ్డాగా మారిందన్నారు. కేంద్రం జోక్యం చేసుకోవాలని, కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని స్వయంగా కోర్టును ఆశ్రయించనన్నారు. డ్రగ్స్ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకోకపోవడానికి కారణంఏమిటన్నారు. కెసిఆర్‌తో మీకు ఉన్న చీకటి బంధంపై తెలంగాణ సమాజానికి బలమైన అనుమానాలు ఉన్నాయన్నారు. ఆ అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మునుగోడులో మరోసారి ఇద్దరు కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి బయలు దేరారన్నారు.

# భవిష్యత్తు అవసరాలకనుగుణంగా దేశ విద్యావ్యవస్థ మారాలి

## ఐఐటి వజ్రోత్సవాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యాసంస్థలు రూపొందాలని, భవిష్యత్తుకు అనుగుణంగా దేశం తనను తాను రక్షించుకుంటూ ముందుకుపోగలిగితే మంచి భౌగోళిక ప్రయోజనాలు అందుతాయని ఆమె పేర్కొన్నారు. శనివారం ఢిల్లీలోని ఐఐటి వజ్రోత్సవాల్లో పాల్గొని ఆమె ప్రసంగించారు. భారత్‌లో ప్రతిభకు కొదవలేదని అయితే ప్రతిభను వెలికితీసి వినియోగించుకోవడంలోనే అసలైనశక్తి ఇమిడి ఉందన్నారు. దేశంలోని విద్యాసంస్థలు, ప్రభుత్వసంస్థలు భవిష్యత్తుకు అనుగుణంగా రూపొందాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం కొత్త బోధనా విధానం, అభ్యాసక గణాంకాలు, భవిష్యత్తు ఆధారిత శాస్త్రీయ బోధన అవసరం అవుతుందని ఆమె అన్నారు. ప్రఖ్యాతిగాంచిన భారత ఐఐటిలు ఈ అవసరాలను తీర్చగలవని ఆమె ఆకాంక్షించారు. దేశంలోని యువత రాన్ని ఈదిశగా తీర్చిదిద్ది అవసరమైన విజ్ఞాన గనులుగా మార్చాలని, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే ధీటైన శక్తిమంతులుగా వారిని తయారుచేయాలని ఆమె సూచించారు. భారత్ ప్రతిష్టను ఇనుమడింపచేసే విధంగా ఐఐటిలున్నాయని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. విద్యారంగం, సాంకేతికరంగపరంగా ఐఐటిలు ఇప్పటికే ప్రపంచదేశాలకు తమ సామర్థ్యం వెల్లడించాయని, తద్వారా భారత్ శక్తిసంపత్తులను కూడా తెలియజెప్పాయన్నారు. ఐఐటిల చరిత్ర స్వాతంత్ర్య భారతావని చరిత్ర వంటిదన్నారు. అంతర్జాతీయ యవనికపై భారత్ నిలిచేందుకువీలుగా ఐఐటిలు అవిరళ కృషిచేసాయన్నారు. ఐఐటిల అధ్యాపకబృందం, పూర్వ విద్యార్థులు ప్రపంచానికి తమ మేధోసంపత్తిని చాటిచెప్పారన్నారు. 2047 నాటికి దేశం శతసంవత్సర వేడుకలు జరుపుకుంటుందని, స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లుపూర్తవుతుందని, అప్పటికి ఇప్పటికీ మనచుట్టూ ఉన్న ప్రపంచం పూర్తిగా మారిపోయిందన్నారు. నాలుగోపారిశ్రామిక విప్లవమే ఇందుకు నాందిపలికిందన్నారు. 25 ఏళ్లక్రితం మనకు ఈస్థాయి లేదని, ప్రస్తుతం ప్రపంచాన్ని కృత్రిమ మేధ, యాంత్రీకరణ విధానాలు ఎంతో కీలకం అయ్యాయని పరివర్తనానికి కీలకంగా మారాయన్నారు. జనాభా పెరుగుతున్నకొద్దీ మనకు భవిష్యత్తు వ్యూహాలు కూడా అవసరమని, ముందు చూపుతోనే భవిష్యత్తు అవసరాలకు ఇప్పటినుంచే పునాదులు వేసుకోవాలని సూచించారు. ప్రపంచానికి వాతావరణ మార్పులు తీవ్రస్థాయిలో కొత్త సవాల్‌గా మారుతోందని రాష్ట్రపతి అన్నారు. అత్యధిక జనాభా ఉన్న దేశంగాను అభివృద్ధిచెందుతున్న దేశంగా మన ఇంధన అవసరాలు ఆర్థిక వృద్ధికి ఎంతో అవసరమవుతాయని అన్నారు. ఇందుకోసం ప్రస్తుతం మనం వాడుతున్న శిలాజ ఇంధనాలనుంచి పునరుత్పత్తి ఇంధన విభాగంవైపు మారాల్సి ఉందని, రానున్న కాలంలో ప్రపంచం పర్యావరణ మార్పులపరంగా సాంకేతిక పరిష్కారాలకోసం ఎదురుచూస్తోందన్నారు. భారత్‌లోని మన యువ ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు మానవాళికి ఈ దిశగా ఎంతో మేలు చేస్తారని ద్రౌపతి ముర్ము తన ఆకాంక్షను వ్యక్తం చేసారు.

# దేశ వాణిజ్య ఎగుమతులు 750 బిలియన్ డాలర్లు

## కేంద్ర వాణిజ్యశాఖ అంచనా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ దేశ వాణిజ్య ఎగుమతులు ఈ ఏడాదిలో 750 బిలియన్ డాలర్లను అధిగమించగలవని వాణిజ్యశాఖప్రకటించింది. వాణిజ్యశాఖ కార్యదర్శి బివిఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆగస్టు నెలలో వాణిజ్య ఎగుమతులు 33 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని, గతేడాది ఇదేనెలలో కూడా అదేస్థాయిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. సేవలరంగ ఎగుమతులు 95 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని, మొదటి నాలుగునెలల కాలంలో గరిష్టానికి చేరినట్లు తెలిపారు. అదే గత ఏడాది ఇదే కాలంలో 26 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు. భారత వాణిజ్య ఎగుమతులు అంతర్జాతీయంగా ఎన్ని అడ్డంకులు, సమస్యలు సవాళ్లు ఎదురయినా ఈ ఏడాది 750 బిలియన్ డాలర్లను అధిగమిస్తాయన్నారు. అలాగే సేవలరంగ ఎగుమతులు కూడా 300 బిలియన్ డాలర్లకు పెరుగుతాయని, ఉత్పత్తుల ఎగుమతులు 450 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు. వాణిజ్యశాఖ సొంత ఎగుమతుల అంచనా 470 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు. కొన్ని రంగాల్లో ఆగస్టునెలలో ఎగుమతులు గణనీయంగా పెరిగాయన్నారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు 50 శాతం, బియ్యం 42శాతం, రసాయనాలు 14శాతం పెరిగాయన్నారు. క్రిస్మస్ ఆర్డర్లకు సంబంధించి కొంత ఆందోళన ఉందని, ఎగుమతిదారుల ఆర్డర్ బుక్స్ పూర్తిగా నిండిపోయాయయని కొన్ని ప్రాంతాలనుంచి బయ్యర్లే షిప్‌మెంట్లు అప్పుడే పంపించవద్దని కోరుతున్నారన్నారు. ద్రవ్యోల్బణం కట్టడికి ఎగుమతుల పరంగా కొన్ని ఆంక్షలు పెంచాల్సిందేనని, అందువల్లనే గోధుమలపై ఆంక్షలు విధించామని ఇనుము, ఉక్కు పెల్లెట్లను కూడా ఇదే ఆంక్షల జనాబితాలో ఉంచినట్లు తెలిపారు. గత ఏడాది ముడి ఇనుముపై ఆంక్షలు పెంచామన్నారు. ఆగస్టునెలలో దిగుమతులు 61.68 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గత ఏడాది ఆగస్టుకంటే 37శాతం పెరిగాయని చెప్పారు. గడచిన ఐదునెలలుగా చూస్తే 318బిలియన్ డాలర్లవరకూ దిగుమతులు జరిగాయన్నారు. బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతులు భారీగా ఉన్నాయి. దిగుమతుల్లో 25శాతం కేవలం వినియోగరంగ ఉత్పత్తులేనని, 75శాతం ముడిసరుకుల దిగుమతి ఉందన్నారు. మొత్తం సంవత్సరానికి వాణిజ్యలోటు 160 నుంచి 180 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనావేసారు. జమలపరంగా 90 బిలియన్ డాలర్లు ఉంటే కరెంటుఖాతాలోటు జిడిపిలో మూడుశాతానికి చేరుతుందని అన్నారు. భారత్ నుంచి చైనాకువెళ్లే ఎగుమతులు కూడా తగ్గాయని, 35 శాతం తగ్గి 6.8 బిలియన్ డాలరన లెగుమతులు జరిగాయని, అదే గత ఏడాది 10.6 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగినట్లు తెలిపారు. బంగారం దిగుమతులు 47శాతం తగ్గాయని, ఏడాదిక్రితం 6.7బిలియన్ డాలర్లు ఉంటే ప్రస్తుత ఆగస్టులో 3.5బిలియన్ డాలర్లుమాత్రమే ఉన్నట్లు తేలింది. 12.84 శాతం దిగుమతులు తగ్గాయి. ఎంత అధ్వాన్నంగా ఉన్నా వాణిజ్య ఎగుమతులు 450 బిలియన్ డాలర్లుగా ఉంటాయని వాణిజ్యశాఖ కార్యదర్శి వివరించారు. ఈనెలాఖరులోనే భారత్ నూతన విదేశీ వాణిజ్యవిధానాన్ని ప్రకటిస్తుందని, దీనివల్ల ఎగుమతులు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు.

# ప్రపంచదేశాల్లో 61 కోట్లకు చేరుతున్న వైరస్ కేసులు

## 65 లక్షలకు పెరిగిన మరణాలు



**జెనీవా, సెప్టెంబరు 3:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు విజృంభిస్తున్నాయి. రోజురోజుకూ లక్షల్లోనే కొత్తకేసులు నమోదవుతుండటం గమనార్హం.ప్రతి పదిలక్షల జనాభాలో 78,217 మందికి వైరస్‌సోకుతుంటే వారిలో 834 మంది చనిపోతున్నారు. శనివారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 60.97 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.01 లక్షలమంది చనిపోయారు. మరో 42,529 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.72 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.21 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.04 లక్షలమంది చనిపోయారు. మరో 9119 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.54 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.46 కోట్లమందికి కరోనాసోకి 15.25 లక్షలమంది చనిపోయారు. మరో 9288 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.83 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.93 లక్షలమంది ఇప్పటికీ కరోనాతో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.44 కోట్లమందికి వైరస్‌సోకి 14.68 లక్షలమంది చనిపోయారు. మరో 12,453 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.60 కోట్లకుపైగా నమోదుకాగా మరో 68.99 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.37 కోట్లకుపైగా కరోనా బాధితులు ఉంటే వారిలో 13.25 లక్షలమంది చనిపోయారు. మరో 10,513 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.50 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,57,412 మంది చనిపోయారు.రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,15,155 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.22కోట్లమందికి కరోనా సోకింది. 19,603 మంది చనిపోయారు. 1.19కోట్లకుపైగా రికవరీలు కాగా మరో రెండు లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో పోరాడుతున్నారు.



# విపక్ష ఐక్యతకోసం నితీష్ ఢిల్లీ పయనం

### సోనియా, రాహుల్‌తో భేటీ

### హర్యానా మాజీ సిఎం చౌతాలను కూడా కలవనున్న బీహార్ సిఎం

**పాట్నా,సెప్టెంబరు 3:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ విపక్షపార్టీలను సమైక్యపరిచే లక్ష్యంతో ఈనెల 5వ తేదీ ఢిల్లీపర్యటనకు వెళుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలనాటికి దేశంలోని విపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు నితీష్ బాధ్యతలు భుజాన వేసుకున్నట్లు తెలుస్తోంది. రెండురోజుల తర్వాత నితీష్‌కుమార్ బీహార్‌కు తిరిగి వస్తారని, కాంగ్రెస్ పార్టీకి సంబంధించి సీనియర్ నాయకులతో భేటీ అవుతారని ప్రస్తుతం రాష్ట్రంలో తమకు మిత్రపక్షంగా ఉన్నందున ముందు కాంగ్రెస్ పార్టీనుంచే ప్రారంభిస్తారని జెడియునేతలు చెపుతున్నారు. గతనెలలో బిజెపినుంచి బైటకు వచ్చినప్పటినుంచి నితీష్‌కుమార్ సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో టచ్‌లోనే ఉన్నారు. జెడియు నేతను జాతీయ స్థాయిలో కీలకపాత్రపోషించాలని పార్టీనేతలు ఎప్పటినుంచో ఒత్తిడి తెస్తున్నారు. అలాగే హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓంప్రకాష్ చౌతాలను కూడా కలుసుకుంటారు. చౌతాలా ఇపుడు తన పార్టీ జాతీయ లోక్‌దళ్(ఎన్‌ల్డీ)ని పునరుద్ధరిం చేప్రయత్నాల్లోఉన్నారు. ప్రస్తుతం రెండోసారి బిజెపి పాలనలో ఉన్న హర్యానాను తనవైపు తిప్పుకునేందుకు వీలుగా ఎన్ఎల్డీని ఆయన పటిష్టం చేస్తున్నారు.

# జమ్ములో నేడు ఆజాద్ మొదటి బహిరంగసభ

### గులాంనబీ బ్యానర్లు, పోస్టర్లతో నిండిపోయిన రహదారులు




**జమ్ము, సెప్టెంబరు 3:** కాంగ్రెస్‌పార్టీ ప్రాథమిక సభ్యత్వానికిసైతం రాజీనామాచేసిన కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభలోప్రతిపక్షనేతగా వ్యవహరించిన గులామ్‌నబీ ఆజాద్ జమ్ములో తన మొట్టమొదటి ర్యాలీని నిర్వహించనున్నారు. తన సొంతరాజకీయ పార్టీని ప్రారంభించేందుకు అనువుగా ఆయన జమ్ములో ఆదివారం లెక్కకుమించిన సమావేశాలు, బహిరంగసభల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. స్థానికులకే ఉపాధి, స్థానిక భూములు స్థానికులకే అన్న నినాదంతో ఆయన రాజకీయ పార్టీని ప్రారంభిస్తున్నారు. స్వాతంత్ర్యం తర్వాతనుంచి స్వీయ పాలననుంచి గొప్ప స్వయంప్రతిపత్తివైపు వెళ్లిన జమ్ముకాశ్మీర్‌లో అనితరసాధ్యమైన మార్పులు తెచ్చేందుకు ఆజాద్ సిద్ధం అవుతున్నారు. కేంద్రపాలిత ప్రాంత రాష్ట్రంగా ఉన్న జమ్ముకాశ్మీర్‌లో 370వ అధికరణం డిమాండ్లకు సానుకూలంగా మార్చాలని నిర్ణయిం చినట్లు చెపుతున్నారు. 370వ అధికరణంలో ఉపాధి, భూమి రెండూ కూడా జమ్ముకాశ్మీర్‌ప్రజలకు కీలకంగాపనిచేసాయి. ప్రస్తుతం మార్పు లుచేసిన చట్టాలను వెనక్కి తీసుకోవాలన్న డిమాండ్ కాకుండా భూమి, ఉపాధి పరంగా స్థానికులకే చెందాలన్న డిమాండ్‌తో కొన్ని కొత్తచట్టాలను తీసుకురావాలని ఆజాద్ భావిస్తున్నట్లు సమాచారం. కాశ్మీర్ సమస్య పరంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించకుండా స్థానికులకే ప్రాధాన్యం అన్న డిమాండ్‌తో సొంతపార్టీని ఏర్పాటుచేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ప్రత్యేక హోదాను కూడా గులాంనబీ టచ్‌చేయబోరని తెలుస్తోంది. గులామ్‌నబీతోపాటు జమ్ముకాశ్మీర్ అప్నీపార్టీ చీఫ్ అల్తాఫ్ బుఖారీ ఇద్దరూ కూడా 370వ అధికరణంపై తమ వాణి వినిపించిన నేతలుగా నిలిచారు. జమ్ముకాశ్మీర్ ప్రత్యేక రాజ్యాంగప్రతిపత్తిని కోల్పోయిన తర్వాత 370వ అధికరణం ఉత్పన్నం కాబోదని ఆజాద్ వాదించారు. ఇపుడు ఆజాద్ భారీ పోస్టర్లతో నిలువెత్తు బ్యానర్లతో ఎక్కడా చూసినా జమ్ము రోడ్లు కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులుందరూ ఆజాద్‌తో కలిసారు. అలాగే జి:23 అసమ్మతి గ్రూపు నేతలు కూడా ఆజాద్ నిర్వహించే సమావేశానికి వస్తారన్న అంచనాలున్నాయి. ఆజాద్ కొత్త రాజకీయ ఉద్యమానికి జమ్ముకాశ్మీర్‌లో భారీ ఆదరణ లభిస్తుండటంతో కొత్తప్రాంతీయ పార్టీ దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

# మణిపూర్ బిజెపిలో జెడియు ఎమ్మెల్యేల విలీనంపై హైకోర్టుకు వెళతాం

### మణిపూర్ కాంగ్రెస్‌తోపాటు జెడియుసైతం ప్రత్యేక వ్యాజ్యాలు

**గువాహతి, సెప్టెంబరు 3:** ఈశాన్యరాష్ట్రం మణిపూర్‌లో ఆరుగురుజెడియు ఎమ్మెల్యేల్లో ఐదుగురు ఎమ్మెల్యేలను బిజెపిలో విలీనంచేయడంపై న్యాయస్థానంలో సవాల్‌చేస్తామని మణిపూర్ కాంగ్రెస్‌పార్టీ ప్రకటించింది. ఎమ్మెల్యేలు అనుసరించిన తీరు రాజ్యాంగ వ్యతిరేకమని, వారి విధానాలు అనర్హతవేటును మరింత సులభతరం చేసాయని అన్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూలు ప్రకారం వారిపై అనర్హత వేటు వేసే అవకాశం ఉందని, పార్టీ ఫిరాయింపుల నిరోధకచట్టంప్రయోగించనున్నట్లు తెలిపారు. పదోషెడ్యూలులోని రెండు, నాలుగు, పేరాల్లో విలీనంపరంగా ఎలాంటి అనర్హత వేటు ఉండదని, అయితే రెండు పార్టీలమధ్య విలీనం జరిగితే అది పార్టీఫిరాయింపుల నిరోధక చట్టం కింద చర్యలు తీసుకునేందుకు దోహదంచేస్తుందన్నారు. విలీనంకచ్చితంగా రెండు పార్టీలమధ్య మూడింట రెండొంతుల మెజార్టీతో జరగాలని సూచించినట్లు కాంగ్రెస్‌ప్రతినిధి నింగోంబామ్ బూపేంద మీటీ తెలిపారు. ఇందుకు సంబంధించి హైకోర్టులో ప్రత్యేక వ్యాజ్యం దాఖలుచేసి వారిని అనర్హులుగా ప్రకటించాలనికోరతామన్నారు. పార్టీపరంగా కాకపోయినా ప్రైవేటుగా అయినా కేసులు దాఖలుచేస్తామని ప్రకటించారు. జెడియు కూడా హైకోర్టులో ప్రత్యేక వ్యాజ్యం ద్వారా వీరిని అనర్హులుగా ప్రకటించాలని కోరనున్నట్లు సమాచారం. అసెంబ్లీ స్పీకర్ ఐదుగురు జెడియు ఎమ్మెల్యేల విలీనాన్ని ఆమోదించారు. జెడియులో ఇపుడు మహ్మద్ అబ్దుల్ నసీర్ ఒక్కరే మణిపూర్‌లో ఎమ్మెల్యేగా ఉన్నారు. శనివారం బిజెపి ఐదుగురు ఎమ్మెల్యేల చేరికను స్వాగతించింది. 60స్థానాల్లో జెడియు 38 స్థానాలకు పోటీచేసింది. బిజెపికి మద్దతిస్తున్నట్లు రాష్ట్ర గవర్నర్‌కు సైతం లేఖ ఇచ్చింది.

# నిరాడంబరంగా గోర్బచేవ్ అంత్యక్రియలు

## భార్య సమాధిపక్కనే మిఖాయిల్ సమాధి



**మాస్కో, సెప్టెంబరు 3:** సోవియట్‌యూనియన్ సంస్కరణల రూపశిల్పి, అంతర్యుద్ధం ముగింపునకు నాందిపలికిన మాజీ సోవియట్ అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్ అంత్యక్రియలు అత్యంత నిరాడంబరంగా ముగిసాయి. ప్రస్తుత అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ కూడా ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. క్రెమ్లిన్‌లో గోర్బచేవ్‌కు అధికార లాంఛనలతో అంత్యక్రియల నిర్వహణకు తిరస్కరించింది. గోర్బచేవ్ ప్రాభవంపై ప్రస్తుత పాలకవర్గం కొంతమేర అసహనంతోనే ఉంది. సోవియట్ విచ్ఛిన్నానికి గోర్బచేవ్ కీలకమన్న వాదన ఇప్పటికీ ప్రస్తుత నేతల్లో ఉంది. అంతేకాకుండా ఆర్థిక సంక్షోభం కారణంగా లక్షలాదిమంది రష్యన్లు కడుపేదరికంలోకి వెళ్లిపోయారన్న వాదన ఉంది. అందువల్లనే పుతిన్ తన సహచవరవర్గంతో చర్చించిన అనంతరం ఈ అంత్యక్రియలకు హాజరుకాలేదని తెలుస్తోంది. అయితే అంతకుముందు పుతిన్ ప్రైవేటుగా హాజరయి మాస్కో ఆసుపత్రిలో గోర్బచేవ్‌ను ఉంచి శవపేటికను సందర్శించి నివాళి అర్పించారు.అధికారికంగా మాత్రం రష్యా అధ్యక్షుడి బిజి షెడ్యూలు కారణంగానే అంత్యక్రియలకు హాజరుకాలేకపోయారని వెల్లడించారు. అధ్యక్షుడికి అనేక సమావేశాలు, అంతర్జాతీయ ఫోన్‌కాల్స్ స్పందించడంలో బిజీగా గడిపారని, వచ్చేవారం హాజరుకానున్న మధ్య తూర్పుదేశాల బిజినెస్ ఫోరమ్ సమావేశాలకు ముసాయిదా రూప కల్పనలో బిజీగా ఉన్నందువల్లనే హాజరుకాలేదని మాస్కో అధ్యక్షభవనం ప్రతినిధి వెల్లడించారు. 91 ఏళ్ల గోర్బచేవ్‌ను మాస్కోలోని నోవోదెవిచి స్మశానవాటికలో సమాధి చేసారు. ఆయన సతీమణి రైసా సమాధి పక్కనే ఆయన సమాధిని ఏర్పాటు చేసారు. హౌస్‌ఆఫ్ యూనియన్స్ పిల్లర్ హాల్‌నుంచి ర్యాలీగా ఆయన భౌతిక కాయాన్ని స్మశాన వాటికకు తరలించారు. గోర్బచెవ్ కుమార్తె ఇరినా ఆయన ఇద్దరు మనుమలు శవపేటిక పక్కనే వాహనంపై కూర్చుని ర్యాలీగా వెళ్లారు. గోర్బచేవ్‌కు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు ప్రకటిస్తే మాస్కో పాలకులు విదేశీ నేతలను కూడా ఆహ్వానించాల్సి ఉంటుంది. పశ్చిమ దేశాలతో నెలకొన్న వైషమ్యాలు, ఉద్రిక్తతల కారణంగాను, ఉక్రెయిన్‌పై రష్యా దండ యాత్రపరంగా ఈ అధికార లాంఛనాలతో అంత్యక్రియల నిర్వహణకు తిరస్కరించారని తెలుస్తోంది.

# రేపటి నుండి చేపపిల్లల పంపిణీ

● మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్



**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా నీటి వనరుల్లో ఈ నెల 5వ తేదీ నుండి చేప పిల్లల పంపిణీ ప్రారంభమవుతుందని మత్స్య శాఖ మంత్రి టి శ్రీనివాసయాదవ్ తెలిపారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ఈ సంవత్సరం 68 వేల కోట్ల రూపాయలతో 26,778 నీటి వనరుల్లో 88.53 కోట్ల చేప పిల్లలను విడుదల చేస్తామన్నారు. ముందుగా సీజనల్ చెరువుల్లో విడుదల చేయాలని సూచించారు. చేప పిల్లల పంపిణీని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ పంపిణీని పర్యవేక్షించేందుకు మత్స్య మిత్ర యాప్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. చేప పిల్లలను సరఫరా చేసే వాహనం, ఎక్కడెక్కడ ఎన్ని వదిలారు తదితర వివరాలన్నింటినీ ఈ యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీటన్నింటిని పర్యవేక్షించేందుకు కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మార్గదర్శకాల ప్రకారం చేప పిల్లలు లేనట్లయితే తిరస్కరించాలని స్పష్టం చేశారు. జెడి స్థాయి అధికారులు వారికి కేటాయించిన జిల్లాల్లో వారంలో మూడు రోజులు పర్యటించి చేప పిల్లల పంపిణీని పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధార్‌సిన్హా తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఘటనపై

# ఫోరెన్సిక్ నివేదిక తర్వాతే తుది రిపోర్ట్

● బాధ్యులపై కఠినచర్యలకు సర్కారు సిద్ధం
● పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం ఘటనపై నిష్పాక్షికంగా విచారణ చేపట్టినట్లు పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోరెన్సిక్ రిపోర్టు వచ్చాక ప్రభుత్వానికి తుది నివేదికను సమర్పిస్తామన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు 12 లక్షల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగాయన్నారు. అయితే మొదటిసారిగా దురదృష్టవ శాత్తు ఇబ్రహీంపట్నం సీహెచ్‌సీలో డీపీఎల్ సర్జరీ చేయించుకున్న వారిలో నలు గురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఘటనకు కారకుఐన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీనివాసరావు తెలిపారు. ఆపరేషన్లు జరిగిన హాస్పిటల్ వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉండగా.. ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రామ్ ఫ్యామ్లీ వెల్ఫేర్ కమిషనర్ పరిధిలో ఉందన్నారు. ఈ నేపథ్యంలో విచారణ నిష్పక్షపాతంగా జరగాలన్న ఉద్దేశంతో ఆ రెండు డిపార్ట్‌మెంట్ల హెడ్స్‌కి బదులు విచారణ అధికారిగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌గా ఉన్న తనకు బాధ్యతు అప్పగించడం జరిగిందన్నారు. చర్యలో భాగంగా ప్రాథమికంగా హాస్పిటల్ సూపరింటెండెంట్‌ను తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. సర్జరీలు చేసిన డాక్టర్‌కు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నోటీసులు ఇచ్చిందన్నారు. వైద్యుడి లైసెన్స్‌ను తాత్కాలికంగా రద్దు చేసిందని శ్రీనివాస్ తెలిపారు. క్యాంపుఒ పాల్గొన్న ప్రతి ఒక్కరినీ తాము విచారించినట్టు చెప్పారు. స్టెరిలైజేషన్‌లో జరిగిన లోపాల వల్లే బాధితులు ఇన్ఫెక్షన్‌కు గురైనట్టు ప్రాథమికంగా భావిస్తున్నట్టు డీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. ఫోర్సెనిక్ నివేదిక వచ్చాక తుది రిపోర్ట్‌ను ప్రభుత్వానికి, ప్రభుత్వ అనుమతితో మీడియాకు అందజేస్తామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందుకు అవసరమైన నిబంధనలను రూపొందిస్తున్నారని చెప్పారు. ఘటనకు గల కారణాలను అన్వేషిస్తూనే బాధిత మహిళలకు ప్రభుత్వ అండగా నిలిచిందన్నారు. ముందు జాగ్రత్తచర్యలో భాగంగా వారిని నిమ్స్, అపోలో హాస్పిటళ్లకు తరలించి ఉచితంగా చికిత్సను అందిస్తున్నామన్నారు.
వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించేం దుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అక్కడ వైద్యాధికారులను నియమిం చిందన్నారు. చికిత్స పొందుతున్న వారంతా ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంగా ఉండగా.. ఇప్పటికే 12 మందిని డిశ్చార్జ్ చేశారన్నారు. మిగిలిన వాళ్లను కూడా ఒకటి, రెండు రోజుల్లో డిశ్చార్జ్ అవుతారని పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పాత కక్షలతో తండ్రీకొడుకుల అపహరణకు కుట్ర



కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి



పరారీలో ఉన్న లంక మురళీకృష్ణ

**కిడ్నాప్ చేసిన కొడుకుని తీవ్రంగా కొట్టిన వైనం**
**కిడ్నాప్ సూత్రధారి గడ్డిఅన్నారం కార్పొరేటర్**
**కార్పొరేటర్‌సహా పదిమంది అరెస్టు.. మరో ఐదుగురు పరార్**

**హైదరాబాద్ (ఎల్.బి. నగర్), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** పాతకక్షల నేపథ్యంలో యువకుడిని కిడ్నాప్ చేసిన ఘటనలో ఓ కార్పొరేటర్‌తోపాటు మరో 9మందిని పోలీసులు అదుపులోకి తీసుకోగా మరో ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నారు. అపహరణ జరిగిన 24 గంటల్లోపే పోలీసులు కిడ్నాపర్లను పట్టుకున్నారు. ఈ ఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గడ్డిఅన్నారం డివిజన్ పిఅండ్‌టి కాల నీలో నివాసం ఉండే మాజీ రౌడీషీటర్ లంక లక్ష్మీనారాయణతో గత యేడాది కాలంగా గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి(38) మధ్య విభేదాలు తలెత్తాయి. లంక లక్ష్మీనారాయణ స్థానిక కార్పొరేటర్‌పై అనేక ఆరోప ణలు చేస్తుండడంతో వీరి మధ్య గొడవలు మొదలయ్యాయి. కాగా లంక లక్ష్మీ నారాయణకు తన తమ్ముడు లంక మురళీకృష్ణ మధ్య ఆస్తి తగాదాలు కూడా ఉన్నాయి. దీంతో మురళికృష్ణ కార్పొరేటర్ ముఖ్యఅనుచరుడు బిజెపి నాయకుడు శ్రవణ్‌ను కలిసి ఆస్తి తగాదా సెటిల్ చేయాలని కోరడంతో ఈ విషయాన్ని కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లాడు. దీంతో కార్పొరేటర్, శ్రవణ్ కలిసి లంక లక్ష్మీ నారాయణను కిడ్నాప్‌నకు కుట్ర చేశారు. అందులో కుట్రలో భాగంగా తన స్నేహితుడు, వనస్థలిపురానికి చెందిన పునీత్‌తివారి(32)తో కలిసి పథకం రూపొందించారు. అన్ని ఖర్చులు, ఏర్పాట్లు తానే చూసుకుంటానని పునీత్‌తివారికి కార్పొరేటర్ తెలిపాడు. దీంతో పునీత్‌తివారి తన స్నేహితులతో కలిసి వనస్థలి పురంలో కిడ్నాప్‌కు సంబంధించి ప్రణాళిక రూపొందించుకున్నారు. ఈనెల 1న సాహెబ్‌నగర్‌లో మద్యం సేవించారు. అర్ధరాత్రి స్విఫ్ట్, ఆల్టో కార్లలో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు లంక లక్ష్మీనారాయణ నివాసానికి వచ్చి ఆయన కొడుకు లంక సుబ్రహ్మణ్యం తన స్నేహితులతో కలిసి ఇంటివద్ద వినాయక మండపం వద్ద మాట్లాడుతున్నారు. అక్కడికి వచ్చిన వ్యక్తులు లక్ష్మీనారాయణతో మాట్లాడా లని చెప్పడంతో తన తండ్రి నిద్రపోతున్నాడని, ఇంత అర్ధరాత్రి ఏంపని ఉందని సుబ్రహ్మణ్యం వారిని ప్రశ్నించాడు. చౌరస్తా వద్ద గొడవ జరుగుతోందని చెప్పడంతో తన స్నేహితులను సుబ్రహ్మణ్యం అక్కడికి పంపించాడు. వాళ్లు వెళ్లగానే గుర్తుతెలియని వ్యక్తులు సుబ్రహ్మణ్యంను బలవంతంగా కారులోకి తోసేసి కొట్టుకుంటూ తీసుకువెళ్లారు. దుండగులు మునగనూరు, హయత్‌నగర్ ఇతర ప్రాంతాల్లో తిప్పుకుంటూ సుబ్రహ్మణ్యంను తీవ్రంగా కొట్టారు. అనంతరం నల్గొండ జిల్లా చింతపల్లికి తీసుకువెళ్లారు. లంక లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగి చింతపల్లిలో ఉన్న కిడ్నాపర్లను పట్టుకొని సుబ్రహ్మ ణ్యంను కాపాడారు. రెండు రోజులుగా విచారణ చేపట్టిన పోలీసులకు కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ప్రధానసూత్రధారి అని పోలీసులు నిర్ధారించారు. కార్పొరేటర్‌తోపాటు పునీత్‌తివారీల వద్ద ఉన్న సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని ఆధారాలను సేకరించినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కార్పొరేటర్‌తోపాటు పునీత్‌తివారి, వనస్థలిపురం శారదనగర్‌కు చెందిన పోతబోయిన మంజునాథ్ అలియాస్ చింటూ (24), సచివాలయనగర్‌కు చెందిన ఐటీ రిక్రూట్‌మెంట్ ఉద్యోగి పాలపర్తి రవి (38), ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఖండాల పవన్‌కుమార్ అలియాస్ పవన్ (24), ప్రశాంత్‌నగర్‌కు చెందిన రావుల హేమంత్(23), గాంధీనగర్‌కు చెందిన రేవల్లే చంద్రకాంత్(24), విశాఖ పట్నం మధురవాడ అయ్యప్పనగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బాలివాడ ప్రణీత్ (25), విశాఖపట్నం గాంధీనగర్ కాలనీకి చెందిన కుంభగారి కార్తీక్(25), అల్వాల్ సిటిజెన్‌కాలనీకి చెందిన మెరుపోజు రవివర్మ(24)లను పోలీసులు అరెస్టు చేశారు. లంక లక్ష్మీనారాయణ సోదరుడు మురళీకృష్ణ, శ్రవణ్, మహేష్, మారుతి, సాయికిరణ్ పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా పునీత్‌తివారి, రవివర్మ, కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, హేమంత్, కోటేశ్వర రావు మరికొందరిపై మరో కిడ్నాప్ వ్యవహారంలో సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఆగస్టు 28న కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని పరారీలో ఉన్న వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

**తీవ్రగాయాలతో సుబ్రహ్మణ్యం**

కిడ్నాప్‌నకు గురైన సుబ్రహ్మణ్యం తీవ్రగాయాలతో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కిడ్నాప్ వ్యవహారాన్ని బాధితుడు సుబ్రహ్మణ్యం మీడియాకు వివరించారు. కిడ్నాపర్లు బట్టలు ఊడదీసి చంపేస్తానని కత్తితో బెది రిస్తూ విచక్షణారహితంగా కొట్టారని తెలిపారు.
రవివర్మ అనే వ్యక్తి తన షూస్ లేస్‌తో కాళ్లను కట్టేసి కర్రలతో చితకబాదారని వాపోయారు. 16 యేళ్ల బాలికను తండ్రీకొడుకులు రేప్ చేశారని చెప్పాలంటూ విడియో రికార్డు చేశారని, తన తండ్రిపై పోలీస్‌స్టేషన్లో కేసు పెట్టాలని బెదిరించినట్లు తెలిపాడు.
వెంటనే ఇల్లు ఖాళీ చేసి 15రోజుల్లో వెళ్లపోకపోతే చంపేస్తామని హెచ్చరించారన్నారు. మట్టపల్లి కొండ వద్ద స్నానం చేశాక తడిబట్టలపై నుంచే చితకబాదారని, అమ్మవారికి నర బలి ఇచ్చేందుకు మొద్దు, కత్తి ఏర్పాటు చేశారని తెలిపారు. సమయానికి ఎస్ఒటి పోలీసులు రాకుంటే నా ప్రాణం పోయేదని పోలీసులకు ధన్యవాదాలు తెలిపాడు.

# మాదాపూర్ ఎస్ఐకి రెండేళ్ల జైలు శిక్ష

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాజేంద్రకు కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. గతంలో లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్ఐ రాజేంద్రను దోషిగా తేల్చిన కోర్టు తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది. రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 5వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ లా ఆండ్ ఆర్డర్‌లో రాజేంద్ర ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా 2013లో రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐగా విధులు నిర్వహించే సమయంలో రాజేంద్ర లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఓ వ్యక్తి వద్ద నుంచి 10వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా రాజేంద్రను పట్టుకున్నారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ మీద అకస్మాత్తుగా దాడులు నిర్వహించిన ఏసిబి అధికారులు బాధితుడి నుంచి తీసుకున్న డబ్బును రాజేంద్ర వద్ద నుంచి రికవరీ చేశారు. అనంతరం ఏసిబి అధికారులు కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దఖలు చేశారు. నాడు ఎస్ఐ రాజేంద్రను సైబరాబాద్ కమీషనర్ సస్పెండ్ చేయగా, కొన్ని రోజుల అనంతరం తిరిగి రాజేంద్ర విధుల్లో చేరాడు. ప్రస్తుతం ఎస్ఐ రాజేంద్ర మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లా ఆండ్ ఆర్డర్‌లో విధులు నిర్వహిస్తున్నాడు.

# రెండేళ్ల తరువాత భక్తుల మధ్య శ్రీవారి బ్రహ్మోత్సవాలు



## 27నుంచి వాహనసేవలు - 20న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం -26న అంకురార్పణ

**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ఈ ఏడాది ఏడుకొండల వెంకన్న బ్రహ్మోత్సవాలను భక్తుల మధ్య జరిపించేందుకు టిటిడి సిద్ధమైంది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేస్తోంది. తొమ్మిదిరోజులు జరిగే దేవుని బ్రహ్మోత్సవాలకు టిటిడి అన్ని ఏర్పాట్లుచేస్తోంది. ఈనెల 27న మొదలయ్యే శ్రీవారి ఉత్సవాల్లో తొలివాహనంగా పెద్దశేషవాహనసేవ జరుగుతుంది. వరుసగా రెండవరోజు నుంచి తొమ్మిదవరోజు వరకు చక్రస్నాన మహోత్సవంతో అక్టోబర్ 6వతేదీ ముగుస్తాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 27న సాయంత్రం ధ్వజారోహణం, అక్టోబర్ 1న గరుడసేవ, 2వతేదీ సాయంత్రం స్వర్ణరథం, 4న రథోత్సవం, 5న చక్రస్నానం ప్రధాన ఘట్టాలు. ఈ ఉత్సవాలకు శ్రీకారంగా ఈనెల 20న మంగళవారం కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం, 26న సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది.
బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మీడియాకు వెల్లడించారు. 27వతేదీ సాయంత్రం 5.15నుంచి 6.15గంటల వరకు ధ్వజారోహణం,రాత్రి 9గంటలకు పెద్దశేషవాహన సేవ జరుగుతుంది. 28వతేదీ ఉదయం 8గంటలకు చిన్నశేషవాహనసేవ, రాత్రి 9గంటలకు హంసవాహనం, మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం ఉంటుంది. 29వతేదీ ఉదయం సింహవాహనం, రాత్రి ముత్యపుపందిరవాహనం, 30వతేదీ ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి సర్వభూపాలవాహనం,అక్టోబర్ 1న ఉదయం మోహినీఅవతారం, రాత్రి 7గంటలకు గరుడసేవ, 2వతేదీ ఉదయం హనుమంతవాహనం, సాయంత్రం స్వర్ణరథం, రాత్రి గజవాహనం, 3వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభవాహనం, 4వతేదీ ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, చివరగా 5వతేదీ ఉదయం 6గంటలనుంచి 9వరకు చక్రస్నానం,రాత్రి ధ్వజావరోహణం జరుగుతాయి.

# మూషికవాహనంపై అలరించిన విఘ్ననాధుడు

**కాణిపాకం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం సిద్ధి బుద్ధి సమేతుడైన గణనాధుడు తనకు అత్యంత ప్రీతిపాత్రమైన మూషికవాహనంను అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామివారికి మూషికవాహన సేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, తిరువణంపల్లె , అగరంపల్లె, పట్నం, వడ్రాంపల్లె, కొత్తపల్లె, చినకాంపల్లె, గ్రామాదుల విశ్వకర్మ వంశస్తులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు వీరు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా ఆలయ ప్రధాన అర్చకులు ధర్మేశ్వర్ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చకస్వాములు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి అలంకరించి ధూప దీపనైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు అలంకరించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి మరోమారు ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం వివిధరకాల పుష్పాలతో అలంకరించిన మూషికవాహనంపై స్వామి అమ్మవార్లను వుంచి మంగళవాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎం.వి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డిలతో పాటు ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ఎసిబికి పట్టుబడిన ఎస్ఐకి జైలు శిక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తొమ్మిదేళ్ల క్రితం పది వేల రూపా యల లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన ఓ ఎస్ఐకి రెండు వేరు వేరు సెక్షన్ల కింద నాంపల్లిలోని ఎసిబి కోర్టు నాలుగేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధించింది. ఎసిబి డిజి అంజనీ కుమార్ దీనికి సంబంధించిన వివరాలను శనివారం మీడియాకు వెల్లడించారు. 2013 జూన్ మూడవ తేదీన సైబరాబాద్ పరిధిలోని రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న కె.రాజేంద్ర ఓ కేసులో పోలీసు స్టేషన్‌లో వున్న వాహనాన్ని విడుదల చేసేందుకు ఫిర్యాదుదారుడు ఇర్షాద్ ఖురేషి అనే వ్యక్తి నుంచి పది వేల రూపాయల లంచం తీసుకున్నాడు. దీనిపై ముం దుగానే సమాచారం వుండడంతో ఎసిబి అధికారులు పక్కాగా వ్యవహరించి ఎస్ఐ రాజేంద్రను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి లంచం సొమ్మును జప్తు చేసి, రిమాండు కు తరలించారు. అనంతరం ఈ కేసుకు సంబంధించి ఎసిబి అధికారులు ఎసిబి కోర్టుకు ఛార్జిషీట్ సమర్పించారు. ఈ కేసుకు సంబంధించిన వాదప్రతివాదనలు తొమ్మిదేళ్ల పాటు సాగాయి. దీనిపై శుక్రవారం ఎసిబి కోర్టుల న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ అప్పటి ఎస్ఐ రాజేంద్రకు రెండు వేరు వేరు సెక్షన్ల కింద నాలుగేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానాను విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఆరు నెలల సాధారణ జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుంది.

## ఎన్వీ రమణ మేనత్త శారదాదేవి కన్నుమూత



**గుంటూరు లీగల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** గుంటూరులోని ప్రముఖ న్యాయవాద కుటుంబానికి చెందిన గుంటుపల్లి శారదాదేవి (92) శనివారం వృద్ధాప్యంతో తుదిశ్వాస విడిచారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి ఎన్.వి.రమణకు ఈమె మేనత్త కాగా ఈమె భర్త దివంగత గుంటుపల్లి రామయ్యచౌదరి జిల్లా జడ్జిగా పలు జిల్లాల్లో పనిచేశారు. ఈమె రెండవ కుమారుడు దివంగత గుంటుపల్లి రామలింగేశ్వరరావు గుంటూరు జిల్లాలో ప్రముఖ క్రిమినల్ లాయర్‌గా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, గుంటూరు జిల్లా బార్ అసోసియేషన్‌ల ఛైర్మన్‌గా, గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పనిచేశారు. లక్ష్మీపురం లోని వారి స్వగృహంలోఉన్న శారదాదేవి పార్థివదేహాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు యలమంచలి శివాజీ ఇతర నగర ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. ఆదివారం ఉదయం అంత్య క్రియలు జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.

## కలెక్టర్‌తో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవర్తించిన తీరు భయపెట్టింది

**ఐటి, పరిశ్రమ శాఖ మంత్రి కెటిఆర్**



**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్‌కు మంత్రి కెటిఆర్ అండగా నిలిచారు. కలెక్టర్‌తో కేంద్ర మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవర్తించిన తీరు భయపెట్టిందన్నారు. బిజెపి నాయకుల ప్రవర్తనతో ఐఎఎస్ అధికారులు భయపడుతు న్నార న్నారు. ఈ వ్యవహారంలో కలెక్టర్ గౌరవప్రదమైన ప్రవర్తన కెటిఆర్ అభినందనలు తెలిపారు.
కష్టపడి పనిచేస ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులను ఇలాంటి రాజకీయ నేతలు నిరుత్సా హపరుస్తున్నారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బిర్కూర్‌లో పర్యటనలో భాగంగా జరిగిన ఘటనపై మంత్రి స్పందిస్తూ కలెక్టర్‌కు మద్దతు నిలవడమే కాకుండా కేంద్రమంత్రి వ్యవహారంపై విమర్శలు గుప్పించారు.

## కీచక సైకాలజిస్టుకు 16 రోజుల జైలు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** అతని పేరు డాక్టర్ బి.పి నాగేష్. వయస్సు 42 సంవత్సరాలు. భార్య పిల్లలు కూడా ఉన్నారు. గుం టూరు జిల్లా ఈపూర్ సొంత స్థలం. ప్రస్తుతం హైదరాబాద్‌లోని మాదా పూర్‌లో హాస్టల్‌లో వుంటు న్నాడు. మానసిక విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకుని ఈ విభాగంలో అనర్గళంగా ఉపన్యా సాలు ఇవ్వడంలో ఇతగాడు మంచి దిట్ట. హైదరాబాద్‌లోని అనేక పేరెన్నికగల కాలేజీల్లో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తూ దండిగా సంపాదిస్తున్నాడు. అయితే ఇతగాడి విద్యా ర్హతలు, ఉద్యోగ వివరాలు బాగానే వున్నా వ్యవహారశైలి మాత్రం చండాలంగా వుండడం గమనార్హం. లెక్చరర్‌గా వెళ్లే కాలేజీలలో అమ్మాయిలు, మహిళల వద్దకు వెళ్లి తన నంబర్ ఇచ్చి మానసిక అంశంలో అనుమానాలు వుంటే తనను సంప్రదించాలని, అన్ని వివరాలు చెబుతానని, అనుమానాలు తీరుస్తానని నమ్మబలికేవాడు.

## హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ సిఎండిగా చౌబే

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** విద్యుత్ రంగంలో కీలకమైన ప్రభుత్వ యాజ మాన్యంలోని హైడ్రో పవర్ దిగ్గజం నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పిసి) ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టరుగా యమునా కుమార్ చౌబే బాధ్యతలు నియమితులయ్యారు. ఈయన మూడు నెలల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఇప్పటి వరకూ సిఎండిగా పనిచేస్తున్న అభయ్ కుమార్ సింగ్ పదవీ విరమణ చేయడంతో ఈ పదవిని యమునా కుమార్ చౌబేకు అప్పగించారు. చౌబే ఖర్‌పూర్‌లోని ఐఐటి నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ చేశారు. 1985 సంవత్సరంలో జాతీయ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో సివిల్ విభాగంలో ప్రొబేషనరీ ఎగ్జిక్యూటివ్‌గా చేరారు. అలాగే బుందేల్‌ఖండ్ సౌర్ ఉర్జా లిమిటెడ్ బోర్డులో ఛైర్మన్‌ను, చీనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్టు లిమిటెడ్‌లోను, రాటిల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ బోర్డులో నామినీ డైరక్టరుగా వ్యవహరించారు. ప్రస్తుతం ఆయన హిమాచల్‌ప్రదేశ్‌లోని ఎన్‌హెచ్‌పిసికి చెందిన చమేరా హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులో కీలక బాధ్యతలను నిర్వ హిస్తున్నారు. అంతేకాకుండా నేషనల్ హైట్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్‌లో డైరక్టరుగా అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తిస్తున్నారు. కాంట్రాక్టులు, డిజైన్, ఇంజినీరంగ్, నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ నిర్మాణ ప్రాజెక్టులతో సహా వివిధ విభాగాల్లో 37 సంవత్సరాలకు పైగా పనిచేస్తూ కాన్సెప్ట్ నుండి కమీషనింగ్ వరకూ హైడ్రో ప్రాజెక్టు అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలోలన అపార అనుభవాన్ని సంపాదించినట్టు ఎన్‌హెచ్‌పిసి సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.

## ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు అసోంఆర్టీసి నుంచి రూ. 151 కోట్ల ఆర్డర్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** అసోం రోడ్డు రవాణా సంస్థ నుంచి ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు 100 ఎలక్ట్రిక్ బస్సుల కోసం లెటర్ ఆఫ్ అవార్డ్ అందుకుంది. ఈశాన్య రాష్ట్రాల నుంచి కంపెనీకి ఇదే తొలి ఆర్డర్. ఔట్ రైట్ కొనుగోలు ప్రాతిపదికన ఈ ఆర్డర్ లభించింది. వచ్చే 9 నెలల్లో బస్సులను కంపెనీ డెలివరీ చేయనుంది. అలాగే ఐదేండ్ల పాటు బస్సుల మెయింటెనెన్స్ కూడా ఒలెక్ట్రానే చేయనుంది. ఈ 100 బస్సుల ఆర్డర్ విలువ రూ. 151 కోట్లు. ఈ సందర్భంగా ఒలెక్ట్రా గ్రీన్ టెక్ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ కెవి ప్రదీప్ మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాలు, అసోం నుంచి తొలిసారిగా ఆర్డర్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఆర్డర్‌తో దేశం నలుమూలల తమ బస్సులు నడుస్తున్నట్టు అవుతుందన్నారు. తమ బస్సులు ఇప్పటికే దేశీయ రోడ్లపై 5 కోట్ల కిలోమీటర్లకు పైగా నడిచి కార్బన్ కాలుష్యాలను గణనీయంగా తగ్గించగలిగాయన్నారు.



# కీలక కేసులన్నిటిలో నేరగాళ్లకు శిక్షలు పడాల్సిందే

● శిక్షల శాతం పెంపుదలపై కొత్వాల్ సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** జంట నగరాల పరిధిలో నమోదవుతున్న కీలక కేసుల్లో నేరగాళ్లకు పడుతున్న శిక్షల శాతాన్ని మరింత పెంచే విషయమై కొత్వాల్ ఆనంద్ పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో శనివారం సమీక్షించారు. బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ పోక్సో, ఎస్‌సి, ఎస్‌టిలపై జరుగుతున్న దాడులు, డ్రగ్స్ కేసులతో అన్ని కీలక కేసుల్లో నేరగాళ్లకు కచ్చితంగా శిక్షలు పడాల్సిందేనని అన్నారు. ఈ విషయంలో పోలీసు అధికారులు, న్యాయవ్యవస్థలో భాగంగా ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో మరింత సమన్వయం చేసుకోవాలని ఆయన కోరారు. పోలీసు అధికారులు కేసుల నమోదు వరకే పరిమితం కాకూడదని, విచారణను వేగవంతం చేయడంతోపాటు అన్ని ఆధారాలను సేకరించి కోర్టు ముందు ఉంచాలని, అప్పుడే నేరగాళ్లకు శిక్షలు పడతాయన్నారు. ముఖ్యంగా పోక్సో, ఎస్‌సి, ఎస్‌టిలపై జరుగుతున్న దాడులు, డ్రగ్స్ కేసుల విషయంలో కేంద్ర హోం శాఖ సూచనలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్ (సిట్ అండ్ క్రైం) ఏఆర్ శ్రీనివాస్, సిసిఎస్ జాయింట్ సిపి గజరా వు భూపాల్, ఉత్తర, దక్షిణ, మధ్య, తూర్పు మండలాల డిసిపిలు చందనదీప్తి, సాయి చైతన్య, రాజేష్‌చంద్ర, సునీల్‌దత్‌లతోపాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శైలజ, సాంబశివరెడ్డి, దుర్గాజి తదితరులు పాల్గొన్నారు.



శిక్షల శాతం పెంపుదలపై పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కొత్వాల్ ఆనంద్

## గాంధీజీ స్ఫూర్తితో మా తాత నిజాంకు వ్యతిరేకంగా పోరాడారు

**ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్**

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తమ ఫ్యామిలీలో కూడా గాంధీజీ బోధనలతో ఉత్తేజం పొంది తెలంగాణ తిరుగుబాటు ఉద్యమంలో నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేశారంటూ మంత్రి కెటిఆర్ ట్విట్టర్‌లో చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ ఒక ఫోటోను షేర్ చేశారు. ఈ సందర్భంలో ఫోటోలో ఉన్నది తాతయ్య (తల్లి తరపు) జె.కేశవరావు అని వెల్లడించారు. ఈ సందర్భంగా పలు వివరాలను వెల్లడించారు. గాంధీజీ బోధనలతో ఉత్తేజం పొంది తెలంగాణ తిరుగుబాటు ఉద్యమంలో 1940లో నిజాంకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. భారత ప్రభుత్వం ఆయనకు సమరయోధిగా గుర్తింపు ఇచ్చిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నాయకులు ఎంతమంది స్వాతంత్ర్య ఉద్యమంలో పాలుపంచుకున్నారన్నారు. వారికి సంబంధం లేని విషయాలను కూడా తమదని చెప్పుకోవడానికి ప్రయత్నిస్తారన్నారు. కాగా ఈ ఫొటోలో కెటిఆర్, కవిత, ఎంపి సంతోష్‌లు ఎలా ఉన్నారో చూడవచ్చు.

**గండిపేట పార్కు ప్రారంభానికి సిద్ధం: ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్**

:హైదరాబాద్ నగర శివారుల్లోని గండిపేట జలాశయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పార్కు ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉందని ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. ఈ పార్కులో యాంఫీ థియేటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. గండిపేట పార్కును అద్భుతంగా తీర్చిదిద్దిన అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ అరవింద్‌కుమార్‌కు, హెచ్‌ఎండిఏ బృందానికి మంత్రి కెటిఆర్ అభినందనలు తెలిపారు. అందరమైన హైదరా బాద్ నగరానికి ఈ పార్కు మరింత శోభను తీసుకుని వస్తుందని కెటిఆర్ ట్వీట్ చేశారు. గండిపేట పార్కును 5.50 ఎకరాల విస్తీర్ణంలో అద్భుతంగా తీర్చిదిద్దారు. రూ.35.60కోట్ల వ్యయంతో పార్కును ఏర్పాటు చేశారు. సెంట్రల్ పెవిలియన్, టికెటింగ్ కౌంటర్‌లు, ఎంట్రెస్‌ప్లాజా, వాక్‌వేస్, ఆర్ట్ పెవిలియన్, ఫ్లవర్ టెర్రస్, పిక్‌నిక్ స్పేసెస్, ఓపెన్‌ఎయిర్‌థియేటర్, ఇన్నర్ యాక్సెస్‌రోడ్, కిడ్స్‌ప్లే ఏరియా, ఫుడ్‌కోర్టులను రూ.35.60కోట్లతో నిర్మించారు.



## భారత్, బోట్స్‌వానాల మధ్య అగ్రికల్చర్, టూరిజం విస్తరణ

ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదలకు హైదరాబాద్ వేదిక: రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** భారత్, బోట్స్‌వానాల దేశాల మధ్య అగ్రికల్చర్, టూరిజం, వ్యాపార వాణిజ్య సంబంధాలు విస్తరించడంతోపాటు రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరిచేందుకు సమ్మిట్‌లు దోహదపడతాయని బిజెపి పార్లమెంటరీ కమిటీ సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్ అన్నారు. శనివారం నగరంలోకి ఒక హోటల్‌లో ఇండియా-బోట్స్‌వానా సమ్మిత్ ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి రిపబ్లిక్ ఆఫ్ బోట్స్‌వానా హైకమిషనర్ గిల్బర్ట్ షిమానే మంగోలేతోపాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా హానరరీ కౌన్సిల్ ప్రముఖ న్యాయవాది శెట్టి ఉదయ్‌సాగర్ నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా హైకమిషనర్ మాట్లాడుతూ ఆఫ్రికా ఖండంలోని దిగువ తూర్పున ఉన్న దేశం బోట్స్‌వానా అని, ఇక్కడ గ్రేట్ సఫారీ, వైల్డ్‌లైఫ్ పర్యాటకులను ఆకర్షిస్తుందన్నారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రిపబ్లిక్ ఆఫ్ బోట్స్‌వానా హనరరీ కౌన్సిల్‌గా నియమితులైన ఉదయ్‌కుమార్‌సాగర్‌ను అభినందించారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడేందుకు హైదరాబాద్ వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మోర్చా నేషనల్ సోషల్ మీడియా ఇన్‌చార్జి పెరిక సురేష్ హైకమిషనర్‌కు ముత్యాలహారాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత దాసోజు శ్రవణ్, ఆర్‌టిసి ఎండి సజ్జనార్, సినీనటుడు సుధీర్ పాల్గొన్నారు.

**అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించకుంటే జనం క్షమించరు: లక్ష్మణ్**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుంటే టిఆర్‌ఎస్ పార్టీని ప్రజలు క్షమించరని బిజెపి పార్లమెంటరీ కమిటీ సభ్యులు డా.లక్ష్మణ్ అన్నారు. శనివారం ఆయన మీడియా మాట్లాడుతూ సెప్టెంబరు 17ను పెరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానిస్తున్నామని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరవుతారా? లేదా అనేది ఆయన విజ్ఞత అని తెలిపారు. ఎంఐఎం ఒత్తిడితోనే విమోచన దినోత్సవాన్ని కెసిఆర్ టిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయానికి పరిమితం చేశారన్నారు. ఎనిమిదేళ్లుగా సెప్టెంబరు 17ను ఎందుకు నిర్వహించడం లేదో కెసిఆర్ తెలంగాణ ప్రజలు చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ తీరు వలన అమరుల కుటుంబాలు క్షోభిస్తున్నాయన్నారు.

## అవకాశవాద రాజకీయం చేస్తున్న టిఆర్‌ఎస్, బిజెపి: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఆర్‌ఎస్, కేంద్రంలో బిజెపిలు ప్రజల మనోభావాలను పట్టించుకోవడం లేదని, కానీ పచ్చి అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాయని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ఎనిమిది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నాయన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంరు 17న అధికారికంగా నిర్వహిస్తామని వీళ్లు ఏరోజు చెప్పలేదన్నారు. నేనంటే నేనని పోటీ పడుతున్నాయని, పచ్చి అవకాశవాద రాజకీయాలకు పాల్పడతున్నాయన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షుడు నర్సాగౌడ్ తదితరులు

## మునుగోడులో గౌడ సామాజిక వర్గానికే టికెట్ కేటాయించాలి

**మోకుదెబ్బ జాతీయ కమిటీ డిమాండ్**

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మునుగోడులో అత్యధిక ఓటర్లు కలిగిన గౌడ సామాజిక వర్గానికే అన్నిపార్టీలు టికెట్లు కేటాయించాలని అలాగే ఆష్ట ప్రభుత్వం ఎన్నికలకు ముందే కల్లుగీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అలాగే జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నజిల్లా మార్చాలని గౌడజనహక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) జాతీయ కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ అధ్యక్షతన జాతీయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నర్సాగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు కేటాయించిన ఆత్మగౌరవ భవనాలు అన్ని నిర్మాణాలు కొనసాగుతుంటే గౌడ ఆత్మగౌరవ భవనం పనులు ఇప్పటికీ ప్రారంభించలేదన్నారు. వెంటనే పనులు ప్రారంభించి సొసైటీ లేదా పబ్లిక్ ట్రస్ట్ గా మార్చాలన్నారు.

అలాగే కల్లుగీత వృత్తికి ఇన్సూరెన్స్ మెడికల్ నిబంధనలను వెంటనే తొలగించి రైతుభీమాలాగా అమలు చేయాలన్నారు. అంతేకాకుండా ట్యాంకబండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని పెండింగ్ లైసెన్స్‌లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జాతీయ కార్యనిర్వాహక అధ్య క్షులు పల్లె ఉపేందర్‌గౌడ్, కోశాధికారి బాలమల్లేశంగౌడ్, రాష్ట్ర నాయకులు కిరణ్‌గౌడ్, మమతా గౌడ్, నిర్మలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విలీన వజ్రోత్సవాలను ప్రభుత్వం ఘనంగా చేపట్టాలి

● సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సెప్టెంబరు 17న తెలంగాణ రాచరిక పాలల నుంచి స్వాతంత్ర్యం వచ్చిన రోజు అని, బ్రిటీష్ రాచరిక పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వస్తే 1948 సెప్టెంబరు 17న హైదరాబాద్ రాష్ట్రానికి నిజాం రాచరిక పాలన నుంచి స్వాతంత్ర్యం వచ్చిందని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్‌లాల్‌నెహ్రూ, హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసుకున్నారన్నారు. దేశంలో స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలు యేడాదిపాటు జరిగినట్లే తెలంగాణలో కూడా యేడాదిపాటు తెలంగాణ విలీన వజ్రోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా జరపాలన్నారు.

ఈ తెలంగాణ విలీన వజ్రోత్సవాల సందర్భంగా నెహ్రూ, పేటల్‌లతోపాటు తెలంగాణ విముక్తి పోరాటం చేసిన స్వామి రామానందతీర్థ, సర్దార్ జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణారావు, పివి నర్సింహారావు, చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, ఆరుట్ల కమలమ్మ తదితర నిజాం వ్యతిరేక తెలంగాణ విముక్తి పోరాటంలో ప్రతి ఒక్కరిని ప్రభుత్వం గౌరవించుకునేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. యేడాదిపాటు వారి పోరాటాలు, త్యాగాలపై నేటి యువతరానికి గుర్తు చేసేవిధంగా స్ఫూర్తినిచ్చే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ త్యాగధనుల వారసులను గుర్తించి వారిని తగిన విధంగా సన్మానాలు చేపట్టాలన్నారు.

**ఎన్నికల్లో లబ్ధి కోసమే బిజెపి తెలంగాణ విమోచన దినం నిర్వహణ: విహెచ్**

రాష్ట్రంలో త్వరలో జరగనున్న మునుగోడు ఎన్నికల్లో లబ్ది కోసమే బిజెపి తెలంగాణ విమోచన దినం నిర్వహిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శనివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఎనిమిది సంవత్సరాల తరువాత బిజెపికి విమోచన దినం ఎందుకు గుర్తుకు వచ్చిందన్నారు.

బిజెపి, టిఆర్‌ఎస్‌ల మధ్య సంబంధాలు బాగున్నప్పుడు విమోచన దినం నిర్వహించాలనిపించలేదా? అని నిలదీశారు. చిత్తశుద్ధి ఉంటే టిఆర్‌ఎస్ అవినీతి అక్రమాలు బయటపెట్టి, వాళ్లను జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ అయినా నెరవేరిందా అన్నారు. జెపి, టిఆర్‌ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేస్తూ డ్రామాలు చేస్తున్నారన్నారు. సెప్టెంబరు 17న ఈ రెండు పార్టీలు చేస్తుందన్న నాటకంలో భాగమే అన్నారు. అమాయక ప్రజలను మోసం చేసేందుకు బిజెపి కొత్త డ్రామాలను తెర లేపుతుందన్నారు. అన్ని రంగాల్లో ధరలను పెంచడం తప్ప ప్రధాని ఒక్క మంచి పనికూడా చేయలేదన్నారు.

## తెలుగు భాషను గౌరవించుకుందాం

● భరతశర్మ అష్టావధానంలో వక్తలు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** అవధాన బాలభాస్కర బిరుదాంకితుడు ఉప్పల ధడియం భరతశర్మ చేసిన అష్టావధానం ఆహుతులందరినీ విశేషంగా ఆకట్టుకుంది. తెలుగుభాష సాహితీప్రియులందరు వేసిన పలుప్రశ్నలను గద్య, పద్యరూపం సహా పలు చంపకమాల, ఉత్పల మాలల ద్వారా అష్టావధానం చేసిన ఉప్పల ధడియం భరతశర్మ అందరి మన్ననలు పొందారు. శనివారం నారాయణగూడ కేశవ మెమోరియల్ ఇన్స్టి ట్యూట్ ఆఫ్ కామర్స్ అండ్ సైన్సెస్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ అష్టావధానం కార్య క్రమానికి కేశవ స్మారక శిక్షాసమితి అధ్యక్షుడు ఎల్.నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, అవధానం సంధానకర్తగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి వ్యవహరించారు. కేశవ మెమోరియల్ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ అన్నదానం సుబ్రహ్మణ్యం, డాక్టర్ కె.సోమేశ్వరరావు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకాగా.. పృచ్ఛకుల్లో వద్లూరి ఆంజనేయులు (నిషిద్ధాక్షరి అంశం) పైన, వెలుదండ సత్యనారా యణ (సమస్యాపురాణం), గొడవర్తి సంధ్య (దత్తపది) ఎన్.శివప్రసాద్ (వర్ణన), గోనకొండ సుబ్రహ్మణ్యం (న్యస్తాక్షరి), కెఎల్ అన్నపూర్ణ (ఆశువు), ఆచార్య వేణు(వార గణనము), జి.మల్లికార్జున్‌రెడ్డి (అప్రస్తుత ప్రసంగం)లు పాల్గొని అష్టావధానాన్ని మరింతగా రంజింపజేశారు. ఈ సందర్భంగా కేశవ స్మారక శిక్షాసమితి అధ్యక్షుడు ఎల్.నర్సింహారెడ్డి మాట్లాడుతూ అష్టావధానం తెలుగు భాష నుడికారాలతో ముడిపడి ఉందన్నారు. ఇది మనిషి మెదడుకు మరింతగా పదును పెడుతుందన్నారు. ముఖ్యంగా ప్రచ్ఛకుల ప్రశ్నలు, వ్యంగ్యాలు, అసందర్భాలు అన్నీ కలగలిపి ఒక విశేషమైన రూపాన్ని ఇవ్వడం ఉప్పల ధడియం భరతశర్మ వంటి చిన్నారులకు ఆశామాషీ అంశం కాదన్నారు. వేరే భాషల్లో ఈ అవధాన ప్రక్రియ వేరు.. మన తెలుగుభాషలో అవధాన ప్రక్రియ వేరన్నారు. తెలుగుభాష అవధానంలో పెద్ద మహాసాగరాన్ని కూడా చిన్నకుండలో చూపమంటారని, అవధానం అంటే అదే అని అన్నారు. అంతకుముందు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ పదహారేళ్ల చిరు ప్రాయంలోనే తెలుగుభాషపై గట్టిపట్టు సాధించి అలవోకగా అష్టావధానం చేస్తున్న ఉప్పల ధడియం భరతశర్మ నేటితరం యువతకు ఆదర్శనీయమైన బాలుడని అన్నారు. 16 యేళ్ల చిరుప్రాయంలో ఉన్న భరతశర్మను చూస్తుంటే ఎవరికైనా ముచ్చటగొల్పక తప్పదన్నారు. తెలుగు భాషను, నుడికారాన్ని గౌరవించుకునే సంస్కృతి మన తెలుగువారికే తప్ప మరో కరికి ఉండదన్నారు. పృచ్ఛకుల ప్రశ్నల ద్వారా అవధానంలో కొత్తకొత్త ప్రయోగాలు చేస్తుంటేనే తెలుగుభాషకు మరింత గౌరవం పెరుగుతుందని కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అందుకే నేటితరం చిన్నారులకు తెలుగుభాషను నేర్పాలని, ఆ భాషను గౌరవించేలా చేయాలని అష్టావధానం సంధానకర్త డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి సూచిం చారు. కాగా ఈ సందర్భంగా అష్టావధానం చేసిన ఉప్పల ధడియం భరతశర్మను ఘనంగా సన్మానం చేశారు.



## కౌలు రైతులకు రుణఅర్హత కార్డులు ఇవ్వాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి శనివారం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావును ప్రగతిభవన్‌లో కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో 15 లక్షల మంది కౌలురైతులున్నారని.. వారి ద్వారానే రాష్ట్ర వ్యాప్తంగా 30 శాతం భూమి సాగవుతుందని.. వారందరికీ 2011 కౌలురైతుల చట్టం ప్రకారం రుణార్హత కార్డులను ఇవ్వాలని కోరారు. అలాగే 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ఇప్పటి వరకు 13 లక్షల ఎకరాలకుగానూ 3.5 లక్షల మంది హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారని.. సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత 8 సంవత్సరాల నుంచి వ్యవసాయ కార్మికుకు కనీస వేతనాల జీవో సవరించలేదని .. రోజు కూలీ రూ. 600 ఉండేవిధంగా వెంటనే జీవోను సవరించాలన్నారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. జీవో నంబర్ 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని.. ఉపాధ్యా యులకు బదలీలు, పదోన్నతులు చేపట్టి.. ఉపాధ్యాయ నియామకాలను చేపట్టాలన్నారు. ధరణి పోర్టల్‌లో సవరణలు చేసి.. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిఎంను కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. సిపిఎం నేతలు సమర్పించిన సమస్యలు అన్ని న్యాయమైనవేనని.. పోడుభూముల సమస్యలను త్వరలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని సీఎం కేసీఆర్ చెప్పినట్టు సీపీఎం నేతలు తెలిపారు.

**317 జిఒ ద్వారా స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి**

**ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సిపిఎం నేతల విజ్ఞప్తి**

## దెంగ్యూతో ఇంటర్ విద్యార్థిని మృతి

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** డెంగ్యూతో ఇంటర్ విద్యార్థిని మృతిచెందిన సంఘటన శనివారం పెద్దశంకరంపేటలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని ప్రియాంక కాలనీకి చెందిన కోట మానస (17), గత ఐదు రోజులుగా జ్వరంతో బాధపడుతుంది. శనివారం పట్టణం లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా రక్తకణాలు బాగా తగ్గినట్లు వైద్యులు తెలిపారు. దీంతో మానసను సంగారెడ్డిలోని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మానస మృతి చెందింది. పట్టణంలో భవన నిర్మాణ కార్మికుడిగి పనిచేస్తున్న కోట సాయిలు, ఉమలకు ముగ్గురు సంతానం. ఇందులో 2 కుమార్తెలు, 1 కుమారుడు ఉన్నారు. మృతురాలు మానస స్థానిక మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది.



మానస (ఫైల్)

## 16న మల్టీప్లెక్స్‌ల్లో రూ.75కే సినిమా

4వేల కంటే ఎక్కువమంది వచ్చే థియేటర్లకే ఈ ఆఫర్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మల్టీప్లెక్స్‌లో సినిమాను చూడాలని చాలా మంది ప్రేక్షకులు కోరుకుంటారు. అయితే ప్రస్తుతం ఉన్న టికెట్ రేట్లకు భయపడి మల్టీప్లెక్స్‌ల్లో సినిమా చూసేందుకు ప్రేక్షకులు ధైర్యం చేయడం లేదు. అలాంటి వారందరికీ మల్టీప్లెక్స్‌లో తక్కువ ధరకు సినిమా చూపించాలని మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఐఏ) నిర్ణయించింది. ఈ నెల 16వ తేదీన నేషనల్ సినిమా డే సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న మల్టీప్లెక్స్‌లలో టికెట్ రేటును 75 రూపాయలతోనే ప్రేక్షకులు సినిమా చూసేందుకు వీలును కల్పిస్తున్నట్లు ఎంఐఏ ప్రకటించింది. ఈ క్రమంలో హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా అన్ని నగరాల్లో ఉన్న పీవీఆర్, ఐనాక్స్, ఏషియన్ వంటి మల్టీప్లెక్స్ థియోటర్లలో ఈ డిసౌంట్ రేటును అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఈ ఒక్క రోజు మాత్రమే తగ్గింపుతో పాటు, 4 వేల కంటే ఎక్కువ మంది సినీ ప్రేక్షకులు వచ్చే థియేటర్లలో ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని తెలిపింది.

## కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌వి అన్నీ అబద్ధాలే : మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్‌వి అన్నీ అబద్దాలేనని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి విమర్శించారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోడీ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ మేరకు మంత్రి కార్యా లయం శనివారం విడుదల చేసిన ప్రకటనలో సాగు పెట్టుబడిని రెట్టింపు చేశారని, ఎరువులు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి నడ్డి విరచారన్నారు. పిఎం కిసాన్ నిధి కింద ఇచ్చే 6 వేల రూపాయలు రాష్ట్రంలో 33 వేల మంది రైతులకే ఇస్తున్నారని చెప్పారు. వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తామన్న మోదీ ఇప్పుడు దాని ఊసెత్తడం లేదని విమర్శించారు. వరి ధాన్యాన్ని కొనుగోలుకు తిరస్కరించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. స్వామినాథన్ సిఫారసుల మేరకు మద్దతు ధరలు ఇస్తామని, 60 యేళ్లు దాటిన రైతుకు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు.

## బొగ్గు టెండర్ల నుండి వైదొలగిన అదానీ గ్రూప్


**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (ఏపి జెన్‌కో) బొగ్గు కొనుగోలు టెండర్ల ప్రక్రియ నుండి అదానీ గ్రూప్ తప్పుకుంది. గతంలో జారీ చేసిన మూడు టెండర్ల ప్రకటనల్లో కీలకంగా వ్యవహరించిన అదానీ సంస్థ ఇప్పుడు తప్పుకోవడంతో ట్రైడెంట్ కెంఫర్ లిమిటెడ్, చెట్టినాడు సంస్థలు పోటీ బిడ్‌లు దాఖలు చేశాయి. రాష్ట్ర విద్యుత్ అభివృద్ధి సంస్థ (ఎపిపిడిసిఎల్) పిలిచిన టెండర్లకు చెట్టినాడు ఒక్కటే బిడ్ వేసింది. 31 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గును విదేశాల నుండి దిగుమతి చేసుకునేందుకు రాష్ట్ర విద్యుత్ ఉత్పతిత సంస్థ రెండు వేర్వేరు టెండరు ప్రకటనలు జారీ చేసింది. సాంకేతిక బిడ్‌లను అధికారులు తెరవగా, ప్రైస్ బిడ్‌ను ఈ నెల 5వ తేదీన తెరవ నున్నట్లు ఎండీ శ్రీధర్ తెలిపారు. జెన్‌కో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లకు 18 లక్షల మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి 13 లక్షల మెట్రిక్ టన్నుల మేర బొగ్గును కొనుగోలు చేయాలని ఏపి జెన్‌కో నిర్ణయించింది. ఈ సారి ఈ టెండెండర్లలో ట్రైడెంట్ కెంఫర్ లిమిటెడ్ కొత్తగా పోటీలోకి రావడం విశేషం.

# దొడ్డిదారి ప్రమోషన్లతో నిరుద్యోగులకు తీరని అన్యాయం

● గ్రూప్-2 పోస్టులను 2వేలకు.. గ్రూప్-4 పోస్టులు 25వేలకు పెంచాలి

● బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ మొత్తం పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించినా సంబంధిత అధికారులు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా మొత్తం భర్తీ చేయకుండా దొడ్డిదారిన ప్రమోషన్లు ఇస్తూ నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి గ్రూ2 పోస్టులు 2వేలకు ..గ్రూప్ 4పోస్టులు 25వేలకు పెంచాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం విద్యానగర్‌లో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్2 సర్వీసుల్లో 24 ప్రభుత్వ శాఖల పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా కేవలం 12 ప్రభుత్వశాఖల పోస్టులను మాత్రమే నోటిఫై చేశారని అందులోనూ పోస్టులను కూడా పూర్తి స్థాయిలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా కింద నోటిఫై చేయకుండా పాక్షికంగా నోటిఫై చేశారన్నారు. ముఖ్యంగా సాంఘీక సంక్షేమశాఖలో ఏఎస్‌డబ్లూఓ, బిసి సంక్షేమశాఖలో ఏబిసిడబ్లూఓ, గిరిజన శాఖలో ఏటిడబ్లూఓ ఇలా 12 ప్రభుత్వ శాఖల్లోని గ్రూప్2 సర్వీస్ పోస్టులను నోటిఫై చేయలేదన్నారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులను లెక్కించడంలో కొందరు ఉన్నతాధికారులు నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. గత ఆరుసంవత్సరాలుగా ఎంతమంది రిటైర్డ్ అయ్యారు ? ఎంతమంది ప్రమోషన్లు పొందారు ? కొత్త పోస్టులు ఎన్ని సృష్టిచబడ్డాయనే లెక్కలు లేకుండా పోయాయన్నారు. జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 25లక్షల మంది డిగ్రీ, పి,జి ఇంజనీరింగ్ తదితర వృత్తి విద్యాకోర్సుల్లో చదివిన విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నారన్నారు. కావున అధికారులు ఖాళీగా ఉన్న అన్నిపోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, పగిళ్ల సతీష్, సి.రాజేందర్, టి.ఆర్ చందర్, శివకుమార్, దీపికా బిల్లా, బత్తుల మల్లేష్‌యాదవ్, భాస్కర్ ప్రజాపతి, నిఃల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

# పాక్‌తో భారత్ మరోసారి అమీతుమీ



## స్వల్పమార్పులతో భారత్ జట్టు సిద్ధం

## ఓటమి పాఠాలతో మెరుగుపడిన పాక్‌జట్టు

**దుబాయి:** పాకిస్థాన్ జట్టుతో భారత క్రికెట్‌జట్టు మరోసారి పోటీపడుతోంది. ఆసియాకప్ టోర్నీ సందర్భంగా మొదటిమ్యాచ్ గెలిచిన వారం రోజుల తర్వాత ఆదివారం ఈ రెండుజట్లు మళ్లీ హోరా హోరీ తలపడుతున్నాయి. తొలిమ్యాచ్‌లో భారత్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. గ్రూప్ ఎనుంచి కూడా ఈ రెండుజసట్లు సూపర్4 దశకు చేరడంతోమరోసారి పోరు అనివార్యం అయింది. నాలుగోతేదీ జరిగే సూపర్‌ఫోర్ రెండోమ్యాచ్‌లో పాకిస్థాన్ జట్లు తాడోపేడో తేల్చుకుంటాయి. భారత కాలమానం ప్రకారం ఈమ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభం అవుతుంది. దుబాయ్ స్టేడియంలోనే ఈమ్యాచ్‌జరుగుతుంది. తొలి మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా వీరోచిత పోరాటంతో భారత్ తృటిలో ఓటమి తప్పించుకుంది. ఆ మ్యాచ్‌కు ఈమ్యాచ్‌కు ఇపుడు తేడా ఉంది. భారత్‌ను కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో రవీంద్ర జడేజా కీలక ఇన్నింగ్స్ ఆడిన సంగతి తెలిసిందే. హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆతడి మోకాలిగాయం తిరగబెట్టడంతో ఆసియాకప్ మొత్తానికే దూరం అయ్యాడు. అదేసమయంలో భారత్‌ను ఓపెనర్ల ఫామ్ ఇబ్బందులు పెడుతోంది. కెఎల్‌రాహుల్, రోహిత్‌శర్మలు భారీ స్కోర్లను సాధించడంలో విఫలం అవుతున్నారు. వీటితోపాటు పేస్‌బౌలింగ్ కూడా భారత్‌ను కలవరపెడుతోంది. ఈటోర్నీకోసం భారత్ కేవలం ముగ్గురుపేసర్లనే పంపించింది. దీపక్‌చాహర్ ఉన్నా ఆతడు స్టాండ్‌బై ప్లేయర్‌గానే ఉన్నాడు. భువనేశ్వర్‌కుమార్ మాత్రమే పేస్‌లో రాణిస్తున్నాడు. ఆర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్‌లు ధారాళంగా పరుగులిచ్చేస్తున్నారు. వీటిని సరిచేస్తేనే పాక్‌పై భారత్ పైచేయి సాధిస్తుందని అంచనా. పాక్‌తో జరిగే మ్యాచ్‌కోసం భారత్ భారీ మార్పులు చేసే ఛాన్స్ ఉంది. హాంకాంగ్‌తోజరిగిన మ్యాచ్‌కు దూరం అయిన పాండ్యా తిరిగి జట్టులోకి వస్తాడు. గాయపడ్డ రవీంద్ర జడేజా స్థానంలోకూడా ఎవరిని పిలుస్తారన్నదే ఉత్కంఠగా ఉంది. రాహుల్‌కు మరో ఛాన్స్ ఉంటుందా అనేది కూడా తేలాలి. ద్రవిడ్ ఆలోచనను బట్టిచూస్తే ఆవేశ్‌ఖాన్‌పై వేటుపడే అవకాశం ఉంది. కెఎల్‌రాహుల్‌కు మరో అవకాశం దక్కవచ్చు. జడేజాస్థానంకోసం అక్షర్‌పటేల్, దీపక్ హుడాల్లో ఒకరు వస్తారు. పటేల్ జడేజాలాగే లెఫ్టార్మ్ స్పిన్నర్, ఎడమచేతి వాటం బ్యాటర్. స్పిన్నర్లను ఎదుర్కోనాలంటే ఎడంచేతి బ్యాటర్లు జట్టులో ఉండాలి. పంత్‌రూపంలో ఒకరు ఉన్నా మరొకబ్యాటర్ ఉంటే మంచిది. అదేక్రమంలోచూస్తే జడేజా స్థానంలో అక్షర్‌పటేల్ బరిలోకి దిగుతాడు. లేదంటే దీపక్ హుడాకు ఛాన్స్ దక్కుతుంది. అదేసమయంలో పాకిస్థాన్‌కూడా బలంగా ఉంది. రిజ్వాన్ సూపర్‌ఫామ్‌లో ఉండటం, ఫకర్‌జమాన్ కూడా ఫామ్‌లోకి రావడం జట్టుకు కలిసొస్తుంది. నసీంషా, రావూఫ్ షాదాబ్‌ఖాన్, నవాజ్‌రూపంలో జట్టులో నాణ్యమైన బౌలర్లున్నారు. అయితే బాబర్‌ఆజమ్ ఫామ్ కొంచెం ఆందోళన కలిగిస్తోంది. మరోసారి రెండుజట్లమధ్య గట్టిపోటీ మాత్రం ఖాయం అనిచెప్పాలి. భారత్‌జట్టులో కెఎల్‌రాహుల్/ దీపక్‌హుడా, రోహిత్‌శర్మతోపాటు కోహ్లీ, సూర్య కుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రిషబ్‌పంత్, దినేశ్ కార్తీక్, అక్షర్‌పటేల్, భువనేశ్వర్‌కుమార్, చాహల్, అర్షదీప్‌సింగ్‌లుంటారని అంచనా.



## టెన్నిస్‌కు గుడ్‌బై చెప్పిన

# సెరెనా విలియమ్స్

**న్యూయార్క్:** టెన్నిస్‌లో ఒక శకం ముగిసింది. అమెరికన్ టెన్నిస్ స్టార్ సెరెనా విలియమ్స్ టెన్నిస్‌కు వీడ్కోలుపలికింది. కొన్ని నెలలక్రితమేయుఎస్ ఓపెన్ తర్వాత టెన్నిస్‌కు గుడ్‌బై చెపుతానని ప్రకటించిన సంగతి తెలిసిందే. శనివారం ఉదయం జరిగినమహిళల సింగిల్స్ మూడోరౌండ్‌పోరులో సెరెనా విలియమ్స్ 7:5, 6:7, 6:1తో ఆస్ట్రేలియా స్టార్ అజ్లా తొమిజనోవిచ్‌చేతిలో ఓటమి పాలయింద. మూడుసెట్లపాటు హోరాహోరీసాగిన ఈమ్యాచ్‌లో సెరీనాకు ఓటమి తప్పలేదు. 16 ఏళ్ల వయసులో అక్క వీనస్ విలియమ్స్ అడుగుజాడల్లో నడుస్తు సెరెనా ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్‌గా 1995లో అడుగుపెట్టింది. ఆరంభంలో పెద్దగా విజయాలు సాధించలేకపోయినా 1999లో యుఎస్ ఓపెన్ గ్రాండ్ స్లామ్‌ను నెగ్గి తన టైటిల్‌వేటను ప్రారంభించింది. తనకెరీర్‌లో ఏకంగా 23 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గి రికార్డు సాధించింది. టెన్నిస్ స్టార్లుగా ఉన్న రాఫెల్ నాదల్, నొవాక్ జోకోవిచ్, రోజర్ ఫెదరర్‌కూడా సెరెనాకంటే తక్కువ టైటిల్స్ నెగ్గినవారే. సెరెనా తన చివరి గ్రాండ్‌స్లామ్‌ను 2017లో సాధించింది. మార్గరెట్‌కోర్ట్ రికార్డును సెరెనా బద్దలు కొడుతుందని భావించినా ఒక్కటైటిల్ దూరంలో నిలిచిపోయింది. తన కెరీర్‌లో ఆస్ట్రేలియా ఓపెన్‌ను ఏడుసార్లు, ఫ్రెంచ్ ఓపెన్‌ను మూడుసార్లు వింబుల్డన్‌ను ఏడుసార్లు,యుఎస్ ఓపెన్‌ను ఆరుసార్లు నెగ్గింది. ఇక డబుల్స్‌లో అక్క వీనస్‌తోకలిసి బరిలోకి దిగిన ఆమె అక్కడా సంచలనాలు నమోదుచేసింది. డబుల్స్ విభాగంలో సెరెనా 14 గ్రాండ్‌స్లామ్‌లు నెగ్గింది. నాలుగు ఒలింపిక్ బంగారుపతకాలను కూడా సాధించింది. 2012లో సింగిల్స్‌లో పసిడిని నెగ్గిన ఆమె 2000, 2008, 2012లలో డబుల్స్‌లోనూ ఘనతసాధించింది. సెరెనా విలియమ్స్ 2017 సెప్టెంబరు ఒకటవ తేదీ పండంటి ఆడశిశువుకు జన్మనిచ్చింది. రెండునెలల గర్భిణిగా ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను గెలడం సెరెనాకే సాధ్యమయింది.

# సన్‌రైజర్స్ హెడ్‌కోచ్‌గా లారా



**చెన్నై:** భారత్ టి20 లీగ్‌లో హైదరాబాద్ ఫ్రాంచైజీ కొత్తసీజన్‌కు కొత్తకోచ్‌ను నియమించుకుంది. గత సీజన్‌వరకూ సలహాదారు బ్యాటింగ్‌కోచ్‌గా బాధ్యతలు నిర్వహించిన విండీస్ మాజీ ఆటగాడు బ్రియాన్ లారాను ప్రధానకోచ్‌గా నియమించింది.ప్రస్తుత ప్రధాన కోచ్ టామమూడీని హైదరాబాద్ ఫ్రాంచైజీ పక్కన పెట్టింది. ఈక్రమంలో టామ్‌మూడీ సేవలు ఏవిధంగా వినియోగించుకుంటుందో ఫ్రాంచైజీ వెల్లడించ లేదు. క్రికెట్ దిగ్గజం బ్రియాన్‌లారాను వచ్చేసీజన్ కోసం హైదరాబాద్ ప్రధానకోచ్‌గా నియమించామని ట్వీట్‌చేసింది. టామ్‌మూడీ ప్రధాన కోచ్‌గా ఉన్న 2013:2019వరకూ హైదరాబాద్ విజయాలతో దూసుకుపోయింది. 2016లో టైటిల్‌ను సొంతంచేసుకుంది. 2020, 21లో మూడీ హైదరాబాద్ ఫ్రాంచైజీకి డైరెక్టర్‌గా వ్యవహరించాడు. ఇక గత సీజన్‌లో లక్ష్మణ్‌స్థానంలో మూడీ ప్రధాన కోచ్‌బాధ్యతలు తిరిగిచేపట్టాడు. అయితే గతసీజన్‌లో మాత్రం హైదరాబాద్ ఎనిమిదోస్థానంలో టోర్నీని ముగించింది. మూడీ కాంట్రాక్టును పొడిగించకుండా ఆతని స్థానంలో బ్రియాన్ లారాను నియమించింది. ఇప్పటికే రెండుదఫాలుగా మూడీ కాంట్రాక్టుపొడిగించిన సన్‌రైజర్స్ మూడోసారి ఛాన్స్ ఇవ్వలేదు. అయితే టామ్‌మూడీ వచ్చే ఏడాదిజనవరిలో ప్రారంభం అయ్యే ఇంటర్నేషనల్ లీగ్ ట్వంటీ20కి డిజర్ట్ వైపర్స్ టీమ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఐపిఎల్,ఎఎల్టీకి ఒకేసారి సేవలు అందించడం కష్టం అవుతున్నందు వల్లనే టామ్ మూడీకూడా సన్‌రైజర్స్‌కు స్వస్తిచెప్పినట్లు తెలుస్తోంది.

# టీమిండియా లాడ్లాస్

## సంపద సృష్టిలో బిసిసిఐకి సాటిలేరు

## పాక్ మాజీ కెప్టెన్ హఫీజ్ తలతిక్క వ్యాఖ్యలు



**కరాచి:** సంపదసృష్టిలో భారత్ క్రికెట్‌మండలి దానికదే సాటి. ఎవరైతే స్పాన్సర్‌షిప్ ఎక్కువ ఉండి క్రికెటర్లు బాగారాణిస్తారో వారికే ఆదరణ ఎక్కువ ఉంటుంది. బిసిసిఐనుంచి పెద్దమొత్తంలో రాబడి వస్తున్నందున అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి)కూడా బిసిసిఐ విషయంలో సానుకూలంగా ఉంటోందని హఫీజ్ ఆరోపించాడు. అలాగే భారత్ జట్టు ఆడే ద్వైపాక్షిక సిరీస్‌లకుకూడా పెద్ద ఎత్తున స్పాన్సర్స్ దొరుకుతున్నారని హఫీజ్ చెప్పాడు. పాకిస్థాన్‌కి ఆవిధమైన సపోర్టు లభించడం లేదని హఫీజ్ పెదవి విరిచాడు. సొసైటీలోఎవరైతే బాగా సంపాదిస్తున్నారో వారిని అందరూబాగాప్రేమిస్తారు. ఆతడిని ఎక్కువమంది ఇష్టపడుతుంటారు. దాంతో అందరినుంచి ఆతనికే ఎక్కువగా ముద్దులు కూడా వస్తాయి. భారత్‌కూడా ఇపుడు క్రికెట్‌లో ఎక్కువ సొమ్ములు ఆర్జిస్తోంది. టీమిండియా ఎక్కడ ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడినాజాక్‌పాట్‌గా స్పాన్సర్‌షిప్ లభిస్తోంది. ఈ విషయాలు ఎవ్వరు కాదనలేని వాస్తవం, అందుకే టీమిండియాను లాడ్లాస్ అని పిలుస్తా. అని హఫీజ్ వ్యాఖ్యలుచేయడంతో టీమిండియాఫాన్ మొత్తంరివర్స్ జోకులతో హఫీజ్‌ను ఒక ఆటాడేసుకుంటున్నారు. షోలో యాంకర్ భారత్ బాగా ఆడుతోంది కాబటి వాళ్ల అందరికీ ఇష్టులయ్యారా లేక బాగా సంపాదిస్తున్నందుకా అని ప్రశ్నిస్తే ఆతడు అది రెండో విషయం అంటూ సమాధానం దాటవేసాడు.

## హైక్యాచ్‌తో ఫుట్‌బాలర్ గిన్నెస్ రికార్డు



**కాన్‌బెర్రా:** క్రికెట్‌లో హైక్యాచ్‌లు, హై ఓల్టేజి గోల్డెన్ డక్‌లు తరచూ చూస్తాం. అయితే ఫుట్‌బాల్‌లో హైక్యాచ్‌లు ఎప్పుడూ చూడలేదు. అలాంటిది గిన్నిస్ ప్రపంచరికార్డులు సాధించేదిశగా ఒక ఫుట్‌బాలర్ అత్యంత ఎత్తునుంచి వచ్చినబాల్‌ను ఒడిసిపట్టుకున్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన మాజీ ఫుట్‌బాల్ స్టార్‌బ్రెండన్ ఫెవోలా అత్యంతఎత్తునుంచి విసిరిన ఫుట్ బాల్‌ను అందుకుని రికార్డుసాధించాడు. హెలికాప్టర్‌లో వెళ్లిన బృందం దాదాపు 727.98 అడుగుల ఎత్తునుంచి బంతిని విసిరితే బ్రెండన్ పవోలా అలవోకగా పట్టుకున్నాడు. దీనితో 2021లో అమెరికన్ ఫుట్‌బాల్ ఆటగాడు రికార్డును బ్రేక్ చేసాడు. అంతకుముందు అమెరికన్ ఫుటల్‌బాలర్ రాబ్‌గ్రోన్‌కోవస్కీ 600 మీటర్ల ఎత్తునుంచి విసిరిన బంతిని అందుకుని గిన్నిస్ రికార్డునమోదుచేయగా తాజాగా ఆరికార్డును బ్రెండన్ పవోలా బద్దలుకొట్టి తనపేరిట లికించుకున్నాడు. దీనికి సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

# వరల్డ్ నంబర్ 5 స్థానానికి భారత్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు అనేది మరోసారి రుజువైంది. తన సామ్రాజ్యవాదంలో భారతవనరులను ఏకంగా 200 సంవత్సరాల పాటు కొల్లగొట్టిన బ్రిటన్ ఆర్థికంగా నేడు వెనకబడింది. ప్రపంచంలో బలమైన శక్తిగా ఎదుగుతున్న భారత్ యూకేను వెనక్కి నెట్టింది. దీనిపై యావత్ భారత్‌తో పాటు వ్యాపారవేత్తలు కూడా హర్షం వ్యక్తంచేస్తున్నారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో 2008లో వచ్చిన ఆర్థిక మాంద్యం అనేక దేశాలను అతలాకుతలం చేసింది. దాని తర్వాత మళ్లీ కరోనా కారణంగా ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలుమళ్లీ మందగించాయి. వీటికి తోడు కోలుకుంటున్న సమయంలోనే రష్యా–ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ద్రవ్యోల్బణం ఊపందుకుంది. సరఫరా వ్యవస్థలు స్తంభించడం, ఇబ్బందులకు గురికావడం వల్ల ఉత్పాదకత మళ్లీ దెబ్బతింది. కరోనా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యంగా అగ్రరాజ్యాలుగా పరిగణించబడే టాప్–10 దేశాల్లో భారీ మార్పు వచ్చింది. అయితే రష్యాకు మిత్రదేశంగా ఉన్న భారత్ సహా పలు దేశాలు మాత్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్నాయి. దీంతో ప్రపంచంలోని టాప్–10 ఆర్థిక దేశాల జాబితాలో 5వ స్థానంలో ఉన్న బ్రిటన్ ఇప్పుడు 6వ స్థానానికి పడిపోయింది. యూకేను వెనక్కినెట్టి భారత్ ఆస్థానాన్ని దక్కించుకుంది. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ, వ్యాపారం అధ్వాన్న స్థితిలో ఉంది. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల కారణం



గా 5వ స్థానంలో ఉన్న బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ 6వ స్థానానికి దిగజారింది. అక్కడి ప్రభుత్వం నుంచి చాలా మంది మంత్రులు రాజీనామా చేశారు. కొత్త ప్రధాన మంత్రి ఎవరు అనే రేసులో లిజ్ ట్రస్ ముందంజలో ఉండగా, బ్రిటన్ భారతీయుడైన రిషి సునక్ వెనుకంజలో ఉన్నారు.

# మూడో రోజూ తగ్గిన పసిడి ధరలు



**ముంబై, సెప్టెంబరు 3:** గత మూడు రోజులుగా బంగారం ధరలు తగ్గుతూ వస్తున్నాయి. ఈ మూడు రోజుల్లో తులం బంగారంపై ఏకంగా రూ.900కుపైగా తగ్గింది. ఇక శనవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో 10 గ్రాములకు రూ.170 వరకు తగ్గింది. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.46,550, 24 క్యారెట్ల బంగారం ధర రూ.50,780గాఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,400వద్ద కొనసాగుతుండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,620గా ఉంది. చెన్నైలో శనివారం 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,950గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.51,220 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,450 వద్ద కొనసాగుతుండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,670గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.46,400గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,620గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.46,400గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,620గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,400గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.50,620గా ఉంది. ఇక వెండి విషయానికి వస్తే రెండు రోజులుగా తగ్గుముఖం పట్టినా, శనివారం మాత్రం స్థిరంగా కొనసాగాయి. అయితే ఇది తెలుగు రాష్ట్రాలకే పరిమితం ఢిల్లీలో మాత్రం కిలో వెండిపై ఏకంగా రూ.700 పెరిగింది. శనివారం న్యూఢిల్లీలో కిలో వెండి ధర రూ.52,300 కాగా, ముంబైలో రూ.52,300 వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ.58వేలుగా కొనసాగుతోంది.

# వాణిజ్యం

## రూ.1.14 లక్షల కోట్ల ఐటి రీఫండ్

**ముంబై, సెప్టెంబరు 3:** ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 31, 2022 మధ్య 1.97 కోట్ల కంటే ఎక్కువ మంది పన్ను చెల్లింపుదారులకు రూ.1.14 లక్షల కోట్లకుపైగా టాక్స్ రీఫండ్‌లను జారీచేసినట్లు ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) 1,96,00,998 కేసుల్లో రూ.61,252 కోట్ల రీఫండ్‌లను జారీ చేసింది. 1,46.871 కేసుల్లోరూ.53,158 కోట్ల కార్పొరేట్ పన్ను రీఫండ్‌లు జారీచేసినట్లు ఆ శాఖ వెల్లడించింది. యేడాది క్రితంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెల్లో కార్పొరేట్ పన్ను వసూళ్లు 34శాతం వేగవంతమైన వృద్ధిని కనబరిచినట్లు ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. సిబిడిటి చైర్మన్ నితిన్ గుప్తా మాట్లాడుతూ, బడ్జెట్‌లో రూ.14.20 లక్షల కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రస్తుతం ప్రత్యక్ష పన్ను వసూళ్ల ట్రెండ్ చాలా ప్రోత్సాహకరంగా ఉందని అన్నారు.



# చైనా లోన్ యాప్స్‌కు ఇడి షాక్



**బెంగళూరు, సెప్టెంబరు 3:** ఆన్‌లైన్ పేమెంట్ సంస్థలు రేజర్‌పే, పేటిఎం, క్యాష్‌ఫ్రీ సంస్థలకు చైనీస్ లోన్ యాప్‌ల అక్రమ దందా సెగ చుట్టుకుంటోంది. కర్ణాటక రాజధాని నగరంలో ఆరు ప్రాంగణాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ భారీ సోదాలు నిర్వహించింది. ఈ దాడుల్లో చైనీయుల నియంత్రణలో ఉన్న ఈ సంస్థల ఖాతాల్లోని రూ.17 కోట్ల విలువైన నిధులను స్వాధీనం చేసుకున్నట్లు ఇడి తెలిపింది. పేటిఎం పేమెంట్ సర్వీసెస్ లిమిటెడ్, రేజర్‌పే, క్యాష్‌ఫ్రీ పేమెంట్స్‌కు చెందిన బెంగళూరులోని పలు ఆఫీసుల్లో దాడులు కొనసాగుతున్నాయని ఇడి శనివారం తెలిపింది. ఇండియాకు చెందిన వారి నకిలీ ఐడీలతో, డమ్మీ డైరెక్టర్లుగా అవతరించి అనుమానిత, చట్టవిరుద్ధమని ఆదాయాల్ని ఆర్జిస్తున్నారని ఇడి ఆరోపించింది. మొబైల్ ద్వారా తక్కువ మొత్తంలో లోన్ ఎరవేసి, ఆ తర్వాత వారిని తీవ్రంగా వేధించడం లాంటి వాటికి సంబంధించి అనేక సంస్థలపై, వ్యక్తులపై బెంగళూరు పోలీస్ సైబర్ క్రైమ్ స్టేషన్ దాఖలు చేసిన 18 ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీలాండరింగ్ కేసును రూపొందించినట్లు ఇడి తెలిపింది. కాగా పేటిఎం, రేజర్‌పే సహా దేశంలోని పలు పేమెంట్ గేట్‌వే కంపెనీలపై ఇడి ఇప్పటికే నిఘా పెట్టిన విషయం విదితమే.

# బిల్‌గేట్స్‌కు భారత్ కోర్టు నోటీసులు..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** అమెరికా దిగ్గజ వ్యాపారవేత్త బిల్‌గేట్స్ మరో వివాదంలో చిక్కుకున్నారు. తన కుమార్తె కరోనా టీకా వల్లే మరణించిందంటూ ఒక వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. ఈ తరుణంలో బిల్‌గేట్స్, సెరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఐ), డ్రగ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా (డిజిసిఐ), మహారాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి బాంబే హైకోర్టు నోటీసులు జారీచేసింది. తన కుమార్తె మరణానికి 'వ్యాక్సిన్ డెత్' కారణ మంటూ ఒక వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం ఇవ్వవలసిందిగా బాంబే హైకోర్టు పైన పేర్కొన్న వారికి నోటీసులు జారీచేసింది. ఆ వ్యక్తి తన అభ్యర్థనలో కుమార్తె మరణానికి కోవిషీల్డ్ టీకా కారణమంటూ నిందించాడు. భారతీయ వ్యాక్సిన్ తయారీదారు నుంచి రూ.వెయ్యి కోట్ల నష్టపరిహారాన్ని డిమాండ్ చేశాడు. సదరు వ్యక్తి అభ్యర్థనపై సమాధానం చెప్పాలంటూ కోర్టు బిల్‌గేట్స్, సీరమ్ ఇనిస్టిట్యూట్, డిజిసిఐ బాంబే హెచ్‌సి నోటీసు అందుకుంది. దీంతో ప్రపంచ కుబేరుడి పేరు మరోసారి వార్తల్లోకి వచ్చింది. పిటీషనర్ దిలీప్ లున్వత్ మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఈ పిటిషన్‌పై ప్రతివాదులుగా చేర్చబడ్డారు. ఆగస్టు 26న పిటీషన్‌లోని ప్రతి వాదులందరికీ న్యాయమూర్తులు ఎస్వీ గంగాపూర్వాలా, మాధవ్ జామ్దార్‌లతో కూడినడివిజన్ బెంచ్ నోటీసులు జారీచేసింది. ఈ కేసు విచారణను నవంబర్

# విశ్వ విపణిలో క్రూడ్ ధరల పతనం



**ముంబై, సెప్టెంబరు 3:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 93.28 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర మరింత తక్కువగా కనిపించింది. 87.16 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. ఈ మధ్యకాలంలో స్థిరంగా ఉంటూ వచ్చిన క్రూడాయిల్ ధరలు శనివారం మాత్రం నేలచూపులు చూశాయి. క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గుముఖం పట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం వాహనదారులకు ఎలాంటి ఊరట కల్పించట్లేదు. 100 డాలర్ల దిగువన క్రూడాయిల్ ధరలు చేరితే సాధారణంగా ఇంధన ధరలను తగ్గించడం ఆనవాయితీగా భావిస్తుంటారు. అలాంటి పరిస్థితి ఇప్పుడు లేదు. చాలా రోజులుగా 100 డాలర్లకు దిగువనే బ్యారెల్ ధర కొనసాగుతున్నా కేంద్రం మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించడంపై దృష్టిసారించట్లేదు. శనివారం ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా నమోదయ్యాయి. ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35 నుంచి 106.35కి దిగివచ్చింది. డీజిల్ ధర రూ.97.28 నుంచి రూ.94.28 పైసలకు పడిపోయింది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో లీటరు పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24గా నమోదైంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89, లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో లీటరు పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38పైసలుగా రికార్డయింది. హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర రూ.94.04, తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ107.87, డీజిల్ ధర రూ.96.67గా నమోదయ్యాయి.

# లింక్డ్ ఇన్‌కు శంతను దేశ్ పాండే గుడ్‌బై

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** ఉద్యోగాల్లోకి కొత్తగా ప్రవేశించే ఫ్రెషర్లను ఉద్దేశించిచేసిన సూచన కారణంగా బాంబే షేవింగ్ కంపెనీ సిఇఒ శంతను దేశ్ పాండే తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా, ఏకంగా ప్రొఫెషనల్స్ నెట్‌వర్క్ లింక్డ్ ఇన్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఫ్రెషర్లు మొదట్లో 4-5యేళ్లపాటు, రోజుకు 18 గంటల పాటు పనిచేయాలని దేశ్ పాండే సూచించారు. దీనికి నెటిజన్లు విమర్శలతో విరుచుకుపడ్డారు. అంతేకాకుండా దేశ్ పాండే తల్లిదండ్రులకు సైతం మెస్సేజ్‌లు పంపుతున్నారు. దీంతో దేశ్ పాండే తన తాజా స్పందనను వ్యక్తం చేశారు. లింక్డ్ ఇన్ పై చివరి పోస్ట్ పెట్టారు. లింక్డ్ ఇన్‌పైఇదే నా చివరి పోస్ట్. నా పోస్ట్ బాధపెట్టి ఉంటే నన్ను క్షమించండి. సందర్భాన్ని, సూక్ష్మభేదాన్ని నేను అర్థం చేసుకున్నాను అని దేశ్ పాండేపేర్కొన్నారు. మీ కుమారుడు బానిస స్వభావం కలిగిన యజమాని అంటూ తన తల్లిదండ్రులకు కొందరు సందేశాలు పంపినట్లు వెల్లడించారు. నిజానికి కెరీర్ ఆరంభంలో అధిక సమయం పాటు కష్టించి పనిచేయడం ద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టొచ్చని, తద్వారా మంచి పునాది వేసుకోవచ్చన్నదే దేశ్ పాండే ఉద్దేశ్యం. కానీ ఫ్రెషర్లు ఉద్యోగం- వ్యక్తిగత జీవనానికి సమ ప్రాధాన్యం ఇవ్వకుండా నిరుత్సాహపరుస్తున్నారంటూ కొందరు తప్పుబట్టడం ఆయన్ను బాధకు గురిచేసింది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 100 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 122 |
| విత్ స్కిన్ | (with skin) | 177 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 201 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14